రండి.. అక్షరాన్ని
అనుకున్న విధంగా రాద్దాం
అసలైన అక్షరాన్ని రుచి చూపేందుకు..
కన్నది విన్నది పంచుకున్నది ప్రజలకు అందించాలని..
వారి సాధకబాధకాల్లో మమేకమై
పరిష్కార మార్గాలకు దిక్సూచిగా
మారాలని అనుకుంటున్నారా? విశాలమైన జర్నలిజం
వృత్తిలో రాణించాలని కోరుకుంటున్నారా? అయితే..
నేటి శుభోదయ
ప్రతి క్షణం - ప్రజల కోసం
తెలుగు దినపత్రిక
మీలో చక్కని వేదికగా నిలుస్తోంది.
ఎవరి ఒత్తిడి లేని విలేకరి వృత్తిని
చాటేందుకు సాదరంగా ఆహ్వానిస్తోంది.
జిల్లా, మండల మరియు నియోజకవర్గాల
వారిగా రిపోర్టర్లు కావలెను
సంప్రదించండి
తెలంగాణ | ఆంధ్రప్రదేశ్
9696571571

నేటి
# శుభోదయ
ప్రతి క్షణం - ప్రజల కోసం
తెలుగు దినపత్రిక


hmda Growing Global
TS RERA
SBI APPROVED
T4 HOMES
Ultra Luxurious 4BHK Villas
Gated Community
RERA Number : P02200006470
30 Villas | 2750Sft To 3610Sft | ₹ 6,999/- Per Sft
Starting From
₹ 6,999/- Per Sft.
Gundlapochampally North Hyderabad
ORR
Call Now +91 96965 71571
G+2 4BHK Villas

ప్రచురణ : హైదరాబాద్, రంగారెడ్డి, సంపుటి 01, సంచిక 195, సంపాదకులు : గోంగూర శ్రీనివాసరావు, పేజీలు -8 ఆదివారం - 06 - అక్టోబర్ - 2024 , వెల రూ.2/-

## 27 ఏళ్ల తర్వాత ఇరానీ కప్ గెలిచిన ముంబయి

లక్నో వేదికగా ముంబయి, రెస్టాఫ్ ఇండియా మ్యాచ్

మ్యాచ్ డ్రా కావడంతో తొలి ఇన్నింగ్స్ ఆధిక్యం ఆధారంగా విజేతగా ముంబయి

ఓవరాల్‌గా ఇరానీ ట్రోఫీని 15 సార్లు గెలిచిన ముంబయి జట్టు

సర్ఫరాజ్ ఖాన్‌కు 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్' అవార్డు


2

## ఇరాన్ అణ్వాయుధ ప్లాంట్ లను ముందు ధ్వంసం చేయండి.. ఇజ్రాయెల్ కు ట్రంప్ సూచన

మిగతా లక్ష్యాల సంగతి తర్వాత చూసుకోవచ్చన్న మాజీ ప్రెసిడెంట్

నార్త్ కరోలినాలో జరిగిన ఎన్నికల ప్రచార సభలో వ్యాఖ్యలు

ఇరాన్ అణ్వాయుధ కేంద్రాలపై దాడిని సమర్థించబోతున్న అమెరికా ప్రెసిడెంట్ బైడెన్


2

## తెలుగు రాష్ట్రాలకు బిగ్ అలర్ట్.. నాలుగు రోజుల పాటు భారీ వర్షాలు

తెలుగు రాష్ట్రాల్లో ఎండ తాకిడి భారీగా

ఆటు ఏపీ, ఇటు తెలంగాణలో భారీ వర్షాలు కురుస్తాయని పేర్కొంది



# మనకి ఆ బాధ్యత లేదా..? : సీఎం రేవంత్ సూటి ప్రశ్న

20 ఏళ్లు ప్రతిపక్షంలో ఉన్న తనకి పేదల బాధ ఎలా ఉంటుందో తెలుసని సీఎం రేవంత్ రెడ్డి

హైదరాబాద్ మురికితో మూసీ నిండిపోయి ఆ విషవాయువులు నల్గొండ ప్రజలకు విషంగా మారుతోంది

నల్గొండని ఆదుకోవాల్సిన బాధ్యత కూడా మనదే కదా

కేవలం ప్రజలకు మేలు చేయాలనే ఆలోచన తప్ప వేరే ఆలోచనే లేదు" అని సీఎం



హైదరాబాద్ : పేదోడి బాధ ఎలా ఉంటదో తనకి తెలుసని, జీవి తాంతం కష్టపడి కట్టుకున్న ఇల్లు కూలిపోతే వాళ్ల బాధ ఎలా ఉంటుందో తాను అర్థం చేసుకోగలనని, 20 ఏళ్లు ప్రతిపక్షంలో ఉన్న తనకి పేదల బాధ ఎలా ఉంటుందో తెలుసని మిగతా..2లో

## రేవంత్ ను టార్గెట్ చేస్తూ.. కేటీఆర్ భారీ ట్వీట్



- మూసీ వెనక దాక్కున్న ముసుగు దొంగ ఎవరని ప్రశ్నించిన కేటీఆర్
- రైతు బంధు ఎగ్గొట్టి, మూసీ పేదల ఉసురు పోసుకుంటున్న దుర్మార్గుడు ఎవరని ప్రశ్న
- పండుగపూట కూడా పల్లెలను పరిశుభ్రంగా ఉంచలేరా? అని విమర్శ

2లో

## ఇది నా విజయమో, వైసీపీ విజయమో అనుకోవడంలేదు


2

తిరుమల లడ్డూ వ్యవహారంలో సుప్రీంకోర్టు కీలక తీర్పు

స్వతంత్ర సిట్ ఏర్పాటుకు ఆదేశాలు

న్యాయం జరుగుతుందన్న నమ్మకం ఉందన్న వైవీ సుబ్బారెడ్డి

అమరావతి : తిరుమల లడ్డూ వ్యవహారంలో సుప్రీంకోర్టు కీలక తీర్పు వెలువరించడంపై మిగతా..2లో

## తిరుమలకు పూర్వవైభవం తేవాలి.. అధికారులతో సీఎం చంద్రబాబు సమీక్ష



- పద్మావతి అతిథి గృహంలో జరిగిన ఈ సమావేశానికి మంత్రి ఆనం రాంనారాయణ రెడ్డి, టీటీడీ ఈవో, అదనపు ఈవో సహా ఇతర అధికారులు హాజరయ్యారు
- ఈ సమీక్షలో చంద్రబాబు అధికారులకు కీలక సూచనలు చేశారు
- ప్రశాతంతకు ఎక్కడా భంగం కలగకూడదని, ఏ విషయంలోనూ రాజీ పడొద్దని, తిరుమలకు పూర్వ వైభవం తేవాలని సూచించారు


2లో

## 'మెట్రో' ఉచిత పార్కింగ్ కల్పించాల్సిందే.. యువజన సంఘాల డిమాండ్

ఉచిత పార్కింగ్ సౌకర్యాన్ని కొనసాగించాలని ఎండీకి యువజన సంఘాలు డిమాండ్

మెట్రో ప్రయాణికులు సంయుక్తంగా నాగోల్ మెట్రోస్టేషన్ వద్ద నిరసన

దీనిపై సంస్థ సానుకూల నిర్ణయం తీసుకోకపోతే యువజన సంఘాలు ఉద్యమం ఉధృతం చేస్తామన్నారు

## రేవంత్‌రెడ్డి చేసేది ఫోర్త్ సిటీ కాదు.. ఫోర్ బ్రదర్స్ సిటీ



ఫోర్ బ్రదర్స్ సిటీ అని మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపించారు

కందుకూరు వద్ద నిర్వహించి రైతు ధర్నాలో పాల్గొని సంఘీభావం తెలిపారు

రైతు రుణమాఫీ విషయంలో కాంగ్రెస్ సర్కార్ పచ్చి అబద్ధాలు ప్రచారం చేస్తోందని మండిపడ్డారు

ఏఐ సిటీ, ఫోర్త్ సిటీ, ఫ్యూచర్ సిటీ అంటూ దొంగ నాటకాలు ఆడుతున్నారని కామెంట్

హైదరాబాద్ : : ముచ్చర్ల కేంద్రంగా సీఎం రేవంత్‌రెడ్డి చేసేది ఫోర్త్ సిటీ కాదని.. ఫోర్ బ్రదర్స్ సిటీ అని మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపించారు. ఇవాళ ఆయన మహేశ్వరం మిగతా..2లో

## మీ ఆస్తులేమీ ఇవ్వొద్దు కానీ... మీ అనుభవాన్ని పేదల కోసం ఉపయోగించండి


2లో

- మూసీ ప్రక్షాళన చేపట్టిన రేవంత్ ప్రభుత్వం
- మూసీ నిర్వాసితులకు కాంగ్రెస్ సర్కారు అండగా ఉంటుందన్న సీఎం రేవంత్ రెడ్డి
- మూసీ బఫర్ జోన్ లో ఉన్నవాళ్లు ఆందోళన చెందవద్దని సూచన
- సూచనలు, సలహాలు ఇవ్వాలని బీఆర్ఎస్ నేతలకు విజ్ఞప్తి

## తిరుమలలో రూ.13.40 కోట్లతో వకుళమాత వంటశాల... ప్రారంభించిన సీఎం చంద్రబాబు

వకుళమాత వంటశాల ద్వారా రోజుకు 1.25 లక్షల మందికి ఆహారం

తిరుమలలో ప్రక్షాళన ప్రారంభించామన్న చంద్రబాబు

భక్తుల అభిప్రాయాలకు అనుగుణంగా సేవలు అందిస్తామని వెల్లడి

అమరావతి : తిరుమలలో రూ.13.40 కోట్లతో నిర్మించిన వకుళామాత వంటశాలను సీఎం చంద్రబాబు నేడు ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, వకుళమాత కేంద్రీయ వంటశాలను ప్రారంభించడం ఆనందంగా ఉందని తెలిపారు. రోజుకు 1.25 లక్షల మందికి అన్నప్రసాదాన్ని ఈ వంటశాల ద్వారా అందించవచ్చని వెల్లడించారు. 18 వేల మందికి అరగంటలో ఒక రకం వంటకాన్ని ఈ కిచెన్ ద్వారా అందించవచ్చని తెలిపారు. తరిగొండ వెంగమాంబ, అక్షయ, వకుళమాత





వంటశాలలతో రోజుకు 3 లక్షల మందికి అన్నప్రసాదం అందించవచ్చని... శ్రీవారి దర్శనానికి వచ్చే భక్తులకు మెరుగైన సేవల ఒదించేలా ఆధునిక కిచెన్ లు ఏర్పాటు చేశామని చంద్రబాబు

తరిగొండ వెంగమాంబ, అక్షయ, వకుళమాత వంటశాలలతో రోజుకు 3 లక్షల మందికి అన్నప్రసాదం అందించవచ్చని... శ్రీవారి దర్శనానికి వచ్చే భక్తులకు మెరుగైన సేవలందించేలా ఆధునిక కిచెన్ లు ఏర్పాటు చేశామని చంద్రబాబు చెప్పారు. "ఎన్టీఆర్ హయాంలో అన్నదానం ప్రారంభమైంది... ఏ ప్రాంతంలో లేని విధంగా ఒక దేవుడి సన్నిధిలో అన్నదానం జరుగుతోంది. నాడు రెండు, మూడు వేల మందితో ప్రారంభమై నేడు 3 లక్షల మందికి అన్నదానం జరుగుతోంది

## డిప్యూటీ సీఎంల మధ్య సనాతన వార్.. చిరును ట్యాగ్ చేస్తూ అనుచరుల పోస్టులు!



- వారాహి డిక్లరేషన్ సభలో సనాతన ధర్మంపై పవన్ కీలక వ్యాఖ్యలు
- ఆ వ్యాఖ్యలతో పరోక్షంగా ఉదయనిధి స్టాలిన్‌కు హెచ్చరిక
- గతంలో సనాతన ధర్మంపై ఉదయనిధి స్టాలిన్ వివాదాస్పద వ్యాఖ్యలు
- సోదరుడి ఎమోషన్స్‌ను కంట్రోల్ చేసుకోమని చెప్పండి అంటూ చిరును మధ్యలోకి లాగిన స్టాలిన్ అనుచరులు

## 27 ఏళ్ల తర్వాత ఇరానీ కప్ గెలిచిన ముంబయి

న్యూఢిల్లీ : ముంబయి జట్టు ఇరానీ కప్ విజేతగా నిలిచింది. రెస్టాఫ్ ఇండియాతో జరిగిన మ్యాచ్ డ్రా కావడంతో తొలి ఇన్నింగ్స్‌లో ఆధిక్యం ఆధారంగా ముంబయి విజేతగా అవతరించింది. దీంతో 27 ఏళ్ల తర్వాత ఆ జట్టు ఈ ట్రోఫీని సాధించినట్లైంది. ఇక ఓవరాల్‌గా ముంబయి జట్టు ఇరానీ ట్రోఫీని 15 సార్లు గెలిచింది. మ్యాచ్ విషయానికి వస్తే... తొలి ఇన్నింగ్స్‌లో ముంబయి 537 పరుగుల భారీ స్కోర్ చేసింది. ముంబయి బ్యాటర్లలో సర్ఫరాజ్ ఖాన్ అజేయ ద్విశతకం (222 నాటౌట్) సాధించగా.. కెప్టెన్ అజింక్య రహానే (97) త్రుటిలో సెంచరీ చేజార్చుకున్నాడు. మరో బ్యాటర్ శ్రేయస్ అయ్యర్ అర్ధ శతకం (57)తో రాణించాడు. అనంతరం మొదటి ఇన్నింగ్స్ ప్రారంభించిన రెస్టాఫ్ ఇండియా 416 పరుగులకు ఆలౌట్ అయింది. అభిమన్యు ఈశ్వరన్ భారీ శతకం (191) సాధించగా, ధ్రువ్ జురెల్ (93)కు కొద్దిలో సెంచరీ చేజారింది. ఆ తర్వాత రెండో ఇన్నింగ్స్‌లో ముంబయి జట్టు ఆఖరిదైన ఐదో రోజు 8 వికెట్లకు 329 పరుగులు చేసింది. ఆ జట్టులో తనుష్ కొటియన్ అజేయ శతకం (114 నాటౌట్) చేయగా, పృథ్వీ షా (76), మోహిత్ (51 నాటౌట్) అర్ధ శతకాలతో రాణించారు. అయితే, మ్యాచ్ ఫలితం తేలే అవకాశం లేకపోవడంతో డ్రాగా ముగిస్తున్నట్లు ప్రకటించారు. డబుల్ సెంచరీతో మెరిసిన ముంబయి ఆటగాడు సర్ఫరాజ్ ఖాన్‌కు 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్' అవార్డు దక్కింది.

## ఇరాన్ అణ్వాయుధ ప్లాంట్ లను ముందు ధ్వంసం చేయండి.. ఇజ్రాయెల్ కు ట్రంప్ సూచన

న్యూఢిల్లీ, : ఇజ్రాయెల్ ప్రతీకార దాడులలో హిజ్బుల్లా, హమాస్ సంస్థలకు చెందిన కీలక నేతలు చనిపోయిన విషయం తెలిసిందే. దీంతో ఇరాన్ స్పందించి ఇజ్రాయెల్ పైకి మిసైళ్ల వర్షం కురిపించింది. దాదాపు 200 మిసైళ్లను ప్రయోగించి హెచ్చరికలు పంపింది. దీంతో మధ్యప్రాచ్యంలో ఉద్రిక్తతలు నెలకొన్నాయి. ఇరాన్ దాడిపై ప్రస్తుతం ఇజ్రాయెల్ మౌనంగా ఉన్నప్పటికీ ప్రతీకార దాడులు తప్పకుండా చేస్తుందని ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. ఈ నేపథ్యంలోనే అమెరికా మాజీ ప్రెసిడెంట్, ప్రస్తుతం మరోసారి పోటీ పడుతున్న రిపబ్లికన్ అభ్యర్థి డొనాల్డ్ ట్రంప్ తాజాగా స్పందించారు. ఇరాన్ పై ప్రతీకార దాడుల విషయంలో ఇజ్రాయెల్ కు కీలక సూచన చేశారు. ప్రతీకార దాడులను ఇరాన్ అణ్వాయుధ కేంద్రాలతో మొదలు పెట్టాలని ట్రంప్ సూచించారు. ఇప్పుడున్న పరిస్థితుల్లో ప్రపంచం అంతటికీ అణ్వాయుధాలతోనే ముప్పు పొంచి ఉందని గుర్తుచేశారు. అందుకే ముందుగా ఇరాన్ అణు కేంద్రాలను ధ్వంసం చేయాలని, ఆపై మిగతా టార్గెట్లపై దృష్టి సారించవచ్చని పేర్కొన్నారు. ఈ విషయంలో అమెరికా ప్రెసిడెంట్ జో బైడెన్ స్పందన సరికాదని విమర్శించారు. ఇటీవల మీడియా అడిగిన ప్రశ్నలకు జవాబిస్తూ ప్రెసిడెంట్ బైడెన్.. ఇరాన్ అణ్వాయుధ కేంద్రాలపై ఇజ్రాయెల్ దాడులు చేయాలన్న ఆలోచనను తాను సమర్థించబోనని చెప్పారు. దీనిని ట్రంప్ తప్పుబట్టారు.. ప్రపంచానికి ముప్పు పొంచి ఉన్న నేపథ్యంలో ముందు అణుకేంద్రాలపైనే దాడి చేయాలని ఇజ్రాయెల్ కు సూచించారు.

## తెలుగు రాష్ట్రాలకు బిగ్ అలర్ట్.. నాలుగు రోజుల పాటు భారీ వర్షాలు

హైదరాబాద్ : గత రెండు రోజులుగా తెలుగు రాష్ట్రాల్లో ఎండ తాకిడి భారీగా పెరిగిపోయింది. దీంతో పల్లెలు, పట్టణ ప్రాంతాల్లో ఉక్కపోతతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఆకాశంలో మేఘాలు ఉన్నప్పటికి వర్షాలు మాత్రం ఎక్కడో ఒక చోట మాత్రమే కురుస్తున్నాయి. ఈ పరిస్థితుల్లో వాతావరణ శాఖ తెలుగు రాష్ట్రాలకు అలర్ట్ జారీ చేసింది. బంగాళాఖాతంలో ఈ రోజు ఏర్పడిన అల్పపీడనం కారణంగా ఆటు ఏపీ, ఇటు తెలంగాణలో భారీ వర్షాలు కురుస్తాయని పేర్కొంది. ఈ అల్పపీడనం కారణంగా రాయలసీమలో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయని, అలాగే పలు జిల్లాల్లో మోస్తారు వర్షాలు కురుస్తాయని అలర్ట్ జార్ట్ రీ అయింది. దీంతో పాటు.. తెలంగాణలోనూ రానున్న 4 రోజుల్లో మోస్తారు వర్షాలు కురిసే అవకాశం వాతావరణ శాఖ అంచనా వేసింది. ఇదిలా ఉండే శుక్రవారం సాయంత్రం రాష్ట్రంలోని పలు జిల్లాలతో పాటు హైదరాబాద్ మహానగరంలోని పలు ప్రాంతాల్లో ఒక్కసారిగా భారీ వర్షం కురిసింది. దీంతో లోతట్టు ప్రాంత ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనగా.. వరద కారణంగా కీలక మార్గాల్లో భారీగా ట్రాఫిక్ జామ్ ఏర్పడింది.

## మీ ఆస్తులేమీ ఇవ్వొద్దు కానీ... మీ అనుభవాన్ని పేదల కోసం ఉపయోగించండి

హైదరాబాద్ : గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని చెరువుల ఆక్రమణలు, మూసీ నది పరీవాహక ప్రాంతంలో ప్రక్షాళనపై తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తీవ్రస్థాయిలో దృష్టిసారించిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో, మూసీ పరీవాహక ప్రాంతంలో ఏళ్ల తరబడి నివాసం ఉంటున్న వారు, ఇప్పుడు తమ ఇళ్లను కోల్పోనున్నారు. వారిలో నెలకొన్న ఆందోళనలను తొలగించేందుకు సీఎం రేవంత్ రెడ్డి ప్రయత్నించారు. ఓ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, మూసీ బఫర్ జోన్ లో ఉన్నవాళ్లు ఆందోళన చెందవద్దని సూచించారు. మూసీ నిర్వాసితులకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. వరదల నుంచి రక్షించేందుకే మూసీ ప్రక్షాళన చేపడుతున్నామని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. మూసీ నిర్వాసితులకు రూ.10 వేల చొప్పున కేటాయించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని ప్రకటించారు. "పాలనలో తమకు పదేళ్ల అనుభవం ఉందని బీఆర్ఎస్ పార్టీ చెప్పు కుంటోంది. మీ ఆస్తులేమీ ఇవ్వొద్దు కానీ, మీ అనుభవాన్ని పేదల కోసం ఉపయోగించండి... రండి, అం దరం కూర్చుని మాట్లాడుదాం... పేదల కోసం ఏం చేయగలమో చర్చిద్దాం. జీవితాంతం కష్టపడిన సొమ్ముతో కొను క్కున్న ఆస్తి కోల్పోతే పేదలకు తప్పకుండా దుఃఖం ఉంటుంది... ఆ విషయం నాకు తెలియదా? భూమి బద్దలై చచ్చిపోతే బాగుండు అనేంతగా పేదలకు బాధ ఉంటుంది. 20 ఏళ్లుగా ప్రతిపక్షంలో ఉన్నాను... పేదల బాధ ఎలా ఉంటుందో తెలియకుండానే ఇంత దూరం వచ్చానా? ఇప్పుడు ఫాంహౌస్ లను కాపాడు కు నేందుకు పేదలను రెచ్చ గొడుతున్నారు. పేదలను రెచ్చగొట్టడం కాదు... ఆక్రమణలపై ఏం చేద్దామో సూటిగా చెప్పండి" అంటూ బీఆర్ఎస్ నేతలను ఉద్దేశించి రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు. బీఆర్ఎస్ ఖాతాలో రూ. 1,500 కోట్లు ఉన్నాయని, బీఆర్ఎస్ చేసిన దోపిడీలో 10 శాతం తిరిగి ఇచ్చినా పేదలు బాగుపడతారని పేర్కొన్నారు.ద

## డిప్యూటీ సీఎంల మధ్య సనాతన వార్.. చిరును ట్యాగ్ చేస్తూ అనుచరుల పోస్టులు!

అమరావతి : ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, తమిళనాడు డిప్యూటీ సీఎం ఉదయనిధి స్టాలిన్ మధ్య సనాతన ధర్మం వివాదం ముదురుతోంది. గురువారం నాడు తిరుపతిలో వారాహి డిక్లరేషన్ సభలో జనసేనాని పవన్ కల్యాణ్ సనాతన ధర్మంపై చేసిన వ్యాఖ్యలు పరోక్షంగా ఉదయనిధి స్టాలిన్‌ను హెచ్చరించినట్లైంది. గతంలో ఉదయనిధి స్టాలిన్ మాట్లాడుతూ, సనాతన ధర్మం వైరస్ లాంటిదని దాన్ని నాశనం చేయాల్సిన అవసరం ఉందని వ్యాఖ్యానించడం వివాదాస్పదంగా మారిన విషయం తెలిసిందే. దీనిపై అప్పట్లో దేశవ్యాప్తంగా పెద్ద చర్చ జరిగింది కూడా. ఆ వ్యాఖ్యలను తిరుపతిలో పవన్ కల్యాణ్ గుర్తు చేస్తూ... సనాతన ధర్మం ఒక వైరస్ దాన్ని నాశనం చేస్తానని ఒక యువనేత అంటున్నాడు. నీలాంటోళ్లు చాలామంది వచ్చారు. చరిత్రలో కలిసి పోయారని వ్యాఖ్యానించడం వివాదాస్పదంగా మారింది. ఇక శుక్రవారం నాడు ఉదయనిధి స్టాలిన్‌ను పవన్ వ్యాఖ్యలపై మీడియా ప్రతినిధులు ప్రశ్నించగా వేచిచూద్దాం ఏం జరుగుతుందో అని చెప్పి వెళ్లిపోయారు. ఈ వ్యవహారం ఇప్పుడు సోషల్ మీడియాలో దుమారం రేపుతోంది. జనసేనాని లక్ష్యంగా డీఎంకే పార్టీ సోషల్ మీడియా వింగ్ పాత వీడియోలను పోస్ట్ చేస్తూ ట్రోలింగ్ చేస్తోంది. దీనిపై పవన్‌కు మద్దతుగా జనసేన, బీజేపీ వింగ్స్ కౌంటర్ ఇస్తున్నాయి. ఇంతవరకు బాగానే ఉన్నా.. ఇప్పుడు ఉదయనిధి అనుచరులు ఈ వివాదంలోకి మెగాస్టార్ చిరంజీవిని లాగుతున్నారు. మీ సోదరుడిని ఎమోషన్స్‌ను కంట్రోల్ చేసుకోమని చెప్పండి అంటూ చిరును ట్యాగ్ చేస్తూ సామాజిక మాధ్యమాల్లో పోస్టులు పెడుతున్నారు. ఈ పోస్టులకు సీఎం స్టాలిన్‌తో చిరంజీవి దిగిన ఫొటోలను జోడిస్తున్నారు. మరోవైపు జనసేన అధినేత పవన్ కల్యాణ్‌పై తమిళనాడులోని మదురైలో కేసు నమోదైన విషయం తెలిసిందే. మతాలను రెచ్చగొట్టేలా పవన్ వ్యాఖ్యానించారంటూ మదురై న్యాయవాది ఒకరు తాజాగా కేసు పెట్టారు.

## రేవంత్ ను టార్గెట్ చేస్తూ.. కేటీఆర్ భారీ ట్వీట్




హైదరాబాద్ : రేవంత్ ప్రభుత్వంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మరోసారి తీవ్ర విమర్శలు గుప్పించారు. రైతు రుణమాఫీని ఎగ్గొట్టిన ప్రభుత్వం... మూసీలో మురికి రాజకీయాలు చేస్తోందని విమర్శించారు. రైతు రుణమాఫీ పేరుతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ... రైతులను మోసం చేస్తోందని అన్నారు. ఈ మేరకు ఆయన ఎక్స్ వేదికగా విమర్శలు ఎక్కుపెట్టారు. "మూసీ వెనక దాక్కున్న ముసుగు దొంగ ఎవరు? రైతు రుణమాఫీ ఎగ్గొట్టి, మూసీలో మురికి రాజకీయాలు చేస్తున్న మురికి దొంగ ఎవరు? రైతు బంధు ఎగ్గొట్టి, మూసీ పేదల ఉసురు పోసుకుంటున్న దుర్మార్గుడు ఎవరు? మహిళలకు వంద రోజుల్లోనే నెలకు 2,500 ఇస్తా అని చెప్పి తప్పించుకు తిరుగుతున్న మోసగాడు ఎవరు? అవ్వ, తాతలకు నెలకు 4,000 ఇస్తా అని చెప్పి ఎగ్గొట్టిన నయవంచకుడు ఎవరు? ఆడబిడ్డల పెళ్లిళ్లకు తులం బంగారం ఇస్తా అని మాట తప్పిన దగావీరుడు ఎవరు? మూసీ బ్యూటిఫికేషన్ పేరిట రూ. 1,500,000,000 కోట్ల లూటిఫికేషన్ కి తెరతీసిన ఘనుడు ఎవరు? బతుకమ్మ అంటే గిట్టదా.. పట్టదా ఈ ముఖ్యమంత్రికి? ఆడబిడ్డల వేడుకకు ఏర్పాట్లు చేయడానికి మనసురావట్లేదా? పండుగపూట కూడా పల్లెలను పరిశుభ్రంగా వుంచలేరా? చెత్తా చెదారం మధ్య మురికి కంపులో మన అక్కా చెల్లెళ్లు బతుకమ్మ ఆడుకోవాల్నా? బ్లీచింగ్ పౌడర్ కొనడానికి.. చెరువు కట్టమీద లైట్లు పెట్టడానికి పైసల్లేని పరిస్థితులు దాపురించాయి పంచాయతీల్లో! రాష్ట్ర పండుగను నిర్వహించుకునేందుకు నిధుల్లేని దౌర్భాగ్యం ఎందుకొచ్చింది? తెలంగాణ అస్తిత్వ సంబురంపై ఎందుకింత నిర్లక్ష్యం? ప్రకృతిని పూజించే విశిష్ట పండుగను.. స్వచ్ఛమైన పరిసరాల్లో జరుపుకునే భాగ్యం కూడా లేదా మహిళలకు? బతుకమ్మ చీరలను రద్దు చేసారు. ఇప్పుడు బతుకమ్మ ఉత్సవాలను ఘనంగా చేసుకోవాల్సిన అవసరం లేదని చెబుతున్నారా?" అని కేటీఆర్ ప్రశ్నించారు.

## తిరుమలలో రూ.13.40 కోట్లతో వకుళమాత వంటశాల... ప్రారంభించిన సీఎం చంద్రబాబు

మొదటి పేజి తరువాయి




అనంతరం ఆయన మాట్లాడుతూ, వకుళమాత కేంద్రీయ వంటశాలను ప్రారంభించడం ఆనందంగా ఉందని తెలిపారు. రోజుకు 1.25 లక్షల మందికి అన్నప్రసాదాన్ని ఈ వంటశాల ద్వారా అందించవచ్చని వెల్లడించారు. 18 వేల మందికి అరగంటలో ఒక రకం వంటకాన్ని ఈ కిచెన్ ద్వారా అందించవచ్చని తెలిపారు. తరిగొండ వెంగమాంబ, అక్షయ, వకుళమాత వంటశాలలతో రోజుకు 3 లక్షల మందికి అన్నప్రసాదం అందించవచ్చని... శ్రీవారి దర్శనానికి వచ్చే భక్తులకు మెరుగైన సేవల ఒదించేలా ఆధునిక కిచెన్ లు ఏర్పాటు చేశామని చంద్రబాబు చెప్పారు. "ఎన్టీఆర్ హయాంలో అన్నదానం ప్రారంభమైంది... ఏ ప్రాంతంలో లేని విధంగా ఒక దేవుడి సన్నిధిలో అన్నదానం జరుగుతోంది. నాడు రెండు, మూడు వేల మందితో ప్రారంభమై నేడు 3 లక్షల మందికి అన్నదానం జరుగుతోంది. అన్నదానం, ప్రాణదానం కార్యక్రమాలను మరింత క్రమబద్ధీకరణ చేస్తాం. క్యూ లైన్ల నిర్వహణను కూడా రిగా చేపట్టాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చాం. పరిశుభ్రత, ప్రసాదం నాణ్యత, మేనేజ్ మెంట్ లో కూడా మార్పు వచ్చింది. దీంతో భక్తులు హర్షిస్తున్నారు" అని సీఎం అన్నారు.

భక్తుల అభిప్రాయాలకు అనుగుణంగా సేవలు

టీటీడీలో ప్రక్షాళన ప్రారంభించాం... రాబోయే రోజుల్లో భక్తుల నుండి అభిప్రాయం తీసుకుంటాం. ఇక్కడ అటవీపరంగా జీవ వైవిధ్యానికి చర్యలు తీసుకోవడంతో పాటు ప్రశాంత వాతావరణాన్ని కల్పించేందుకు చర్యలు తీసుకుంటాం. తిరుమల ఎప్పుడూ భక్తులకు దివ్య క్షేత్రంగా ఉంటుంది. భక్తుల మనోభావాలకు, సాంప్రదాయాలకు అనుగుణంగా తిరుమలలో ప్రసాదం ఉంటుంది. శ్రీవారి సేవకులకు కూడా కెపాసిటీ బిల్డింగ్ చేస్తాం. తిరుమలలో మళ్లీ పూర్వవైభవం తీసుకొస్తాం. దివ్యక్షేత్రం పవిత్రతకు భంగం కలగకుండా అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని ప్రభుత్వం నుండి టీటీడీ అధికారులకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చాం. లడ్డు ప్రసాదంతో పాటు, అన్నప్రసాదం, ఇతర ప్రసాదాల్లో రాబోయే రోజుల్లో పరీక్షలు ఉంటాయి. నేను నిద్ర లేచిన సమయంలోనైనా, నాకు కష్టం వచ్చిన ప్రతిసారి వెంకటేశ్వర స్వామిని తలచుకుంటాను. తిరుమల కొండపై పని చేసేవారు, కొండకు వచ్చేవారు పవిత్రంగా ఉండాలి. ప్రపంచంలో ఉండే హిందువుల మనోభావాలకు ఈ తిరుమల కేంద్ర బిందువు... ఆ ఎకో సిస్టం కాపాడతాం.

ఆ విషయంలో రాజీ పడేది లేదు

శ్రీవారి ప్రసాదాల నాణ్యతలో రాజీపడం. గతంలో ప్రసాదం బాగోలేదని చాలాసార్లు భక్తులు ఆందోళన చేస్తే నాటి పాలకులు పట్టించుకోలేదు. ముడిసరుకుల నుండి, ప్రసాదం బయటకు వచ్చేవరకు అన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నాం. వెంకటేశ్వరస్వామి లడ్డు ప్రపంచంలో ఎవరూ ఎక్కడా తయారు చేయలేకపోయారు... దీనికి పేటెంట్ కూడా ఉంది. పవిత్రమైన శ్రీవారి లడ్డు, జిలేబీ, మైసూర్ పాక్, వడకు ప్రత్యేకత ఉంది... అని చంద్రబాబు వివరించారు.

## మనకి ఆ బాధ్యత లేదా..? : సీఎం రేవంత్ సూటి ప్రశ్న

మొదటి పేజి తరువాయి



సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. అందుకే వాళ్లని ఎలా ఆదుకోవాలో ప్రతిపక్షాలు కూడా చెప్పాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత, కేంద్ర మాజీ మంత్రి జీ వెంకటస్వామి జయంతి సందర్భంగా రవీంద్రభారతిలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి ఈ వ్యాఖ్యలు చేశారు. చెరువులు, కుంటలు, నాలాలు కబ్జాలకు గురవుతున్నాయని, ఇక మూసీ కూడా పూర్తిగా కబ్జా అయిపోతే ఆ తరువాతి కాలంలో అనంతగిరి నుంచి వచ్చే వరద నీటిని హైదరాబాద్ ఎలా భరించగలుగుతుందని సీఎం రేవంత్ రెడ్డి ప్రశ్నించారు.? "ఈ రోజున హైదరాబద్ నగరంలో 1200, 1400 ఫీట్ బోర్ వేయకుండా ఎక్కడా నీళ్లు రావడం లేదు. హైదరాబాద్ నగరం మొత్తం కాంక్రీట్ జంగిల్ అయిపోయింది. గ్రౌండ్ వాటర్ పడిపోయింది. హైదరాబాద్ మురికితో మూసీ నిండిపోయి ఆ విషవాయువులు నల్గొండ ప్రజలకు విషంగా మారుతోంది. నల్గొండని ఆదుకోవాల్సిన బాధ్యత కూడా మనదే కదా. మా ప్రభుత్వానికి ఎవరిమీదా కోపం కానీ, పట్టింపులు కానీ లేవని, కేవలం ప్రజలకు మేలు చేయాలనే ఆలోచన తప్ప వేరే ఆలోచనే లేదు" అని సీఎం పేర్కొన్నారు. అనంతరం ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కకు ప్రత్యేక విజ్ఞప్తి చేశారు. హైదరాబాద్ ఇంచార్జి మినిస్టర్ పొన్నం ప్రభాకర్‌తో కలిసి ముఖ్యమైన నాయకులందరినీ పిలిచి మూసీ నిర్వాసితులకు ఎలా న్యాయం చేయాలో చర్చించాలని కోరారు. అలాగే ప్రతిపక్షాలిచ్చే సూచనలని ప్రభుత్వం స్వీకరిస్తుందని, ఉద్యోగాల కోసం వలసలు వచ్చి పేదరికంతో మూసీ మురికి కూపాల్లో బతుకుతున్న వారి జీవితాల్లో మార్పు తీసుకురావడానికి, మెరుగైన వసతి కల్పించడానికి అవసరమైన ప్రణాళికలను తయారు చేస్తే.. వాటిని తమ ప్రభుత్వం అమలు చేస్తుందని హామీ ఇచ్చారు. కాకా వెంకటస్వామి స్ఫూర్తితో పేదలకు జీవితాల్లో వెలుగులు తీసుకొద్దామని పిలుపునిచ్చారు. అవసరమైతే రేస్ కోర్సుని బయటకు తరలిద్దామని, అప్పుడు 150 ఎకరాల స్థలంలో పేదలకు పక్కా ఇళ్లు కట్టించొచ్చని, లేకపోతే అంబర్ పేటలో పోలీస్ అకాడెమిని సిటీ బయటకు తరలిస్తే 200 ఎకరాలు స్థలం ఉంటుందని, ఇదంతా ప్రభుత్వ భూమి కాబట్టి అందులో అయినా మూసీ నిర్వాసితులకు ఇళ్లు కట్టించొచ్చని రేవంత్ రెడ్డి అన్నారు. దీనిపై ప్రతిపక్షాలు సూచనలు చేయాలని, ప్రభుత్వం కమిటీ వేస్తుందని, అవసరమైతే ఆ కమిటీలో కేటీఆర్, ఈటల రాజేందర్‌ని కూడా సభ్యులుగా పెడతామని అన్నారు. ప్రతిపక్షాలతో కలిసి పనిచేయడానికి కాంగ్రెస్ సిద్ధంగా ఉందని, బీజేపీ, బీఆర్ఎస్, కాంగ్రెస్.. అందరూ కలిసి పేదలకోసం ఏం చేయాలో ఆలోచన చేద్దామని సీఎం రేవంత్ పిలుపిచ్చారు.

## ఇది నా విజయమో, వైసీపీ విజయమో అనుకోవడంలేదు

మొదటి పేజి తరువాయి

వైసీపీ రాజ్యసభ సభ్యుడు, టీటీడీ మాజీ చైర్మన్ వైవీ సుబ్బారెడ్డి స్పందించారు. ఓ మీడియా చానల్ తో మాట్లాడుతూ, ఇవాళ సుప్రీంకోర్టు తీర్పును తన విజయమో, వైసీపీ విజయమో అనుకోవడంలేదని స్పష్టం చేశారు. ఇది కోట్లాది మంది భక్తులకు సంబంధించిన విషయం అని పేర్కొన్నారు. స్వతంత్ర సిట్ దర్యాప్తులో వాస్తవాలేంటో తెలుస్తాయని అన్నారు. లడ్డూ కల్తీ జరిగిందని తమపైనా, తమ పార్టీ అధ్యక్షుడు జగన్ పైనా నిందలు మోపారని కూటమి నేతలపై మండిపడ్డారు. గత ప్రభుత్వ హయాంలో అవకతవకలు జరిగాయని ఆరోపణలు చేస్తున్నారని, సుప్రీం కోర్టు ఆధ్వర్యంలో జరిగే దర్యాప్తులో వెంకటేశ్వరుడి ఆశీస్సులతో న్యాయం జరుగుతుందని నమ్ముతున్నట్టు వైవీ సుబ్బారెడ్డి పేర్కొన్నారు. స్వతంత్ర సిట్ ను వేస్తున్నామని సుప్రీంకోర్టు చెప్పిందని, అందులో కేంద్రం నుంచి ఇద్దరు, రాష్ట్రం నుంచి ఇద్దరు అధికారులు, ఫుడ్ సేఫ్టీ అథారిటీ నుంచి ఒక నిపుణుడు ఈ సిట్ లో సభ్యులుగా ఉంటారని వైవీ వివరించారు. ఇవాళ కోర్టులో జరిగిన ప్రొసీడింగ్స్ ను బట్టి చూస్తే... సిట్ నివేదికను మళ్లీ సుప్రీంకోర్టుకే సమర్పించాల్సి ఉంటుందని భావిస్తున్నట్టు తెలిపారు. అత్యు న్నత న్యాయస్థానం ద్వారా తప్పకుండా న్యాయం జరుగుతుందన్న నమ్మకం ఉందని తెలిపారు. ఎన్డీయే కూటమి చేస్తున్న ఆరోపణలు ఎంతో బాధ కలిగించాయని వెల్లడించారు. సుప్రీంకోర్టు పరిధిలో విచారణ జరుగుదతోంది కాబట్టి, ఈ విషయంపై ఇంతకంటే మాట్లాడలేనని స్పష్టం చేశారు. తాను టీటీడీ చైర్మన్ గా వ్య వ హరించిన సమయంలో కానీ, తన తర్వాత భూమన హయాంలో కానీ ఏఆర్ ఫుడ్స్ డెయిరీ నెయ్యి సరఫరా జరగలేదని వైవీ సుబ్బారెడ్డి వెల్లడించారు. కొత్త ప్రభుత్వం వచ్చాకే ఆ డెయిరీ నుంచి సరఫరా ప్రారంభమై ఉంటుందని తెలిపారు. ఎవరి హయాంలో టెండర్లు వేశారన్నది సిట్ దర్యాప్తులో తేలుతుందని అన్నారు.

## రేవంత్‌రెడ్డి చేసేది ఫోర్త్ సిటీ కాదు.. ఫోర్ బ్రదర్స్ సిటీ

మొదటి పేజి తరువాయి

నియోజకవర్గ పరిధిలోని కందుకూరు వద్ద నిర్వహించి రైతు ధర్నాలో పాల్గొని సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రైతు రుణమాఫీ విషయంలో కాంగ్రెస్ సర్కార్ పచ్చి అబద్ధాలు ప్రచారం చేస్తోందని మండిపడ్డారు. అర్హులైన రేతులందరికీ వెంటనే రూ.2 లక్షల రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు. ఒక్కో ఎకరానికి రూ.15 వేల చొప్పున రైతు భరోసా ఇవ్వాలని అన్నారు. వడ్లకు బోనస్ ఇస్తానని చెప్పిన ప్రభుత్వం ఇప్పటి వరకు ఆ ఊసే ఎత్తడం లేదని ఆరోపించారు. కేవలం బోనస్ పేరుతో బోగస్ మాటలు చెప్పి రైతులను మోసం చేస్తున్నారని ఫైర్ అయ్యారు. కాంగ్రెస్ వస్తే.. రూ.4 వేల పింఛన్ ఇస్తానని చెప్పిన ఈ ప్రభుత్వం ఆ విషయాన్ని విస్మరించిందని కేటీఆర్ ధ్వజమెత్తారు. 2015 నుంచి 2022 వరకు ఎంతో శ్రమించి ఫార్మా సిటీ కోసం రైతుల నుంచి 14 వేల ఎకరాల భూమి తమ ప్రభుత్వం సేకరించిందని అన్నారు. ఆ భూములు ఫార్మా సిటీ కి తప్పా.. ఫ్యూచర్ సిటీ కి వినయోగించడానికి వీలు లేదని అన్నారు. అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ నిరుపేదల భూములను గుంజుకోవడమే పనిగా పెట్టుకుందని ఆరోపించారు. ఫార్మా సిటీ కోసం సేకరించిన భూముల్లో ఫ్యూచర్ సిటీ ఎలా కడతారని ప్రశ్నించారు. ఏఐ సిటీ, ఫోర్త్ సిటీ, ఫ్యూచర్ సిటీ అంటూ దొంగ నాటకాలు ఆడుతున్నారని కామెంట్ చేశారు. రేవంత్‌రెడ్డి చేసేది ఫోర్త్ సిటీ కాదని.. ఫోర్ బ్రదర్స్ సిటీ అని ఎద్దేవా చేశారు. రానున్న పంచాయతీ ఎన్నికల్లో రైతులు, ప్రజలంతా ప్రభుత్వానికి గుణపాఠం చెప్పాలని అన్నారు. రేవంత్‌రెడ్డి కి కమీషన్ల పిచ్చి తప్పాన .. ప్రజా సంక్షేమం పట్టదని అన్నారు. ప్రభుత్వంలో బాధ్యతాయుతమైపదవిలో ఉన్న మంత్రులు కూడా దిక్కుమాలిన మాటలు మట్లాడుతున్నారని కామెంట్ చేశారు. ఇక నుంచి ఇష్టం వచ్చినట్లుగా మాట్లాడితే ఏ మాత్రం సహించేది లేదని అన్నారు. ఇప్పటికే మంత్రిపై పరువు నష్టం దావా వేశానని, అవసరం అయితే సీఎం రేవంత్‌రెడ్డిపై కూడా పరువు నష్టం దావా వేస్తానని కేటీఆర్ వార్నింగ్ ఇచ్చారు.ద

## 'మెట్రో' ఉచిత పార్కింగ్ కల్పించాల్సిందే.. యువజన సంఘాల డిమాండ్



హైదరాబాద్ : హైదరాబాద్ మెట్రో ప్రయాణికులకు ఉచిత పార్కింగ్ సౌకర్యాన్ని కొనసాగించాలని ఎండీకి యువజన సంఘాలు డిమాండ్ చేశాయి. మెట్రో పార్కింగ్ చార్జీలు వసూళ్లు చేయడం తక్షణమే ఉపసంహరించుకోవాలని ఏఐవైఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కల్లూరు ధర్మేంద్ర, పీవైఎల్ రాష్ట్ర నేత బి.కృష్ణ, డీవైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి ఆనగంటి వెంకటేష్‌లు డిమాండ్ చేశారు. అక్టోబర్ 6వ తేదీ నుంచి ఎల్అండ్‌టి సంస్థ పార్కింగ్ స్థలంలో సౌకర్యాలు కల్పించకుండా పేయిడ్ చార్జీలు వసూళ్లకు వ్యతిరేకంగా యువజన సంఘాలు, మెట్రో ప్రయాణికులు సంయుక్తంగా నాగోల్ మెట్రోస్టేషన్ వద్ద నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మెట్రో ప్రయాణికులకు ఉచిత పార్కింగ్ సౌకర్యం కల్పించాల్సిన బాధ్యత ఎల్అండ్‌టీ సంస్థదే అని వారు డిమాండ్ చేశారు. ప్రభుత్వ భూములను ఉచితంగా తీసుకుని, వాటిలో ఎటువంటి కనీస వసతులు కల్పించకుండా, ప్రయాణికులు వాహనాలు నిలిపితే పార్కింగ్ చార్జీల పేరుతో దండుకోవడం సరికాదన్నారు. ప్రయాణికుడు అప్పటికే వందల రూపాయలు చార్జీలు మెట్రో ట్రైన్ కి చెల్లిస్తున్నారని, మళ్లీ పార్కింగ్ పేరుతో వసూలు చేయడం, అది కూడా రవాణా చార్జీలతో సమానంగా, అధిక మొత్తంలో వసూలు చేయడం దుర్మార్గమన్నారు. తక్షణమే నాగోల్, మియాపూర్, మిగతా అన్ని స్టేషన్లలో ఉచిత పార్కింగ్ కల్పించాలని వారు డిమాండ్ చేశారు. చిన్నపాటి వర్షానికే నాగోల్ మెట్రో పార్కింగ్ స్థలంలో చిత్తడిగా మారిందని, అదేవిధంగా ప్రయాణికుల వాహనాలకు ఎటువంటి రక్షణ లేదని వారు విమర్శించారు. దీనిపై సంస్థ సానుకూల నిర్ణయం తీసుకోకపోతే యువజన సంఘాలు ఉద్యమం ఉధృతం చేస్తామన్నారు. ఎల్అండ్‌టీ సంస్థ పరిధిలోగల అనుబంధ సంస్థ అయిన ట్రాన్సిట్ ఓరియెంటెడ్ డెవలప్మెంట్ ద్వారా మెట్రో రైల్ సౌకర్యాల నిర్వహణకు సంబంధించిన బాధ్యతలు చూస్తున్నదని వారు అన్నారు. అయితే మెట్రో సంస్థ ఎల్అండ్‌టీ సంస్థకు 30 ఏళ్ళ లీజు అగ్రిమెంట్ ఇచ్చిందని, నిబంధనలకు లోబడే నిర్వహణ విషయంలో ఎల్అండ్‌టీ వ్యవహరించాలన్నారు. కానీ నిబంధనలకు విరుద్ధంగా పార్కింగ్ ఛార్జీలను వసూళ్లు చేస్తున్నదని వారు ఆరోపించారు.

## తిరుమలకు పూర్వవైభవం తేవాలి.. అధికారులతో సీఎం చంద్రబాబు సమీక్ష

అమరావతి : రెండవరోజు తిరుమల పర్యటనలో ఉన్న ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు అధికారులతో సమీక్ష నిర్వహించారు. పద్మావతి అతిథి గృహంలో జరిగిన ఈ సమావేశానికి మంత్రి ఆనం రాంనారాయణ రెడ్డి, టీటీడీ ఈవో, అదనపు ఈవో సహా ఇతర అధికారులు హాజరయ్యారు. ఈ సమీక్షలో చంద్రబాబు అధికారులకు కీలక సూచనలు చేశారు. తిరుమల పవిత్రత, నమ్మకం కాపాడేలా ఇక్కడ ప్రతిఒక్కరూ పనిచేయాలని, కొండపై గోవింద నామస్మరణ తప్ప మరో మాట వినిపించకూడదని స్పష్టం చేశారు. ప్రశాతంతకు ఎక్కడా భంగం కలగకూడదని, ఏ విషయంలోనూ రాజీ పడొద్దని, తిరుమలకు పూర్వ వైభవం తేవాలని సూచించారు. భవిష్యత్ నీటి అవసరాలకు తగ్గట్లు నీటి లభ్యత ఉండేలా చూసుకోవాలని, ముందస్తు ప్రణాళిక చాలా అవసరమని అధికారులకు సలహా ఇచ్చారు. అలాగే అటవీ ప్రాంతాన్ని 72 నుంచి 80 శాతంపైగా పెంచాలని, అటవీ సంరక్షణతో పాటు అడవుల విస్తరణ కోసం వచ్చే 5 ఏళ్లకు ప్రణాళికతో పనిచేయాలని సీఎం అధికారులను ఆదేశించారు.

**ప్రతి భక్తుడి నుంచి ఫీడ్ బ్యాక్..**

అంతేగాక బయోడైవర్సిటీ పరిరక్షణకు తీసుకుంటున్న చర్యలపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. టీటీడీ సేవలపై భక్తుల నుంచి స్పందన తీసుకునే విధానంపై అడిగి తెలుసుకున్న సీఎం.. వచ్చిన ప్రతి భక్తుడు తమ అనుభవాలపై అభిప్రాయాలు చెప్పే అవకాశం కల్పించాలని చెప్పారు. అలాగే భక్తుల సూచనలు, సలహాల ఆధారంగా సేవలపై టీటీడీ పనిచేయాలని, ఒక్క టీటీడీలోనే కాకుండా అన్ని దేవాలయాల్లో భక్తుల అభిప్రాయాలు తీసుకునే విధానం తీసుకురావాలని మంత్రి ఆనం రాంనారాయణ రెడ్డికి ముఖ్యమంత్రి సూచించారు. ఇక లడ్డూ ప్రసాదం, అన్న ప్రసాదం నాణ్యత పెరిగినట్లు భక్తులు చెపుతున్నారని, ఇది ఎల్లప్పుడూ, పూర్తిగా కొనసాగడమే కాకుండా.. మరింత మెరుగుపడాలని తెలిపారు. ప్రసాదాల తయారీలో వాడే పదార్థాల నాణ్యత బాగుండేలా చూడాలని, అత్యుత్తమ పదార్థాలు మాత్రమే వాడాలని చెప్పారు.

తిరుమలలో వీఐపీ సంస్కృతి తగ్గాలి..

ఇక తిరుమలలో వీఐపీ సంస్కృతి తగ్గాలని, ప్రముఖులు వచ్చినప్పుడు హడావుడి కనిపించకుండా.. సింపుల్ గా ఉండాలని అన్నారు. అలాగే టీటీడీ సిబ్బంది భక్తుల పట్ల గౌరవంగా వ్యవహరించాలని, దేశ విదేశాలనుంచి వచ్చేవారిని గౌరవించుకోవాల్సిన బాధ్యత మనపై ఉందని చెప్పారు. అంతేగాక దురుసు ప్రవర్తన అనేది ఎక్కడా ఉండకూడదవంత్‌ని, భక్తులు సంతృప్తితో, అనుభూతితో కొండ నుంచి తిరిగి వెళ్లా తిరుమల పేరు తలిస్తే.. ఏడుకొండల వాడి వైభవం, ఆధ్యాత్మిక మాత్రమే లని,చర్చకు రావాలని అన్నారు. స్విమ్స్ సేవలు కూడా మెరుగుపరచాలని, ఇదొక ప్రత్యేకమైన క్షేత్రం. తిరుమల పవిత్రత కాపాడడం, ఆధ్యాత్మిక విషయంలో ప్రతి ఒక్కరు బాధ్యతగా వ్యవహరించాలని ముఖ్యమంత్రి సూచించారు. ఇక ప్రముఖ ఆధ్యాత్మిక సంస్థల సహకారంతో శ్రీవారి సేవ (స్వచ్ఛంద సేవను)మరింత బలోపేతం చేయాలని, తద్వారా భక్తులకు సేవకుల ద్వారా చక్కటి సేవలు అందించాలని చంద్రబాబు అధికారులతో అన్నారు.

## నటుడు రాజేంద్రప్రసాద్ .. కూతురు మృతి



(కూకట్‌పల్లి)(సాధనాల వీరేంద్ర) **(నేటి శుభోదయ):** గుండెపోటుతో రాజేంద్రప్రసాద్ కూతురు గాయత్రి (38) మృతి. నిన్న కార్డియాక్ అరెస్ట్ కు గురైన గాయత్రి. గాయత్రి గుండెపోటు రావడంతో హుటాహుటిన హైదరాబాద్ లోని ఏఐజీ ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ ఆమె కన్నుమూశారు. రాజేంద్రప్రసాద్ కు ఒక కూతురు, కుమారుడు ఉన్నారు. అల్లారుముద్దుగా పెంచుకున్న కూతురు మృతి చెందడంతో ఆయన కన్నీరుమున్నీరవుతున్నారు.

## శేరిలింగంపల్లి...దసరాకు ఆర్టీసీ ప్రత్యేక



పాలూరి వి.ఎ.వరప్రసాద్ **(నేటి శుభోదయ):** బస్సులు దసరా సందర్భంగా హెచ్‌సియూ ఆర్టీసీ డిపో నుంచి ప్రత్యేక బస్సులను నడుపుతున్నట్లు హెచ్సీయూ డిపో మేనేజర్ మురళీధర్ రెడ్డి తెలిపారు. ప్రయాణికుల సౌకర్యార్థం ఈ ప్రత్యేక బస్సులను ఈ నెల 12వ వరకు నడుపుతామన్నారు. లింగంపల్లి నుంచి ఎంజిబిఎస్ వరకు, గచ్చిబౌలి నుంచి మహబూబ్ నగర్ వైపు, లింగంపల్లి నుంచి జహీరాబాద్ వైపు బస్సులు ఉంటాయని వివరించారు. వివరాలకు ఫోన్ నంబర్ 7382814235ను సంప్రదించాలని సూచించారు.

## వెనుకబడిన పంచాయితీ గిరిజన ప్రాంతాల్లో రోడ్ల నిర్మాణం



పాలూరి వి.ఎ.వరప్రసాద్ **(నేటి శుభోదయ):** అక్టోబర్ 05, 2024 రాష్ట్రంలో అత్యంత వెనుకబడిన గిరిజన ప్రాంతాల్లో రూ.280.53 కోట్లతో 130 రోడ్ల నిర్మాణానికి ప్రభుత్వం పరిపాలన అనుమతులిస్తూ గురువారం ఉత్తర్వులిచ్చింది. ఉమ్మడి తూర్పు, పశ్చిమ గోదావరి, కర్నూలు, విజయనగరం, శ్రీకాకుళం, విశాఖపట్నం జిల్లాల్లోని 149 గిరిజన ఆవాస ప్రాంతాల్లో ప్రధానమంత్రి జన్మన్ పథకంలో భాగంగా 315.54 కి. మీ. రోడ్ల నిర్మాణాన్ని చేపట్టనున్నారు. ఇందుకయ్యే వ్యయంలో కేంద్ర ప్రభుత్వం 60 శాతం, రాష్ట్ర ప్రభుత్వం 40 శాతం నిధులు కేటాయిస్తాయి.

## సీతారాం ఏచూరి ఆశయాలను ముందుకు తీసుకెళ్తాం అని నున్నా పిలుపు




ఖమ్మం **(నేటి శుభోదయ):** స్థానిక ఖమ్మం నగరంలో 11వ డివిజన్ శాఖ మహాసభ తోట వెంకన్న అధ్యక్షతన జరిగింది అనంతరం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరావు ఇటీవల మరణించిన అఖిలభారత ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి చిత్రపటానికి పూలమాలలు వేసి ఈ మహాసభ ఘనంగా నివాళులర్పించటం జరిగింది. ఈ మహాసభల సందర్భంగా ఖమ్మం జిల్లా సిపిఎం కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం నల్ల చట్టాలను మత రాజకీయాలు చేస్తుందని ఆరోపించారు బిజెపి అధికారంలో వచ్చినప్పటి నుంచి ప్రజల్లో మతతత్వాన్ని రెచ్చగొడుతూ నిత్యం దాడులకు ప్రేరేపిస్తుందని అన్నారు పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎర్ర శ్రీకాంత్ గారు మాట్లాడుతూ మహిళలపై నిత్యం అత్యాచారాలు జరుగుతున్నాయని ప్రజా సమస్యలు పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయి ఆరోపించారు ఎప్పటికైనా ప్రజలకు అండగా నిలబడి నికరంగా పోరాడి ప్రజలను హక్కులను కాపాడేది కమ్యూనిస్టులే అన్నారు ఇటీవల వచ్చిన వరదల సందర్భంగా వరదయ్య నగర్ లో 30 కుటుంబాలు తీవ్రంగా నష్టపోతే వారిని ఆదరించి సి.పి.ఎం ఆఫీసులో షెల్టర్ ఏర్పాటు చేయడం జరిగింది అన్నారు వరద బాధితులకు ప్రభుత్వం తక్షణమే ఆర్థిక సహాయం అందించాలి అన్నారు ఈ కార్యక్రమంలో సి.పి.ఎం పార్టీ హవేలీ కార్యదర్శి దొంగల తిరుపతిరావు శాఖ కార్యదర్శి తోట నాగరాజు కే వెంకటేశ్వర్లు భూక్య శీను లక్ష్మి లక్ష్మణ్ పార్టీ మండల కమిటీ సభ్యులు టి నరసింహ ఎన్ వెంకన్న ఎస్ శ్రీను వి రమాదేవి కే అమరావతి జె ఆనందరావు వి మురారి ఎం గోపాల్ తదితరులు పాల్గొన్నారు



## నూకల నరేష్ రెడ్డి మృతి పట్ల - మాజీ ఎంపీ నామ విచారం

**నీతి, నిజాయితీ, నిబద్ధత కలిగిన మంచి మిత్రుడిని కోల్పోయాను - మాజీ ఎంపీ నామ**

**17వ లోక్ సభ ఎన్నికల్లో తన విజయానికి నూకల నరేష్ రెడ్డి సహకారం మరువలేనిది**

**- మాజీ ఎంపీ నామ**



ఖమ్మం**(నేటి శుభోదయ):** సీనియర్ రాజకీయ నాయకులు, మరిపెడ మండలం పురుషోత్తమయ గూడెం గ్రామానికి చెందిన నూకల నరేష్ రెడ్డి మృతి పట్ల బీఆర్ఎస్ మాజీ లోక్ సభ పక్ష నేత, ఖమ్మం మాజీ పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు తీవ్ర విచారం వ్యక్తం చేస్తూ ఒక ప్రకటన విడుదల చేశారు. నూకల నరేష్ రెడ్డి కుటుంబంతో ఎప్పటి నుంచో సత్సంబంధాలు ఉన్నాయని, నీతి, నిజాయితీ, నిబద్ధత కలిగిన ఒక మంచి మిత్రుడిని కోల్పోయానని నామ పేర్కొన్నారు. తెలంగాణ ఉద్యమ సమయంలో టీఆర్ఎస్ పార్టీలో చేరి, పార్టీ కోసం ఎంతో కష్టపడ్డారని, 17వ లోక్ సభ ఎన్నికల్లో తన విజయానికి నూకల నరేష్ రెడ్డి అహర్నిశలు కృషి చేశారని, వారు అందించిన సహకారం మరువలేనిదని అన్నారు. సుదీర్ఘ రాజకీయ అనుభవం కలిగిన ఆయన ప్రజల సంక్షేమానికి ఎంతో తోడ్పాటును అందించారని, ఉమ్మడి వరంగల్ జిల్లాలో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించారని కొనియాడారు. ఆయన ఆత్మకు శాంతి కలగాలని ఆకాంక్షిస్తూ, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

## మద్దులపల్లి మార్కెట్ నిర్మాణ పనులు పునఃప్రారంభం

### పరిశీలించిన తుంబూరు దయాకర్ రెడ్డి



ఖమ్మం**(నేటి శుభోదయ):** ఖమ్మం రూరల్ : మద్దులపల్లి మార్కెట్ నిర్మాణ పనులు పున: ప్రారంభం అయ్యాయి. ఆ పనులను కొబ్బరికాయ కొట్టి మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి శనివారం పునః ప్రారంభించారు. అనంతరం పెండింగ్ పనులను పరిశీలించి వాటిని త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత బాధ్యులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కల్లెం వెంకట్ రెడ్డి, మద్దులపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ బైరు హరినాధబాబు, డైరెక్టర్ పంతులు నాయక్, మద్ది మల్లా రెడ్డి, మౌలానా, మద్ది కిశోర్ రెడ్డి, తిప్పిరెడ్డి రాజశేఖర్ రెడ్డి, కె.వి. చారి, తమ్మినేని నవీన్, అంబటి సుబ్బారావు, నల్లపునేని కౌశిక్, గురునారాయణ, అంజయ్య, బాణోతు కిశోర్ నాయక్, ఆరెంపుల రామయ్య, బాణోతు హరి, వెంకట నారాయణ, గుడిచుట్టు వెంకన్న తదితరులున్నారు. తదనంతరం వార్తా కార్యాలయ సమీపంలో నూతనంగా ఏర్పాటు చేసిన ప్లెక్స్ దుకాణాన్ని ప్రారంభించారు. ఖమ్మం నగరంలోని వైరా రోడ్డులో నూతనంగా ఏర్పాటు చేసిన జివిమాల్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు.



# గ్రామాభివృద్ధికి ముందడుగు!



పాలూరి వి.ఎ.వరప్రసాద్ **(నేటి శుభోదయ):** రూ.2,500 కోట్లతో 14 వేల పనులకు త్వరలో శ్రీకారం డిసెంబరు నెలాఖరుకు 1,250 కి.మీ. సిమెంట్ రోడ్లు ఐదేళ్లూ నిర్లక్ష్యానికి గురైన పల్లెల్లో మౌలిక సదుపాయాలు గత వైకాపా ప్రభుత్వంలో తీవ్ర నిర్లక్ష్యానికి గురైన గ్రామాల్లో ఎట్టకేలకు అభివృద్ధి పనులు చేపట్టేందుకు ముందడుగు పడుతోంది. రూ. 2,500 కోట్ల విలువైన దాదాపు 14 వేల పనులు త్వరలో ప్రారంభం కానున్నాయి. వీటిలో సిమెంట్, గ్రావెల్ రోడ్లు, సిమెంట్ కాలువలు వంటివి ఉన్నాయి. డిసెంబరు 31 మెటీరియల్ నిధులతో చేసిన పనులకు బిల్లుల చెల్లింపుల్లో జాప్యం లేకుండా ప్రభుత్వం తగు చర్యలు తీసుకుంటోంది. కేంద్రం విడు దల చేసిన నిధులు రాష్ట్ర ఆర్థికశాఖ నుంచి పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధిశాఖ ఖాతాకు గడువులోగా జమయ్యేలా ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తోంది. గత ప్రభుత్వంలో మెటీరియల్ కాంపొనెంట్ నిధులనూ మళ్లించడంతో బిల్లుల చెల్లింపుల్లో తీవ్ర జాప్యమైంది. ఇప్పుడు మంజూరు చేసిన పనులను పూర్తి చేసి అప్ లోడ్ చేయగానే చెల్లించేలా చూస్తామని అధికారులు చెబుతున్నారు. గత ఐదేళ్లుగా ఎదుర్కొంటున్న సమస్యలకు ప్రభుత్వం పరిష్కారం చూపనుంది. నిధుల ఖర్చు లోనూ ప్రజల భాగస్వామ్యం ఉండేలా ఆగస్టు 23న ఒకే రోజు 13,326 పంచాయతీల్లో గ్రామ సభలు నిర్వహించి 87 రకాలైన పనులు చేపట్టేం దుకు తీర్మానం చేయించారు. వీటిలో 14 వేల పనులను డిసెంబరు నెలాఖరుకు పూర్తి చేయాల న్నది లక్ష్యం. మరో 12 వేల పనులు జనవరిలో ప్రారంభించి మార్చి నెలాఖరుకు పూర్తయ్యేలా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. కలెక్టర్ల నుంచి అనుమతులు లభించాయి. వారం రోజుల్లో సాంకేతిక అనుమతులు పూర్తి చేసి పనులు ప్రారంభించాలని ప్రభుత్వం యోచిస్తోంది. గ్రామాభివృద్ధిలో కీలకమైన జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం (నరేగా) లో మెటీరియల్ కాంపొనెంట్ నిధు లను సద్వినియోగం చేసుకోవడంలో గత ప్రభుత్వం విఫలమైంది. దాదాపు 35 వేల భవన నిర్మాణ పనులు ప్రారంభించి అత్యధిక చోట్ల అసంపూర్తిగా నిలిపివేయడంతో కోట్ల రూపాయల ప్రజాధనం వృథా అయింది. 2014-2019 మధ్య తెదేపా ప్రభుత్వ హయాంలో ఇదే నరేగా నిధులతో గ్రామాల్లో 25 వేల కిలోమీటర్లకు పైగా అంతర్గత సిమెంట్ రోడ్లు, మురుగు కాలువలు నిర్మిం చారు. వైకాపా రివర్స్ పాలనలో గ్రామాల్లో అభివృద్ధి తిరోగమన బాట పట్టింది. కనీస సదుపాయాల్లేక ప్రజలు అవస్థలు పడ్డారు. నాటికి గ్రామాల్లో 1,250 కిలోమీటర్ల సిమెంట్ రోడ్లు నిర్మించాలన్నది లక్ష్యం. ఈ పనులకు కూటమి ప్రభుత్వం ఏర్పాటు తర్వాత కేంద్ర ప్రభుత్వం రెండు విడతల్లో విడుదల చేసిన 15వ ఆర్థిక సంఘం నిధులు రూ.1,987 కోట్లతోనూ గ్రామాల్లో పారిశు ద్ధ్య సమస్యకు శాశ్వత పరిష్కారం చూపే దిశగా ఏర్పాట్లు చేస్తున్నారు. గత తెదేపా ప్రభుత్వంలో ప్రారంభించిన చెత్త నుంచి సంపద సృష్టించే 13 వేల కేంద్రాలను వైకాపా ప్రభుత్వం పూర్తిగా పక్కన పెట్టింది. వీటిని పునః

### ప్రధాన రహదారి పై తగ్గిన రద్దీ

**ఈ కామర్స్, కార్పొరేట్ సంస్థల నుంచి పోటీ**

**సరిగ్గా లేని రవాణా వ్యవస్థ**

**తగ్గిన సంత మార్కెట్**

# కనిపించని పండగ కళ




దమ్మపేట **(నేటి శుభోదయ):** పండుగలు, పెళ్లిళ్లు సీజన్ వచ్చింది అంటే దసరా నుంచి సంక్రాంతి వరకు దమ్మపేట లో అన్ని దుకాణాలు కళ కళ లాడేవి కానీ నేడు ఆ పరిస్థితి కనిపించటం లేదు, ఆన్లైన్ వ్యవస్థ బాగా పెరగటం కార్పొరేట్ సంస్థలు రావటం తో వ్యాపరులకు గిరాకీ బాగా తగ్గటం షాపులో పనిచేసే వర్కరలకు ఉపాధి లేకపోవటం తో వారు ఇతర ప్రాంతాలకు వలస వెళ్ళటం గతం లో చుట్టూ పక్కల ప్రాంత ల వారు నిత్య అవసర వస్తువులకు పట్టణ నికి విచేసేవారు నేడు ఆ పరిస్థితి కనిపించట్లేదు ఒకప్పుడు మారుముల ప్రాంతాల నుంచి ప్రజలు నిత్యం దమ్మపేట వస్తూ నిత్యం రద్దీగా ఉండేది పల్లెటూర్ లకు




కూడా ఈ కామర్స్ వ్యవస్థలు విస్తరించడం వ్యవసయ ఉత్పత్తి దారులు మారకం చేసుకొని పచారి వ్యవస్థ నిత్యఅవసర వస్తువులు ఖరీదు చేసుకొని వెళ్లే వారు కాని నేడు రాను రాను వ్యవసాయ ఉత్పత్తిలు కూడా తగ్గిపోయినవి అందులో దమ్మపేట కి కూడా సరియినా రవాణా సౌకర్యం లేకపోవడం పట్టణాల్లో మాల్స్ వ్యవస్థ పెరగటం దమ్మపేట లో వ్యాపారాలు సన్నగిల్లాయి వారనికి ఒకసారి జరిగే సంత మార్కెట్ కి కూడా గిరాకి లేకపోవటం సంత వ్యాపారాలు కూడా లబో దిబో మంటున్నారు. దీనికి తోడు పెరిగిన నూనె ధరలు ఉల్లిపాయ ల ధరలు మొత్తని కి ఈ సారి పండగలకి గిరాకీ లేదు అనటం లో అతిసెయోక్తి లేదు...

# ఎంపీ వద్దిరాజు విద్యార్థులకు హితవు

**(నేటి శుభోదయ):** విద్యార్థులు తాము ఎంపిక చేసుకున్న అంశంలో,రంగంలోగొప్పగా రాణించేందుకు ప్రణాళికాబద్ధంగా, క్రమశిక్షణ, అంకితభావంతో ముందుకు సాగాలని బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్ వద్దిరాజు రవిచంద్ర హితవు పలికారు.హైదరాబాద్ దసపల్ల హోటల్ కన్వెన్షన్ హాలులో "రూట్స్ ఇనిస్టిట్యూషన్స్"స్నాతకోత్సవం శనివారం ఘనంగా జరిగింది.ఈ కార్యక్రమానికి ఎంపీ రవిచంద్ర ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులను



ఉద్దేశించి ఉత్తేజిత ప్రసంగం చేశారు.తమ పిల్లలు గొప్పగా చదువుకుని జీవితంలో ఉన్నతంగా స్థిరపడేందుకు గాను తల్లిదండ్రులు తాము పడుతున్న కష్టాన్ని బయటకు కనిపించనివ్వరన్నారు.జీవితంలో స్థిరపడిన తర్వాత తల్లిదండ్రులకు ఎటువంటి కష్టం కలిగించకుండా వారి శేష జీవితం సాఫీగా సాగేలా చూడాలని విద్యార్థులకు ఉద్బోధించారు.చదువుతో పాటు క్రీడలపై కూడా ఆసక్తి చూపాలని,ఆ




రంగంలోకూడాఅవకాశాలు మంచిఉన్నాయంటూ.. సచిన్ టెండూల్కర్, అజహరుద్దీన్, మహ్మద్ సిరాజ్,నిఖత్ జరీన్,సాధుల మేఘన, శ్రీకాంత్ తదితరులను ఎంపీ రవిచంద్ర ఉదహరించారు. అదేవిధంగా రాజకీయాలలో కూడా రాణించవచ్చని,వచ్చే ఎన్నికలలో మహిళలకు 33శాతం రిజర్వేషన్స్ అమలవుతాయని, అసెంబ్లీ,పార్లమెంట్ నియోజకవర్గాల సంఖ్య కూడా పెరుగుతుందని వివరించారు.తాను 30ఏండ్ల కిందట గ్రానైట్ కంపెనీ స్థాపించి కష్టపడి ఈ స్థాయికి ఎదిగానన్నారు.ప్రధాని నరేంద్ర మోడీ ఆదేశాలతో పలువురు ఉన్నతాధికారులు సంప్రదించడంతో ఢిల్లీలోని జాతీయ పోలీస్ అకాడమీకి,ఆ తర్వాత ఇండియా గేట్ వద్ద నెలకొల్పిన నేతాజీ సుభాష్ చంద్రబోస్ విగ్రహానికి నాణ్యమైన బ్లాక్ గ్రానైట్స్ ను తమ గాయత్రి కంపెనీ నుంచి అందజేశానని ఎంపీ వద్దిరాజు వివరించారు.సన్నిహితులు పడాల భిక్షపతి 30ఏండ్ల కిందట నెలకొల్పిన ఈ రూట్స్ విద్యా సంస్థ శాఖోపశాఖలుగా విస్తరించాలని,ఇంకావేలాదిమందిని ఉన్నత విద్యావంతులుగా, గొప్ప పౌరులను దేశానికి అందించాలని మనసారా కోరుకుంటున్నానంటూ అభినందనలు తెలిపారు.ఈ పోటీ ప్రపంచంలో ఎన్నో మంచి అవకాశాలున్నాయని, వాటిని అందిపుచ్చుకునేందుకు కష్టించి, ఏకాగ్రత,ఆత్మ విశ్వాసంతో ముందుకు సాగాలని ఆకాంక్షిస్తూ ఎంపీ రవిచంద్ర పట్టాలు అందుకుంటున్న విద్యార్థినీ విద్యార్థులకు శుభాకాంక్షలు చెప్పారు, ఆశీర్వదించారు.ఈ సందర్భంగా ఎంపీ వద్దిరాజు పలువురు విద్యార్థులకు పట్టాలు, వివిధ అంశాలలో ప్రతిభ కనబర్చిన వారికి జ్ఞాపికలు ప్రదానం చేశారు.విద్యార్థుల ఆనందోత్సవాల మధ్య ఘనంగా జరిగిన ఈ స్నాతకోత్సవంలో ఆదాయపు పన్ను కమిషనర్ బత్తుల బాలకృష్ణ,బొండాడ ఇంజనీరింగ్ గ్రూప్ ఛైర్మన్ రాఘవేంద్రరావు,రూట్స్ విద్యా సంస్థల వ్యవస్థాపకులు పడాల భిక్షపతి తదితర ప్రముఖులు ప్రసంగించారు.కార్యక్రమం ప్రారంభానికి ముందు విద్యార్థినీ విద్యార్థులు అతిథులకు ఘనంగా స్వాగతం పలికి వేదికపైకి గౌరవంగా ఆహ్వానించారు.ఈ సందర్భంగా "రూట్స్" ఛైర్మన్ పడాల భిక్షపతి ఎంపీ వద్దిరాజును శాలువాతో సత్కరించి జ్ఞాపికను అందజేశారు.విద్యార్థినీ విద్యార్థులు,అధ్యాపకులు, సిబ్బంది అతిథులతో ఫోటోలు దిగారు.ఈ కార్యక్రమానికి వందలాది విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు హాజరయ్యారు.

# ఖమ్మంలో నిమ్స్ తరహాలో హాస్పిటల్ ఏర్పాటు చేయాలి

### - సీపీఎం పార్టీ జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు

ఖమ్మం**(నేటి శుభోదయ):** ఉచిత మెడికల్ క్యాంపుకు యువ డాక్టర్ల సహకారం ఎల్లప్పుడూ వుంటుంది - ఇండస్ హాస్పిటల్స్ డాక్టర్



అల్లంపాటి రమేష్ రెడ్డి... మూడు రాష్ట్రాల నుంచి ఆరోగ్య చికిత్సలు కోసం వేలాదిమంది పేదలు ఖమ్మం వస్తుంటారని, వారికి మెరుగైన వైద్యం కోసం నగరంలో హైదరాబాద్ నిమ్స్ తరహాలో నూతన హాస్పిటల్ నిర్మించాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు సిపిఎం పార్టీ ఖమ్మం టూ టౌన్ కమిటీ, బివికె కమిటీ ఆధ్వర్యంలో ఖమ్మం నగరం మంచికంటి హాల్ లో శనివారం జరిగిన ఉచిత మెడికల్ క్యాంపుకు వందలాది మంది పేషెంట్లు వచ్చారు. బిపి, షుగర్, చెవి ముక్కుగొంతు, పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. ప్రముఖ ఇండస్ హాస్పిటల్స్ డాక్టర్లు అల్లంపాటి రమేష్ రెడ్డి, దినేష్ కుమార్ రెడ్డి, గుర్రం వినీల్, మెడికల్ క్యాంపు రెగ్యులర్ డాక్టర్లు రావిళ్ళ రంజిత్, కొల్లి అనుదీప్, పిల్లలమర్రి సుబ్బారావు, జెట్ల రంగారావు, వైద్య సేవలు అందించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో నున్నా నాగేశ్వరరావు , మాట్లాడుతూ గత ఏడు సంవత్సరాలుగా క్రమం తప్పకుండా ప్రతి నెల నెలా మెడికల్ క్యాంపు నిర్వహించడం నమ్మకమైన, నాణ్యతకు చిరునామాగా ఈ మెడికల్ క్యాంపు మారింది అని కొనియాడారు.






ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రిలో డాక్టర్ పోస్ట్ లు చాలా ఖాళీగా వున్నాయని, గుండె పరీక్షలు నిర్వహణకు రెగ్యులర్ డాక్టర్లు ను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు ప్రభుత్వ ఆసుపత్రిలో అన్ని రకాల రోగాలకు సిబ్బందిని, డాక్టర్లను నియమించాలని డిమాండ్ చేశారు. జిల్లా వ్యాప్తంగా విష జర్వలు పెరిగాయని, జిల్లా మంత్రులు, అధికారులు కేవలం మాటలకే పరిమితం కాకుండా తగిన వైద్య సౌకర్యాలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.ఆరోగ్య రంగంలో నూతన ఆవిష్కరణలు వేగంగా అభివృద్ధి చెందాయి అని ఈ నేపథ్యంలో నిమ్స్ తరహాలో హాస్పటల్ ను ఖమ్మంలో ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు . ప్రస్తుత వాతావరణ పరిస్థితులు, మారిన ఆహారపు అలవాట్లు, బిజీ జీవనశైలితో ఎన్నో వ్యాధులు వస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. రాబోయే కాలంలో మరింతగా ఆధునిక వైద్య సౌకర్యాలు ఈ మెడికల్ క్యాంపులో కల్పిస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు వై.విక్రమ్ , వై శ్రీనివాసరావు, పార్టీ టూ టౌన్ కార్యదర్శి బోడపట్ల సుదర్శన్, నాయకులు పి ఝాన్సీ, శివనారాయణ, వాసిరెడ్డి వీరభద్రం, నాగేశ్వరరావు , గుమ్మడి బిక్షం, పి వాసు, పి కృష్ణారావు,టి వెంకట్రావు , వి మోహన్ తదితరులు పాల్గొన్నారు

నేటి శుభోదయ
ప్రతి క్షణం - ప్రజల కోసం
తెలుగు దినపత్రిక
ఆదివారం - 06 - అక్టోబర్ - 2024

# "సిద్ధంశెట్టికి" సేవా పురస్కారం

### తెలంగాణ ఆర్యవైశ్య సంక్షేమ సంఘ రాష్ట్ర అధ్యక్షుడు సిద్ధం శెట్టి శ్రీకాంత్



ఖమ్మం(**నేటి శుభోదయ**): ఆధ్యాత్మిక, సేవా రంగాలలో చేసిన కృషికి గాను పూజ్య బాపూజీ 155 వ జయంతి సందర్భంగా హైదరాబాదులో ప్రత్యేకంగా నిర్వహించిన కార్యక్రమంలో ఆ.ర్కె కళా సాంస్కృతిక ఫౌండేషన్ వారిచే" శ్రీ బాలాజీ విశిష్ట సేవా" పురస్కారాన్ని ,ఖమ్మం వాసి సిద్ధంశెట్టి శ్రీకాంత్ అందుకున్నారు. ఆయన పవలు సేవా సంస్థల్లో ఉన్నతమైన సేవలందించడమే ,కాకుండ ,మధ్యతరగతి వారికి ,చేదోడు గా వుండే శ్రీ కాంత్ , పురస్కారం అందుకున్న సందర్భంగా , పలువురు అభినందించి హర్షం వ్యక్తం చేశారు. వీరిలో తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య సంక్షేమ సంఘం మహిళా విభాగం అధ్యక్షురాలు సిద్ధం శెట్టి నాగమణి, తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ, అసోసియేట్ కార్యవర్గ సభ్యులు , కొదుమూరి జగన్నాదం , కొదుమూరి భద్రయ్య, కొంకిమళ్ళ మృత్యుంజయరావు, తేలు కుంట్ల ఓంకార్, ధనుంజయ, బిక్షమయ్య, చెడే జనార్ధన్ వెలంపల్లి వెంకట సుబ్బారావు, ప్రతాపని బ్రహ్మానందం, దేవరశెట్టి నాగ మురళి.. సోమా శశికాంత్. శశాంక్.. తదితరులు పురస్కార గ్రహీత సిద్ధంశెట్టి శ్రీకాంత్ ను అభినందించారు. భవిష్యత్తులో సేవారంగంలో ముందుండి మరిన్ని అవార్డులు పొందాలని ఆకాంక్షించారు.

## సింగరేణి ప్రధాన కార్యాలయంలో గడ్డం వెంకటస్వామి(కాకా)

### 95 వ జయంతి వేడుకలు



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి కోటేష్ యాదవ్ (నేటి శుభోదయ) అక్టోబర్ 05:సింగరేణి ప్రధాన కార్యాలయం లోని హెచ్ఆర్డి కాన్ఫరెన్స్ హాల్ వద్ద శనివారం గడ్డం వెంకట స్వామి 95వ జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిదిగా జనరల్ మేనేజర్ (ఈఅండ్ఎం) ఓసిపి డివిఎస్ సూర్య నారాయణ రాజు హాజరయ్యారు. ముందుగా గడ్డం వెంకట స్వామి చిత్ర పటానికి ముఖ్య అతిది జనరల్ మేనేజర్ (ఈఅండ్ఎం) ఓసిపి డివిఎస్ సూర్య నారాయణ రాజు, యూనియన్ నాయకులు, శాఖాధిపతులు, అధికారులు, ఉద్యోగులు గడ్డం వెంకటస్వామి కి పూలమాలతో ,పూలతో ఘనం గా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథి డివిఎస్ సూర్య నారాయణ రాజు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు ప్రముఖ రాజకీయ వేత్త జయంతి ఉత్సవాలను జరుపుకుంటూ ఆయన చేసిన సేవలను గుర్తు చేసుకోవటం చాలా సంతోషముగా ఉందని, ఆయన పేదలకు ఎన్నో సేవలను చేశారని ముఖ్యముగా సింగరేణియులకు గడ్డం వెంకట స్వామి ఎంతో సుపరిచితులని, ఆయన కార్మిక శాఖా మంత్రిగా పనిచేసిన సమయంలో సింగరేణి ఉద్యోగులకు పెన్షన్ స్కీమ్, సింగరేణి సంస్థ బిఐఎఫ్ఆర్ నుండి బయటకు తీసుకురావటానికి కృషి చేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిఎం(ఎన్విరాన్మెంట్) ఏ.మనోహర్, జిఎం(హెచ్ఆర్డి) వీసం కృష్ణయ్య, గుర్తింపు సంఘం (ఏఐటియూసి) బ్రాంచ్ సెక్రటరీ ఎస్వి.రమణ మూర్తి, ప్రాతినిధ్య సంఘం కార్పొరేట్ వైస్ ప్రెసిడెంట్ ఎస్ పీతాంబర రావు, డిజిఎం(పర్సనల్) వెల్ఫేర్ జి.రాజేంద్ర ప్రసాద్, పర్సనల్ మేనేజర్ ముకుంద సత్యనారాయణ, డివై.పిఎం లు బి.సుశీల్ కుమార్, కే.శివ కుమార్, కమ్యూనికేషన్ ఆఫీసర్ టి.శ్రీనివాస రావు, కార్పొరేట్ లోని వివిధ విభాగాల జనరల్ మేనేజర్లు అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

## ప్రధాన న్యాయమూర్తితో కలిసి మొక్కలు నాటిన విశ్వామిత్ర చౌహాన్




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి కోటేష్ యాదవ్ (నేటి శుభోదయ) అక్టోబర్ 05: కొత్తగూడెం జిల్లా కోర్టు నందు గత రెండు సంవత్సరాలుగా మొక్కలు నాటుతూ పర్యావరణ పరిరక్షణ కొరకు కృషి చేస్తున్న చిన్నారి విశ్వామిత్ర చౌహాన్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాటిల్ వసంత్ తో కలిసి శనివారం కోర్టు ప్రాంగణంలో అవకాడ, తైవాన్ మామిడి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ప్రధాన న్యాయమూర్తి మాట్లాడుతూ చిరుప్రాయంలోనే మొక్కలు నాటడం అభినందనీయమని, ప్రస్తుత మారుతున్న కాలంలో చెట్లను పెంచే ఆవశ్యకత ఎంతైనా ఉందని, పరిశ్రమలు బాగా పెరుగుతున్నందున అందులో నుండి వచ్చే పొగ వలన కాలుష్యం జరగకుండా ఓజోన్ పొర దెబ్బతినకుండా ప్రతి ఒక్కరూ చిన్నారి విశ్వామిత్ర చౌహాన్ ను ఆదర్శంగా తీసుకొని మొక్కలు నాటాలని పిలుపునిచ్చారు. పర్యావరణ పరిరక్షణ అందరి రక్షణ అని అన్నారు. భవిష్యత్ తరాలకు మనం ఇచ్చే ఆస్థి ఆరోగ్యవంతమైన సమాజమని అది చెట్ల పెంపకం వలనే జరుగుతుందని అన్నారు. కార్యక్రమంలో జిల్లా లీగల్ సర్వీసెస్ సెక్రెటరీ గొల్లపూడి భానుమతి, ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి బత్తుల రామారావు, న్యాయవాదులు అనుబ్రోలు రాంప్రసాదరావు, మెండు రాజమల్లు, కాసాని రమేష్, న్యాయ శాఖ ఉద్యోగ సంఘం అధ్యక్షుడు రామిశెట్టి రమేష్, దికొండ రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## జడ్జి జి. భానుమతి లీగల్ సర్వీసెస్ అథారిటీ సెక్రటరీగా

### పదోన్నతి పొందిన బత్తుల రామారావుకు బాధ్యతలు





భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి కోటేష్ యాదవ్ (నేటి శుభోదయ) అక్టోబర్ 05: తెలంగాణ రాష్ట్ర హైకోర్టు విజిలెన్స్ రిజిస్ట్రార్ ఉత్తర్వుల మేరకు గత మూడు సంవత్సరాలుగా కొత్తగూడం ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జిగా విధులు నిర్వహిస్తున్న గొల్లపూడి భానుమతి జిల్లా లీగల్ సర్వీస్ ఆధారిటీ కొత్తగూడెం సెక్రటరీగా, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జిగా కొత్తగూడెంలో పనిచేస్తూ ఇటీవల పదోన్నతి పొందిన భత్తుల రామారావుకు కొత్తగూడెం ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జిగా బాధ్యతలు అప్పగిస్తూ ఉత్తర్వులు అందాయి. ఇద్దరు జడ్జీలు ప్రిన్సిపల్ జిల్లా న్యాయమూర్తి పాటిల్ వసంత్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. బార్ అసోసియేషన్ అధ్యక్షుడు లక్కినేని సత్యనారాయణ, ఉపాధ్యక్షుడు తోట మల్లేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి ఎమ్మెస్సార్ రవిచంద్ర, సాదిక్ పాషా, నల్లమల ప్రతిభ సీనియర్ జూనియర్ న్యాయవాదులు అభినందనలు తెలిపారు.

## విద్యుత్ మరమ్మతులు చేస్తుండగా లైన్మెన్కు తీవ్ర గాయాలు



(కూకట్‌పల్లి) (సాధనాల వీరేంద్ర) (**నేటి శుభోదయ**): కూకట్పల్లి బాలాజీ నగర్లో విద్యుత్ మరమ్మతులు చేస్తుండగా లైన్మెన్కు తీవ్ర గాయాలయ్యాయి. 11 కేవీ లైన్ మరమ్మతులు చేస్తుండగా కరెంటు సరఫరా కావడంతో ప్రమాదం జరిగిందని స్థానికులు తెలిపారు. ఈ ఘటనలో లైన్మెన్ ఎండీ ఇలియాస్కు తీవ్ర గాయాలయ్యాయి. ప్రస్తుతం ఆయన ఆరోగ్య పరిస్థితి విషమంగా ఉందని వైద్యులు వెల్లడించారు.

# కొత్తగూడెం ఏరియాలో గడ్డం వెంకటస్వామి జయంతి వేడుక





భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి కోటేష్ యాదవ్ (నేటి శుభోదయ) అక్టోబర్05: కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ కార్యాలయము నందు స్వర్గీయ గడ్డం వెంకటస్వామి జయంతి వేడకను శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా జిఎం మాట్లాడుతూ గడ్డం వెంకటస్వామి భారత స్వతంత్ర సంగ్రామంలో నుండి తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు వరుకు ఎన్నో లాఠీ దెబ్బలు తట్టుకొని, నిరోధాలు నిర్బంధాలను చవిచూసి తుపాకి గుండ్లకు ఎదురు నిలిచి జైలు గోడలను తరగతి గదులుగా భావించి, కష్టనష్టాలు ఓర్చి పేదలకు పెద్ద దిక్కుగా నిలిచారని అన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా పేదల కోసం 1949లో మొదటిసారి జాతీయ గుడిసెల సంఘం స్థాపించి హైదరాబాద్ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయిన బషీర్ బాగ్ పోరాటాన్ని మూడు లక్షల మందితో నిర్వహించి వేలాది ఎకరాల భూమిని నాలుగు లక్షలకు పైగా నిరుపేద కుటుంబాలకు అందించారని అందుకే వారిని గుడిసెల వెంకటస్వామి అని కూడా పిలిచేవారు అని తెలియజేశారు. సిర్పూర్ నియోజకవర్గం నుండి ఎమ్మెల్యేగా ఎన్నిక కావడం తదనంతరం ఐఎన్‌టీయుసీ వైస్ ప్రెసిడెంట్ గా, రాష్ట్ర అధ్యక్షుడిగా, కార్మిక నేతగా నిర్మాణ కార్మికులతో కలిసి పోరాటాలు చేయడం, సిద్దిపేట నుండి ఎంపీగా గెలిచి తెలంగాణ ఇవ్వాలని పార్లమెంట్ వేదికగా తమ గళం వినిపించారన్నారు. జెనీవాలో జరిగిన అంతర్జాతీయ కార్మిక సంస్థ సదస్సులో పాల్గొన్నారని, కేంద్ర కార్మిక పునరావాస పౌరసరఫరాల శాఖ సహాయ మంత్రిగా, పీసీసీ అధ్యక్షుడిగా, పెద్దపల్లి ఎంపీగా గెలిచి కేంద్ర గ్రామీణాభివృద్ధి సహాయమంత్రిగా, కేంద్ర జౌళి శాఖ మంత్రిగా (స్వతంత్ర హెూదా) బాధ్యతలు చేపట్టారని అన్నారు. ప్రపంచంలోనే మొదటిసారిగా ప్రైవేట్ కార్మికుల కోసం పెన్షన్ పథకం అమలు చేశారని, సింగరేణి కార్మికులతో పెనవేసుకున్న పేగు బంధం కాకాదని కార్మికుల కోసం కాకా ఎంతో కష్టపడ్డారని, కార్మికులు, కార్మిక ప్రాంత ప్రజలు నేటికీ ఆయన కుటుంబాన్ని గుండెల్లో పెట్టి చూసుకుంటున్నారని అన్నారు. 1990ల్లో నష్టాల్లో కూరుకుపోయిన సింగరేణి సంస్థ మూతపడే స్థితికి చేరుకుంటున్న సమయంలో కాకా ప్రత్యేక చొరవ చూపి ఎన్‌టీపీసీ ప్రతినిధులతో మాట్లాడి 400 కోట్ల రూపాయల రుణం అందించడంతో సిరుల మాగాణిగా సింగరేణి నిలిచిందని అన్నారు. బాబా సాహెబ్ అంబేద్కర్‌తో కాకాకు నేరుగా పరిచయం, ఆయన అడుగుజాడల్లో నడిచి వారి మాటలకు అక్షర రూపం ఇస్తూ బడిపిల్లలకు బాసటగా నిలుస్తూ, కళాశాలను నిర్మించి గత ఐదు దశాబ్దాలుగా ఎంతో మందికి ఉచిత విద్యను అందించారని, ఇలా అనునిత్యం పేద ప్రజలకు చేయూత నిచ్చిన కాకా ఎనిమిది పదుల వయస్సులో తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు చూసి 2014 డిసెంబర్ 22న తుదిశ్వాస విడిచారని అన్నారు. తండ్రి మరణం తర్వాత కూలీగా తన ప్రస్థానం మొదలు పెట్టి 'దేశమంటే మట్టి కాదోయ్, దేశమంటే మనుషులోయ్' అని ప్రజల కోసం పనిచేసి పరితపించిన నేత అని, దేశ చరిత్రలో చెరగని ముద్ర వేసుకున్న తీరు అందరికీ ఆదర్శం అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఓ టు జిఎం జి.వి. కోటి రెడ్డి, కొత్తగూడెం ఏరియా ఏఐటియుసి అసిస్టెంట్ బ్రాంచ్ సెక్రటరీ జై గట్టయ్య, ఐఎన్టియుసి వైస్ ప్రెసిడెంట్ ఎండి. రజాక్, ఎజిఎం(సివిల్) సిహెచ్ రామకృష్ణ, డిజిఎం (పర్సనల్) బి. శివ కేశవరావు, పివికె.5 ఇంక్లైన్ ఏజెంట్ బి రవీందర్, డీజీఎం (ఐఈడి) ఎన్.యోహాన్, సీనియర్ పిఓ ఎం. మురళి, ఐటీ మేనేజర్ కే. శేషశ్రీ జిఎం ఆఫీస్ ఫిట్ సెక్రటరీలు కే.సౌజన్య, సిహెచ్ సాగర్, జిఎం కార్యాలయంలోని ఇతర ఉద్యోగులు, అధికారులు పాల్గొన్నారు.

# మాజీ కేంద్రమంత్రి వెంకటస్వామి జయంతి వేడుకలు...

### మున్సిపల్ చైర్మన్ పెంద్రు రమ-సురేష్ రెడ్డీ పార్టీ మండల, పట్టణ అధ్యక్షులు : ప్రసాద్ , పోలు శివ ప్రభుత్వ ఆసుపత్రిలో పండ్లు పంపిణీ కార్యక్రమం...






పెద్దపల్లి, మంథని (**నేటి శుభోదయ**): పెద్దపల్లి జిల్లా మంథని పట్టణంలోని క్యాంప్ కార్యాలయంలో ఐటీ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు ఆదేశాలతో కాక వెంకటస్వామి జయంతి వేడుకలను కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఆయిల్ ప్రసాద్,పట్టణ అధ్యక్షుడు పోలు శివ ఆధ్వర్యంలో కాకా చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ప్రభుత్వ ఆసుపత్రి లో పండ్లు పంపిణి చేసారు.భవన నిర్మాణ కూలిగా మొదలైన కాకా ప్రస్థానం.. పేదలు, కార్మికుల నాయకుడిగా ఆ తర్వాత ఎంపీగా, కేంద్రమంత్రి జాతీయ స్థాయికి చేరినాడు. మెట్రిక్ మాత్రమే చదివినా ఆయనకు అంతర్జాతీయ స్థాయిలో కార్మికుల తరపున ప్రసంగించే స్థాయికి తీసుకు వెళ్ళింది. స్వాతంత్ర ఉద్యమం,తెలంగాణ సాధన ఉద్యమం దాకా అన్నింటిలోనూ పాల్గొన్న కాక దేశంలోనే సీనియర్ రాజకీయ నేతల్లో ఒకరిగా నిలిచారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. 1949లో మొదటిసారిగా జాతీయ గుడిసెల సంఘం పెట్టారు. కాకా పోరాటాలతో హైదరాబాద్ నగరంలోనే 80 వేల మందికి సొంత గూడు దక్కింది. భవన నిర్మాణ కూలీలు, కార్మికుల సమస్యల పైన పోరాటాలు చేసారు.నిజం వ్యతిరేక పోరాటంలో జైలుకెల్లారు.......ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పెంద్రు రమ, సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్, మాజీ సర్పంచ్ ఓడ్నాల శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, యూత్ నాయకులు పాల్గొన్నారు.


## ప్రభుత్వం చేపట్టిన డిజిటల్ సర్వేను సద్వినియోగం చేసుకోవాలి

### రాష్ట్ర మార్కెఫెడ్ డైరెక్టర్, డి సి ఎం ఎస్ చైర్మన్ కొత్వాల




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి కోటేష్ యాదవ్ (నేటి శుభోదయ) అక్టోబర్ 05: తెలంగాణా ప్రభుత్వం ప్రజలకు ఒక్క కార్డుతోనే ప్రభుత్వ పథకాలు అందించాలనే ఉద్దేశంతో ప్రారంభించిన ఫ్యామిలీ డిజిటల్ సర్వేను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని డి సి ఎం ఎస్ చైర్మన్, రాష్ట్ర మార్కెఫెడ్ డైరెక్టర్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. పాల్వంచ మున్సిపాలిటీ పరిధిలోని10 వ వార్డు వర్తక సంఘం ప్రాంతంలో అధికారులు నిర్వహిస్తున్న డిజిటల్ సర్వే కార్యక్రమాన్ని తహసీల్దార్ వివేక్ తో కలిసి కొత్వాల పరిశీలించారు. వారి వద్ద నుండి సర్వే వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ ఇంటింటి సర్వేలో గతంలో లేని రేషన్ కార్డులు, ఆరోగ్యశ్రీ కార్డులు లేని వివరాలను ఇందులో తెలుపవచ్చున్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు లబ్ధిదారులు పొందడాని కి ఈ డిజిటల్ కార్డు మాత్రమే ప్రామాణికం అన్నారు. కుటుంబానికోక డిజిటల్ కార్డు అందజేసి, దానిలో అన్ని వివరాలు పొందుపరుస్తారన్నారు. ప్రజలు ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని కొత్వాల కోరారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ వివేక్, ఆర్ఐ రవికుమార్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు ఎస్ వి ఆర్ కే ఆచార్యులు, కాపర్తి వెంకటాచారి, బాలినేని నాగేశ్వరరావు, కందుకూరి రాము, పాబోలు నాగేశ్వరరావు, బాడిశ శంకరరావు, హర్షవర్ధన్, సురేష్, సాయి, వేణు తదితరులు పాల్గొన్నారు.

## భారతీయ జనతా పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం



రాజేంద్ర నగర్ నియోజక వర్గ పరిధిలోని మైలర్ దేవ్ పల్లి డివిజన్ పరిధిలోని బృందావన్ కాలనీ మరియు పలు ప్రాంతాల్లో చేవెళ్ల పార్లమెంట్ ఎంపీ శ్రీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి రాజేంద్ర నగర్ నియోజక వర్గ ఎమ్మెల్యే తోకల శ్రీనివాస్ రెడ్డి లు డోర్ - దొర్ ఇంటింటి కి వెళ్లి భారతీయ జనతా పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం (బీజేపీ మెంబర్షిప్ డ్రైవ్ ) నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ... పార్టీ క్యాడర్ కు దిశా నిర్దేశం చేయడం జరిగింది. డివిజన్లోని ప్రతి బూత్ లో 400 మంది చొప్పున డివిజన్ వ్యాప్తంగా 20 వేల సభ్యత్వాన్ని టార్గెట్ చేసుకోవాలన్నారు. బీజేపీ పార్టీలో చేరడానికి యువత సిద్ధంగా ఉందన్నారు. డివిజన్ లో గత అసెంబ్లీ మరియు పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపి పార్టీని ఆదరించి మంచి మెజారిటని అందించారని గుర్తు చేశారు. ఏ స్ఫూర్తితో పాటు మరింత బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. గౌరవనీయులైన దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గారు ప్రవేశపెట్టిన పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లి ప్రతి కుటుంబానికి లబ్ధి చేకూరే విధంగా ప్రతీ కార్యకర్త కష్టపడి పని చేయాలన్నారు. స్థానిక సంస్థలు ఎన్నికల్లో బిజెపి అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా కార్యకర్తలు పని చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు ఆడికే జనార్ధన్, బూత్ కో - ఆర్డినేటర్, పార్టీ నాయకులు తదితరులు పాల్గొనడం జరిగింది.

## చెక్ బౌన్స్ కేసులో వ్యక్తి అరెస్ట్


(Warrant of Arrest Non- Bailable)
IN THE COURT OF THE Hon'ble XIIIth Additional Metropolitan Magistrate at Kukatpally
2065
STC No 13 2023
M/s. NICHINO INDIA PVT LTD, Complainant
AND
Mr. Gollapudi Punna Rao Accused
To The SHO, Balanagar PS

రాజేంద్రనగర్ (**నేటి శుభోదయ**): హైదరాబాద్ లోని నిచినో ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ గుంటూరు జిల్లాకు చెందిన కర్లపాలెం గ్రామానికి చెందిన మెస్సర్స్ వెంకటేశ్వర ఫర్టిలైజర్స్ ప్రోప్రయిటర్ గొల్లపూడి పున్నారావు పై హైదరాబాద్ లోని ని కూకట్పల్లి కోర్టులో క్రిమినల్ దావా చెక్ బౌన్స్ కేసు వేశారు. నిందితుడు గొల్లపూడి పున్నారావు కోర్టుకు హాజరు కానందున నాన్ బైలబుల్ వారెంట్ జారీ చేశారు. హైదరాబాద్ పోలీసులు సెప్టెంబర్ నెల 28వ తేదీన గుంటూరు వెళ్లి నిందితుడిని అదుపులోకి తీసుకొని 29వ తేదీన హైదరాబాద్లోని కూకట్పల్లి కోర్టులో హాజరుపరచగా కోర్టు నిందితుడిని జ్యుడీషియల్ కస్టడీకి తరలించారు.

## వామపక్షాల ఆధ్వర్యంలో నిరసన ప్రదర్శన




ఖమ్మం(**నేటి శుభోదయ**): ఇజ్రాయిల్ పాలస్తీనాపై జరుపుతున్న దాడులకు నిరసనగా ఈనెల ఏడున సోమవారం ఖమ్మంలో నిరసన ప్రదర్శన నిర్వహించనున్నట్లు వామపక్షాల నేతలు తెలిపారు. వాయుపక్షాల సంయుక్త సమావేశం కనివారం స్థానిక గిరిప్రసాద్ భవన్ లో జరిగింది. ఈ సమావేశంలో పాత కలెక్టరేట్ ఎదురుగా గల చాకలి ఐలమ్మ విగ్రహం నుంచి జెడ్డి సెంటర్ వరకు నిరసన ప్రదర్శన నిర్వహించాలని నిర్ణయించారు. ఇజ్రాయిల్ ఏరపక్ష దాడులకు పాల్పడుతూ యుద్ధోన్మాదంతో వ్యవహరిస్తుందని వేలాది మంది ప్రాణాలను బలిగొంటుందని వారు కలిపారు. గాజాపై ఏడాదిగా యుద్ధం చేస్తూ భయోత్పాత వాతావరణాన్ని సృష్టిస్తుందని వారు తెలిపారు. వెంటనే బ్రాయిల్ యుద్ధం ఆపాలని పశ్చిమ ఆసియా దేశాలలో శాంతిని పునరుద్ధరించేందుకు ఇజ్రాయిల్ సహకరించాలని వారు కోరారు. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్, సిపిఎం జిల్లా కార్యదర్శి యున్న నాగేశ్వరరావు, సిపిఐ(ఎంఎల్) మాడ్లెన్ నాయకులు అవుల వెంకటేశ్వర్లు, న్యూ డెమోక్రసీ నాయకులు రాజేంద్రప్రసాద్, సిపిఐ నాయకులు తాటి వెంకటేశ్వరరావు, రావి శివరామకృష్ణ, సీపీఎం నాయకులు వై. విక్రమ్ తదితరులు పాల్గొన్నారు.

## దేవీ నవరాత్రి ఉత్సవాల్లో అన్న ప్రసాద వితరణ

### దుర్గమ్మ వేడు అన్నపూర్ణ రూపంలో దర్శనమిచ్చారు.



ఖమ్మం (**నేటి శుభోదయ**): నగరంలో గాంధీ చౌక్ లోని ఉమెన్స్ కాలేజీ సమీపంలో మెగా డైమండ్ యూత్ ఆధ్వర్యంలో దేవీ నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు . ఖమ్మం అసెంబ్లీ నియోజకవర్గ ఏ బ్లాక్ అధ్యక్షుడు , 3 టౌన్ ఏరియా కో ఆర్డినేటర్ యర్రం బాలగంగాధర్ తిలక్ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి, అన్నప్రసాద వితరణను లాంఛనంగా ప్రారంభించారు. శరన్నవరాత్రి ఉత్సవాల్లో దుర్గమ్మ తల్లిని ప్రజలు అధిక సంఖ్యలో దర్శించుకుంటున్నారని , దేవీ నవరాత్రి ఉత్సవాలలో అమ్మవారిని దర్శించుకుంటే జీవితం తరిస్తుందని భక్తుల నమ్మకమని తిలక్ తెలిపారు. అమ్మవారి పూజలలో భక్తకోటి అధిక సంఖ్యలో పాల్గొని అన్నప్రసాదాన్ని స్వీకరించారని తిలక్ తెలిపారు . దేవీ నవరాత్రి ఉత్సవాల్లో అమ్మవారు ఆయా రోజుల్లో ప్రత్యేక అలంకరణలతో దర్శనమిస్తారని భక్తులు ఆయా రోజుల్లో అమ్మ వారిని దర్శంచుకుని అమ్మవారి కరుణాకటాక్షాలు పొందాలన్నారు పవన్ శర్మ అయ్యగారు . కార్యక్రమంలో స్థానిక ప్రముఖులు



గూడెపు నాగరాజు పిల్లుట్ల వెంకన్న కన్నన్ సర్వన్ సీతారం సత్యసాయి కుమ్మరి కుంట్ల వంశీ నూనె లక్ష్మీ కాంతారావు అర్వపల్లి నవీన్ కుమార్ గంధం సాయిరాం గరిడేపల్లి రాజేష్ వెలిశాల కార్తీక్ పవన్ యాదవ్ బలరాం యాదవ్ వై రమేష్ కోయపల్లి తారక రామ్ నున్న సాయి జయ ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

నేటి శుభోదయ
ఆదివారం - 06 - అక్టోబర్ - 2024

# లండన్ దేశంలో పుట్టినరోజు వేడుకలు

### బోనకల్ శాంతి నిలయంలో అన్నదాన కార్యక్రమం

### శాంతినియానికి మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహిస్తాం - బుచ్చిబాబు



రాథోడ్ **(నేటి శుభోదయ):** బోనకల్, అక్టోబర్ 05 :- ఖమ్మం నగరానికి చెందిన సజ్జ బుచ్చిబాబు జ్యోతి దంపతుల కుమారుడు పృథ్వి కృష్ణ పుట్టినరోజు వేడుకలు లండన్ దేశంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా... పృథ్వి కృష్ణ తల్లిదండ్రులు బోనకల్ శాంతి నిలయానికి వచ్చి సిస్టర్ అల్ఫీ ఆధ్వర్యంలో మానసిక వికలాంగ బాలికలకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... శాంతి నిలయం మానసిక వికలాంగులకు ఎంతో సేవ చేస్తున్నటువంటి సిస్టర్ అల్ఫీ మరియు సిబ్బందికి వారు కృతజ్ఞతలు తెలుపుతూ.... ఇలాంటి సేవా కార్యక్రమాలు ప్రతి ఒక్కరూ అలవర్చుకోవాలని కుమారుడి పుట్టినరోజు సందర్భంగా శాంతి నిలయం లో అన్నదాన కార్యక్రమం నిర్వహించడం చాలా ఆనందాన్ని కలిగించిందని వారు సంతోషాన్ని వ్యక్తం చేశారు.





పృథ్వి కృష్ణ ఎక్కడ ఉన్నా పుట్టిన గడ్డకు గౌరవం ఇచ్చే వ్యక్తిని అందుకనే శాంతి నీళ్లలో అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని మునుముందు శాంతినియానికి మరిన్ని సేవా కార్యక్రమాలు చేయడానికి ముందుకొస్తామని ఈ సందర్భంగా వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముష్టికుంట గ్రామానికి చెందిన అరికోట్ల రామారావు మరియు శాంతి నిలయం సిబ్బంది పాల్గొన్నారు.

# పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన

### ఎమ్మెల్యే జారేతో కలిసి పాల్గొన్న నాగా సీతారాములు



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి కోటేష్ యాదవ్ (నేటి శుభోదయ) అక్టోబర్ 05: భద్రాద్రి జిల్లా అశ్వరావుపేట నియోజకవర్గ పరిధి చంద్రుగొండ మండలం తుంగారం పంచాయతిలో పలు అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే జారే ఆదినారాయణ తో కలిసి టీపీసీసీ సభ్యులు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వం గ్రామాభివృద్ధిపై నిర్లక్ష్యం చూపిందని ప్రస్తుత ప్రజాపాలనలో ప్రతి కుటుంబానికి సంక్షేమ ఫలాలు అందించేందుకు కృషి చేస్తున్నామని, గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు, మండల నాయకులు, మాజీ జెడ్పిటిసిలు, ఎంపిటిసిలు, సర్పంచ్ లు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు,మహిళా నాయకులు పాల్గొన్నారు.

## పాత పాల్వంచ మైసమ్మతల్లి దేవాలయంలో

# ఘనంగా చండీ హోమం

### పూజల్లో పాల్గొన్న రాష్ట్ర మార్కెఫెడ్ డైరెక్టర్ కొత్వాల దంపతులు



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి కోటేష్ యాదవ్ (నేటి శుభోదయ) అక్టోబర్ 05: శ్రీ దేవి శరన్నవరాత్రులు సందర్భంగా పాత పాల్వంచ గడియకట్ట లోని శ్రీ మైసమ్మతల్లి దేవాలయంలో శనివారం అమ్మవారిని గాయత్రీదేవి అవతారంలో అలంకరించారు. ఈ సందర్భంగా దేవాలయంలో పూజారులు ఫణికుమార్ శర్మ, పురాణం సుమన్ కుమార్ శర్మ, పవన్ కుమార్ శర్మ ఆధ్వర్యంలో చండీ హోమం నిర్వహించారు. పూజా కార్యక్రమాల్లో రాష్ట్ర మార్కెఫెడ్ డైరెక్టర్, డి సి ఎం ఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు, సతీమణి విమలాదేవి దంపతులు పాల్గొని పూజలు చేశారు. ఈ కార్యక్రమాల్లో దేవాలయం ఉత్సవ బాధ్యులు మసనం శరత్, వంగా రమేష్, కోసూరి కిరణ్ కుమార్, మల్లేష్, కరుకుల సతీష్, బర్ల పాపారావు, కిలారి సుజాత, అగ్నిమండలం భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# దేవి నవరాత్రోత్సవాల సందర్భంగా అన్నదాన కార్యక్రమం



ఖమ్మం**(నేటి శుభోదయ):** నేడు సారధి నగర్ ఎఫ్ సి ఐ గోడౌన్ ప్రాంతంలో దేవి నవరాత్రోత్సవాల ప్రధమ వార్షికోత్సవం సందర్భంగా శ్రీ మాత ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం, నిర్వహించడం జరిగింది. ఈ అన్న వితరణ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా 48 డివిజన్ కార్పొరేటర్ తోటా గోవిందమ్మ రామారావు దంపతులు పాల్గొని వారు మాట్లాడుతూ మహిమ గల అమ్మవారి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మహిళలకు అందరికీ శుభాకాంక్షలు తెలియజేస్తూ వివిధ రూపాలలో దర్శనమిస్తున్న అమ్మవారి కృపాకటాక్షములు ప్రజలందరిపై ఉండాలని మనందరికీ ఉండాలని ఆ దిశగా అమ్మవారిని వేడుకొని అన్న వితరణ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో నాయకులు వంగాల వెంకట్, చేతి కృష్ణ, బాబా, నరేష్,రాజు,సునీల్ ఉత్సవ కమిటీ సభ్యులు కృష్ణకుమారి, శ్రావణి, ఉమా, రూపా దేవి, అనిత స్రవంతి, కృష్ణవేణి కవిత తదితర మిత్రులు పాల్గొన్నారు.



# నవరాత్రుల్లో భాగంగా చండి హోమం శివపార్వతుల కళ్యాణం



దమ్మపేట **(నేటి శుభోదయ):** స్థానిక మండల కేంద్రం లో గల బాలాజి నగర్ నందు దేవి నవ రాత్రి ఉత్సవలు అంగ రంగ వైభవంగా జరుగుచునవి శనివారం అమ్మవారు అన్నపూర్ణ దేవి అలంకారం లో భక్తుల కు దర్శనం ఇచ్చారు ఈ సందర్బంగా కమిటీ సభ్యులు అత్తులూరి పోసి, చిన్ని ప్రసాద్ మాట్లాడుతూ దేవి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా 7-10-2024 అనగా సోమవారాం రోజు మధ్యాహ్నం 2 గం" నుంచీ "చండి " హోమం సాయంత్రం నుంచి పార్వతి పరమేశ్వర్ల కళ్యాణం లోక కల్యాణర్థం అంగరంగ వైభవంగా నిర్వహించబడును అని పై కార్యక్రమల్లో పాల్గొనే దంపతులు ఎవరైనా ఉంటే ఇ నెంబర్ లకు సంప్రదించగలరు అని తెలియ చేసారు.

చిన్ని ప్రసాద్ -9014347776 అత్తులూరి పోసి -8501086373

# శ్రీవాహిని ఇంజనీర్ కళాశాలలో ఘనంగా ప్రపంచ ఉపాధ్యా దినోత్సవం వేడుకలు



విస్సన్నపేట**(నేటి శుభోదయ):** తిరువూరు నియోజక వర్గంలోనీ శ్రీ వాహిని ఇంజనీరింగ్ కళాశాల లో ఈ.సి.ఈ విభాగం ఆధ్వర్యంలో 05-10-2024 న ప్రపంచ ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు,ఈ కార్యక్రమానికి కళాశాల చైర్మన్ కిలారు.వెంకటేశ్వరరావు, కళాశాల కరస్పాండెంట్ పొట్రు.నాగేశ్వరరావు,సెక్రెటరీ ఊటుకూరు సుబ్రహ్మణ్యం ముఖ్య అతిథులుగా పాల్గొనగా ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ కిలారి.వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ఈ భారతదేశంలో ప్రపంచ ఉపాధ్యాయ దినోత్సవాన్ని ప్రతి ఏటా సర్వేపల్లి రాధాకృష్ణ జన్మదినాన్ని పురస్కరించుకొని ప్రతి అక్టోబర్ 5 వ తేదీ ప్రపంచ ఉపాధ్యాయ దినోత్సవంగా జరుపుకోవడం జరుగుతుందని,సమాజంలో ఉపాధ్యాయుల పాత్రను గౌరవించడం,విద్యారంగంలో వారి సేవలను గౌరవించడం కోసం ప్రపంచ ఉపాధ్యాయ దినోత్సవాన్ని నిర్వహించడం జరుగుతుందని తెలియజేశారు, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఆర్ నాగేంద్రబాబు మాట్లాడుతూ ఉపాధ్యాయులు వృత్తిపరమైన ఉద్యోగం మాత్రమే చేయరని వారు విద్యార్థులను భావిభారత పౌరులుగా తీర్చిదిద్దారని అందుకు నిదర్శనంగా ప్రపంచ ఉపాధ్యాయ దినోత్సవం తెలియజేస్తుందని ఉపాధ్యాయ వృత్తి అనేది ఎంతో ఉన్నతమైందని విద్యార్థులకు గురువు మరియు దైవం లాంటి వారని విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదిగేందుకు శక్తి వంచన లేకుండా ప్రతి ఉపాధ్యాయులు విద్యార్థుల భవిష్యత్తు కోసం పనిచేయాలని,ఒక విద్యలోనే కాకుండా క్రమశిక్షణ మంచి అలవాట్లు నడవడిక నేర్పాలని ఆ విధంగా పనిచేస్తూ ఉపాధ్యాయ వృత్తికి వన్నె తేవాలని ఆయన కోరారు,అనంతరం కళాశాల చైర్మన్ కిలారు.వెంకటేశ్వరరావు, కళాశాల కరస్పాండెంట్ పొట్రు.నాగేశ్వరరావు సెక్రటరీ ఊటుకూరు సుబ్రహ్మణ్యం, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ ముత్యాల కిషోర్,కంట్రోల్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ ఎం హరికృష్ణ, ఈసీఈ విభాగాధిపతి డాక్టర్ ఆర్ శ్రీదేవి వివిధ విభాగాధిపతులు అధ్యాపక సిబ్బంది మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# విస్సన్నపేట పరిధిలో పేకాట శిబిరం పై దాడి



విస్సన్నపేట**(నేటి శుభోదయ):** విస్సన్నపేట పరిసర ప్రాంతములో పేకాట ఆడుతున్న సమాచారంతో తొమ్మిది మంది తమ సిబ్బందితో పేకాట శిబిరం పై దాడి నిర్వహించగా వారి వద్ద నుండి మూడువేల 3120 రూపాయలు నగదు ఏడుగురు వ్యక్తులను స్వాధీన పరుచుకుని అరెస్ట్ చేసి రిమాండ్ కి పంపించటం జరిగిందని విస్సన్నపేట ఎస్సై రామకృష్ణ తెలియజేశారు ఇలాంటి అసాంఘిక కార్యకలాపాలు నిర్వహిస్తున్న వ్యక్తులపై ఉక్కుపాదం మోపాటం జరుగుతుందని ఆయన అన్నారు.

# నూతన బాధ్యతలు తీసుకున్న

## ఎం.డి.ఓ ని ఆత్మీయంగా కలిసిన (లలితా రామకృష్ణ)



విస్సన్నపేట**(నేటి శుభోదయ):** విస్సన్నపేట మండల ఎంపీడీవో గా సేకు.చిన్న రాట్నాలు ఈ రోజు తన కార్యాలయంలో బాధ్యతలు చేపట్టారు, ఈ సందర్భంగా విసన్నపేట మండలం తెలుగుదేశం పార్టీ నాయకులు లలితా రామకృష్ణ,జనసేన నాయకులు తోట కిషోర్ కలిసి పుష్ప గుచ్చాలను అందించి శాలువాతో సత్కరించారు,ఆయన కృష్ణాజిల్లా చల్లపల్లి ఎంపీడీవో గా పనిచేసి విస్సన్నపేట కు బదిలీ పై వచ్చారు ఇప్పటి వరకు విస్సన్నపేట ఎం.పీ.డీ.వో గా బాధ్యతలు నిర్వహించిన ఎస్.వెంకటరమణ గుంటూరు జిల్లా భట్టిప్రోలు కు బదిలీ పై వెళ్లారు,విస్సన్నపేట గ్రామ పంచాయితీకి రెగ్యులర్ బిల్ కలెక్టర్ బాధ్యతలు తీసుకున్నారు ఇంకా వివిధ శాఖలకు సంబంధించిన అధికారుల చేర్పులు మార్పుల పరంపర సాగుతుంది,అలాగే మైలవరం నుండి బదిలీ పై విస్సన్నపేట బిల్ కలెక్టర్ గా సుల్తానా బాధ్యతలు తీసుకోవటం జరిగింది.

# కొర్లమండలో బిజెపి సభ్యుత్వ నమోదు కార్యక్రమం



విస్సన్నపేట**(నేటి శుభోదయ):** విస్సన్నపేట మండలంలో బిజెపి సభ్యుత్వ నమోదు కార్యక్రమం యస్.సి మోర్చా ఆధ్వర్యంలో ఈరోజు విజయవాడ పార్లమెంట్ ఎన్టీఆర్ జిల్లా పదాధికారులు తిరువూరు నియోజకవర్గ విసన్నపేట మండలంలోని కొర్లమండ గ్రామంలో భారతీయ జనతా పార్టీ ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకొని దేశ ప్రధాని నరేంద్ర మోడీ ఆదేశాలతో ఎన్ టి ఆర్ జిల్లా భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు శ్రీ అడ్డూరి శ్రీరామ్ సూ ఈ రోజు సభ్యత నమోదు కార్యక్రమం నిర్వహించచనల మేరకు ఈ రోజు సభ్యత నమోదు కార్యక్రమం నిర్వహించటం జరిగింది ఈ సందర్భంగా ప్రజలకి కేంద్ర ప్రభుత్వ పథకాల గురించి తెలియచేస్తూ బిజెపి ఆవశ్యకత కొరకు ప్రతి ఒక్కరూ నడుం బిగించానే సంకల్పంతో సభ్యత్వాలు చేయటం జరిగినది,ప్రజల నుండి అనూహ్య స్పందన కనిపించింది ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ నాయకులు జిల్లా ప్రధాన కార్యదర్శి (యస్.సి మోర్చా)మేడా.కమలాకర్,పులపాక బాబు,లాం.కొండలరావు తదితరులు పాల్గొన్నారు.

# కాటారం సబ్ కలెక్టర్ ను సన్మానించిన మహిళ నాయకులు....

### కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మహిళ సెక్రటరీ : అంగోతు సుగుణ



పెద్దపల్లి, మంథని **(నేటి శుభోదయ):** పెద్దపెల్లి జిల్లా మంతిని నియోజకవర్గం లోని కాటారం సబ్ డివిజన్ కలెక్టర్ మాయంసింగును మర్యాదపూర్వకంగా



కలిసిశాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా మహిళలు మాట్లాడుతూ మహిళా సమస్యలపై దృష్టి పెట్టి త్వరిత గతిన పరిష్కరించాలని కోరడమైనది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మహిళా సెక్రటరీ ఆంగోతు సుగుణ, డీఎంసీసీ జనరల్ సెక్రెటరీ ఏలుబాక సుజాత నేత(పద్మశాలి ), మహిళా నాయకురాళ్లు తదితరులు పాల్గొన్నారు.

# సచివాలయంలో ఘనంగా బతుకమ్మ వేడుకలు

### - మంత్రి దనసరి అనుసూయ ( సీతక్క)



సికింద్రాబాద్ జిల్లా**(నేటి శుభోదయ):** ప్రతినిధి సాయి అక్టోబర్ ఐదు : డా.బీఆర్ అంబేద్కర్ తెలంగాణ సచివాలయంలో తెలంగాణ సంస్కృతీ సంప్రదాయాలకు అద్దం పట్టే బతుకమ్మ ఉత్సవాలను శనివారం సాయంత్రం అత్యంత ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర మహిళ శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనుసూయ ముఖ్య అతిధిగా హాజరయ్యారు. తెలంగాణ సచివాలయ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో జరిగిన ఈ బతుకమ్మ ఉత్సవాలలో సచివాలయంలోని ఉన్నతాధికారుల నుండి అన్ని స్థాయిల్లోని మహిళా ఉద్యోగులు అత్యంత ఉత్సాహంతో పాల్గొన్నారు. తీరొక్క పూలతో పేర్చిన బతుకమ్మలతో మహిళా ఉద్యోగులు, వారి పిల్లలు, చిన్నారులు అంతా ఒక చోట చేరి ఆటపాటలతో సంబరాలు చేశారు. దాండియా, బతుకమ్మ ఆటపాటల మధ్య జరిగిన ఈ ఉత్సవాలలో సచివాలయ ఉన్నతాధికారులు, ఉద్యోగుల సంఘం నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# 56వ డివిజన్ లో నాలుగో రోజు నాన బియ్యం బతుకమ్మ వేడుకలు



ఖమ్మం**(నేటి శుభోదయ):** అక్టోబర్-05,56వ డివిజన్ విజయనగర్ కాలనీ శ్రీ షిరిడి సాయి బాబా మందిర ప్రాంగణంలో నాలుగో రోజు నాన బియ్యం బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించారు . మహిళలు ఎంతో భక్తి శ్రద్ధలతో తెలంగాణ సాంప్రదాయాలతో ఈ బతుకమ్మ వేడుకలను అత్యంత వైభవంగా జరుపుకున్నారు . స్థానిక మహిళలు , చిన్నారులు ఉత్సాహంగా బతుకమ్మ ఆటలు , కోలాటాలు ఆడారు . అనంతరం ప్రసాద వితరణ , బతుకమ్మ నిమజ్జన కార్యక్రమాలు జరిగాయి . ఈ కార్యక్రమంలో స్థానిక మహిళలు ప్రముఖులు పాల్గొన్నారు .

# త్రాగునీరందించిన పెద్దపల్లి అడిషనల్ కలెక్టర్

### సుల్తానాబాద్ ప్రభుత్వ కళాశాలలో వాటర్ ప్లాంట్ ను ప్రారంభించి త్రాగునీరు

### అందించిన పెద్దపల్లి జిల్లా అడిషనల్ కలెక్టర్ శ్యాం ప్రసాద్ లాల్



పెద్దపల్లి జిల్లా ప్రతినిది**(నేటి శుభోదయ):** ఇటీవల ప్రభుత్వ జూనియర్ కళాశాలలోని విద్యార్థులు, అధ్యాపకుల తాగునీటి సమస్య గురించి అడిషనల్ కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లగా స్పందిస్తూ వెంటనే వాటర్ ప్లాంట్ ను మరమ్మతులు చేయించి శనివారం ప్రారంభించి, త్రాగునీరు అందించడం జరిగింది. వ్యయ ప్రయాసాలకు ఓర్చి విద్యార్థులకు జీవాధారమైన చక్కటి నీటిని సమకూర్చి విద్యార్థుల పట్ల అవ్యాజమైన ప్రేమను కనబరిచిన ఆదర్శ అధికారికి కళాశాల ప్రిన్సిపాల్ ఎం. రామచంద్రారెడ్డి ధన్యవాదములు తెలియజేయడం జరిగింది. ఎస్ జి ఎఫ్ టైక్వాండో రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థి పెద్ది పార్థును అడిషనల్ కలెక్టర్ అభినందించారు. అనంతరం బతుకమ్మ పండుగ సంబరాలను ప్రారంభించి ఆటపాటలు, కోలాటాలులతో ఆడి ఆడబిడ్డలకు సంతోషాన్ని, ఉత్సాహాన్ని అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఎక్సైంజ్ శాఖ ఆధ్వర్యంలో నరసారా, మద్యం బాటిల్స్ ధ్వంసం

### సరూర్నగర్ ఉజ్జల రెడ్డి ఆధ్వర్యంలో వివిధ కేసుల్లో ఉన్న వాహనాల వేలం

### ఎక్సైంజ్ సిఐ బొద్యనాథ్ చౌహన్




తలకొండపల్లి**(నేటి శుభోదయ):** రంగారెడ్డి జిల్లా అమంగల్ ప్రొహిబిషన్,ఎక్సైంజ్ శాఖ ఆమనగల్ పరిధిలోని కడ్తల్,అమంగల్, మాడ్గుల, తలకొండపల్లి 4 మండలాల్లో వివిధ కేసుల్లో సీజైన వెహికల్స్,నాటు సారాయి లిక్కర్, బీర్ ను డిప్యూటీ కమిషనర్ ప్రొఫెషన్ అండ్ ఎక్సైజ్ రంగారెడ్డి డివిజన్ వారి ఆదేశానుసారం డిపిఇఓ సరూర్నగర్ ఉజ్జిల రెడ్డి ఆధ్వర్యంలో వివిధ కేసుల్లో పట్టుబడ్డ వాహనాలను వేలం వేయడం జరిగింది ప్రభుత్వం నిర్ణయించిన ధర:24000/-వేలంలో విక్రయించిన హైయెస్ట్ అమౌంట్ టోటల్ 45,000/- వివిధ కేసుల్లో పట్టుబడిన నాటుసారా,మద్యం బాటిల్స్ లను అధికారులు ధ్వంసం చేశారు.అమంగల్ స్టేషన్ పరిధిల73 కేసులు లో గల నాటు సారాయి 128.4 లీటర్లు మద్యం లీటర్ల, మద్యం 5.86 లీటర్లు డిపిఇఓ సరూర్నగర్ సమక్షంలో ధ్వంసం చేయడం జరిగింది...పాల్గొన్న అధికారులు డిపిఇఓ సరూర్నగర్ ఉజ్వల రెడ్డి,అమంగల్ సిఐ బొద్యనాథ్ చౌహన్ ఎస్సై కృష్ణ ప్రసాద్,ఎస్సై,అరుణ్ కుమార్, ఎస్సై స్వప్న ,స్టేషన్స్ సిబ్బంది పాల్గొన్నారు.



# రైతు సమస్యల పరిష్కారానికి బాసటగా నిలుస్తా...

### పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణ రావు ..



పెద్దపల్లి జిల్లా ప్రతినిది**(నేటి శుభోదయ):** ఓదెల మండలం, పొత్కపల్లి గ్రామంలో శనివారం రోజున కోటి రూపాయలకు పైగా నిధులతో నిర్మించిన ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం నూతన భవనం మరియు గోదాంను కరీంనగర్ కేడీసీసీ బ్యాంకు చైర్మన్ కొండూరి రవీందర్ రావు తో మరియు సింగల్ విండో చైర్మన్ ఆళ్ల సుమన్ రెడ్డి గతో మరియు స్థానిక నాయకులతో కలిసి ప్రారంభించిన గౌరవ పెద్దపల్లి శాసనసభ్యులు శ్చింతకుంట విజయరమణ రావు.అనంతరం పోత్కపల్లి వ్యవసాయ సహకార సంఘం పాలకవర్గ సభ్యులు ఎమ్మెల్యే విజయరమణ రావు ని ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ తాను రైతులకు ఇచ్చిన మాట ప్రకారంగా ధాన్యం కొనుగోలు విషయంలో ఇలాంటి తరుగు లేకుండా రైతులకు న్యాయం జరిగేలా చేశానని ఇకముందు కూడా ఆవిధంగా చర్యలు తీసుకుంటానని తెలియజేశారు. గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు చేసిన రుణమాఫీ ఒక చరిత్రగా మిగిలిపోతుందని రుణమాఫీ కానీ రైతుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని పేర్కొన్నారు. ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారంగా పెద్దపల్లి నియోజకవర్గంలో ఇసుక అక్రమ రవాణా అడ్డుకోవడం జరిగిందని ఇకముందు కూడా ఇసుక రవాణా కాకుండా తాను ముందు ఉంటానని పేర్కొన్నారు. మండలంలోని ఓదెల, కొలనూరు, కనగర్తి, గుంపుల గ్రామాలలో గోదాముల నిర్మాణానికి తాను కృషి చేస్తానని ఈ సందర్భంగా పేర్కొన్నారు. అట్టి నిర్మాణాలకు ఆయా గ్రామాల్లో వెంటనే ప్రభుత్వ భూమిని గుర్తించి సూచించాలని ఎమ్మెల్యే గారు తహసీల్దార్ గారిని ఆదేశించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా సహకార అధికారి శ్రీ మాల గారు, స్థానిక సింగల్ విండో చైర్మన్ ఆళ్ల సుమన్ రెడ్డి గారు వైస్ చైర్మన్ తాళ్లపల్లి సదయ్యతో పాటు సింగల్ విండో సెక్రెటరీ అంజిరెడ్డి, తహసీల్దార్ యాకన్న ఎంపీడీవో తిరుపతి, మరియు ఓదెల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మూల ప్రేమ్ సాగర్ రెడ్డి గారు, సుల్తానాబాద్ మాజీ సింగల్ విండో పాలకవర్గంతో పాటు పలువురు పెద్దపల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్లు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నేటి శుభోదయ
ప్రతి క్షణం - ప్రజల కోసం
తెలుగు దినపత్రిక
ఆదివారం - 06 - అక్టోబర్ - 2024

### రాజేంద్రనగర్ సర్కిల్ నవ యువ యూత్ క్లబ్ ఆధ్వర్యంలో

## అంతర్జాతీయ ఉపాధ్యాయుల దినోత్సవం



రాజేంద్రనగర్(**నేటి శుభోదయ):** అంతర్జాతీయ ఉపాధ్యాయుల దినోత్సవం శనివారం సందర్భంగా మైలర్ దేవ్ పల్లి డివిజన్ ఆదర్శ కాలనీలో అంగన్వాడి కేంద్రంలో శనివారం నిర్వహించారు.విద్య మరియు సమాజ సేవలో ఉపాధ్యాయుల అంకితభావాన్ని గౌరవిస్తూ అంగన్వాడీ టీచర్లకు శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ క్లబ్ అధ్యక్షులు ఏర్వ కుమారస్వామి, ఉపాధ్యక్షులు రమేష్ రెడ్డి మాట్లాడుతు చిన్న పిల్లల విద్యా పునాది వేసే కీలక పాత్ర పోషిస్తున్నారన్నారు . సమాఖ్య ఉపాధ్యాయుల కృషికి కృతజ్ఞతలు తెలుపుతూ, వారిపై గౌరవాన్ని వ్యక్తపరచమన్నారు. క్లబ్ సహాయ కార్యదర్శి కొంపల్లి జగదీష్, సంస్కృతిక కార్యదర్శి గోంత్యాల శ్రీనివాస్ మాట్లాడుతు 1966లో యునెస్కో మరియు ఐఎల్ఓ సంయుక్తంగా ఈ దినోత్సవాన్ని ప్రకటించాయి. ఉపాధ్యాయుల హక్కులు, పోషణ, మరియు విద్యా నాణ్యతపై అవగాహన పెంచడం విద్యా వ్యవస్థలో ఉన్న సవాళ్లపై చర్చించడానికి అవకాశమిస్తుందన్నారు. అంగన్వాడీ టీచర్లు శోభ రాణి రాజేశ్వరి వెంటేశ్వరమ్మ, సునీత వరలక్ష్మి మాట్లాడుతు అంగన్‌వాడీ ఉపాధ్యాయులుగా, మేము పిల్లల ప్రారంభ అభివృద్ధి కోసం కష్టపడుతున్నాము, ఈ గౌరవం మమ్మల్ని ఇంకా ఎక్కువ నిబద్ధతతో మా కృషిని కొనసాగించడానికి ప్రేరేపిస్తుంది. మీరు మా కృషిని గుర్తించి శాలువా అందించినందుకు మరియు ఉపాధ్యాయులు భవిష్యత్తును రూపకల్పనలో చేసే పాత్రను అంగీకరించినందుకు మా హృదయ పూర్వక కృతజ్ఞతలు. మీ మద్దతు మాకు ఎంతగానో శక్తినిచ్చిందన్నారు. ఈ ఈ కార్యక్రమం కు అతిథులుగా అతిథులుగా శ్రీ గాయత్రి పొదుపు సంఘం మాజీ అధ్యక్షులు కుడికల గణమ్మ ఉపాధ్యక్షులు దాశపతి బిక్షపతి నాయకులు దొంత రాజు గంజీ రాజు నరేష్ యాదవ్ సామల యాదయ్య అశోక్ మహిళలు గర్భిణీలు బాలింతలు పాల్గొన్నారు.

## తమ బ్యాచ్ కానిస్టేబుల్ కుటుంబానికి అండగా నిలిచిన 2000 బ్యాచ్ కానిస్టేబుళ్లు

### జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ చేతులమీదుగా 2,00,000 రూపాయలు చెక్కు కానిస్టేబుల్ కుటుంబానికి అందజేసిన తోటి కానిస్టేబుళ్లు



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి కోటేష్ యాదవ్ (నేటి శుభోదయ) అక్టోబర్ 05: ఇటీవల మరణించిన 2000 బ్యాచ్ కి చెందిన కానిస్టేబుల్ రమణారెడ్డి కుటుంబానికి తమ తోటి బ్యాచ్ కానిస్టేబుళ్లు రెండు లక్షల రూపాయలను చెక్కు రూపంలో శనివారం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐప చేతుల మీదుగా వారి కుటుంబానికి అందజేసి ఔదార్యాన్ని చాటుకున్నారు.తమతో పాటు పోలీస్ శాఖలో భర్తీ అయిన కానిస్టేబుల్ కుటుంబానికి అండగా ఉంటూ ఆర్థికంగా వారికి కొంత సహాయాన్ని అందజేసిన 2000 బ్యాచ్ కానిస్టేబుళ్లను జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ ఈ సందర్భంగా అభినందించారు.అనంతరం మరణించిన కానిస్టేబుల్ రమణారెడ్డి ప్రస్తుత కుటుంబ పరిస్థితులను ఎస్పీ అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా పోలీసు అధికారుల సంఘం అధ్యక్షుడు శ్రీనివాసరావు, 2000 బ్యాచ్ నకు చెందిన సుమారు 15 మంది కానిస్టేబుళ్ళు పాల్గొన్నారు.

## ఏపీలో ఆర్టీసీ చైర్మన్ బాధ్యతలు స్వీకరించిన కొనకళ్ల నారాయణ



విశాఖపట్నం జిల్లా **(నేటి శుభోదయ):** ఏపీ ఆర్టీసీ చైర్మన్ గా కొనకళ్ల నారాయణ బాధ్యతలు స్వీకరించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఆర్టీసీ వ్యాపార సంస్థ కాదు. ప్రజా సంస్థ.ప్రజలపై భారం వేయకుండా కార్గో ద్వారా ప్రభుత్వ ఆదాయంను పెంచుకుంటాం.అలాగే ఆర్టీసీలో కార్గో రవాణాను మరింత అభివృద్ధి చేస్తాం" అని పేర్కొన్నారు.కొనకళ్ల నారాయణ కు సినీ నటుడు సుమన్, మంత్రులు, పార్టీ నేతలు శుభాకాంక్షలు తెలిపారు

## కూటమి ప్రభుత్వ ఉచిత ఇసుక హామీను తక్షణమే అమలు చేయాలి


### సిపిఎం జిల్లా సభ్యులు గంగరాపు సింహాచలం, సిర్ల ప్రసాద్




విశాఖపట్నం జిల్లా **(నేటి శుభోదయ):** శ్రీకాకుళం జిల్లా కొత్తూరు :పాతపట్నం నియోజకవర్గం కొత్తూరు మండల కేంద్రంలో కూటమి ప్రభుత్వ ఉచిత ఇసుక హామీను రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే అమలు చేయాలని సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు గంగరాపు సింహచలం, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు సిర్ల.ప్రసాద్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ రోజు సిపిఎం రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు కొత్తూరు మండల కేంద్రంలో ధర్నాను నిర్వహించారు ఈ సందర్భంగా వారివురూ మాట్లాడుతూ భవన నిర్మాణాలు చేసుకునేందుకు పేద ,సామాన్య, మద్యతరగతి ప్రజానీకానికి ఉచితంగా ఇసుక లబించే విధంగా రాష్ట్ర ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని, ఇసుకను అందుబాటులోకి తీసుకు రావాలని భవన నిర్మాణాలు చేసుకొనే వారిపై అధిక భారం లేకుండా చూడాలని కోరారు. ఉచితంగా భవననిర్మాణాలకు ఇసుకను ఇస్తామని ఎన్నికల్లో రాష్ట్ర ప్రభుత్వం హామీ ఇచ్చి 100 రోజులు పాలన గడిచినా నేటికీ ఇసుక విధానంలో గతపాలకులకు,నేటిపాలకులకు తేడాలేకుండా ఉందని ఆరోపించారు. ఇసుక కొరత వల్ల భవననిర్మాణ కార్మికులకు ఉపాది లేక ఇబ్బందులు పడుతున్నారని, రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా అందరికీ ఉచిత ఇసుక హామీను వెంటనే అమలు చేయాలని సిపిఎం జిల్లా సభ్యులు గంగారాపు సింహాచలం, సిర్ల ప్రసాద్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు నిమ్మక అప్పన్న, తెల్లన్న, కార్మిక సంఘాలు నాయకులు రమణ,అప్పన్న రమేష్,రామారావు,ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీకాకుళం పలాస కాశీబుగ్గలో బరితెగిస్తున్న చైన్ స్నాచర్లు

### పలాసలో పట్టపగలు ఓ ఇంట్లో చొరబడిన దుండగులు



విశాఖపట్నం జిల్లా(**నేటి శుభోదయ):** అడ్రెస్ తెలుసుకు నేందుకు వెళ్లినట్లు వెళ్లి సుడియా.కళావతి (60)అనే వృద్ధురాలి పై దాడిచేసి బంగారు ఆభరణాలను తెంపుకుని పారిపోయిన ఆగంతకులు పుస్తెలతాడు,నల్లపూసల, హారం, గొలుసు మొత్తం సుమారు 10 తులాల బంగారు ఆభరణాలను ఎత్తుకెళ్లిన చైన్ స్నాచర్లు వారంలో ఇది ఐదవసారి దొంగతనం వరుస దొంగతనాలతో బెంబేలెత్తుతున్న పలాస ప్రజలుకేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్న కాశీబుగ్గ పోలీసులు.

## ముంబైలో ప్రధాని మోడీ పర్యటన..



విశాఖపట్నం జిల్లా(**నేటి శుభోదయ):** కాసేపట్లో ముంబై అండర్ గ్రౌండ్ మెట్రోను ప్రారంభించనున్న మోడీ.. రూ.14,120 కోట్లతో అండర్ గ్రౌండ్ మెట్రో ఫేజ్-3.అండర్‌గ్రౌండ్‌లోనే ఫేస్-3లో మొత్తం 9 స్టేషన్లు. 5 సోలార్ పార్క్‌లను ప్రారంభించనున్న ప్రధాని..కిసాన్ సమ్మాన్ నిధులను విడుదల చేయనున్న మోడీ..9.4 కోట్ల మంది రైతుల ఖాతాల్లో రూ.20 వేల కోట్లు బదిలీ చేయనున్న ప్రధాని.

### మృతి చెందిన హెూంగార్డు కుటుంబానికి

## చేయూతగా నగదు చెక్కు అందజేసిన

### జిల్లా ఎస్పీ కెవి మహేశ్వర రెడ్డి



విశాఖపట్నం జిల్లా **(నేటి శుభోదయ):** శ్రీకాకుళం : అనారోగ్యంతో మరణించిన హెూంగార్డు కుటుంబానికి ఆర్థిక చేయూత గా నగదు చెక్కును జిల్లా ఎస్పీ శ్రీ కేవీ మహేశ్వర రెడ్డి ఐపీఎస్ గారు చేతుల మీదుగా అందజేశారు.ఈ నేపథ్యంలో ఇటీవల అనారోగ్యంతో బాధపడుతూ మరణించిన హెూంగార్డు సురేష్ సతీమణి దుర్గ భవానికి తోటి ఉద్యోగుల ఆర్థిక సహాయంగా స్వతహాగా ఇచ్చిన 4.29లక్షల నగదు చెక్కును శనివారం జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా ఎస్పీ శ్రీ కెవి మహేశ్వర రెడ్డి అందజేసారు. బాధిత హెూంగార్డు కుటుంబానికి సహచర హెూం గార్డులు బాసటగా నిలిచి వారి యొక్క ఒక్క రోజు గౌరవ వేతనాన్ని స్వచ్ఛందంగా ఇవ్వడం జరుగుతుంది. ఈ సందర్భంగా జిల్లా ఎస్పి మాట్లాడుతూ హెూంగార్డు సురేష్ మరణించడం చాలా బాధాకరమని, ఏటువంటి సమస్య, అవసరం ఉన్న యెడల పోలీసు శాఖ అండగా,ఎల్లవేళలా తోడుగా ఉంటుంది అని అన్నారు. మీ కుటుంబానికి ఎటువంటి సమస్యలు ఉన్నా నేరుగా నన్ను సంప్రదించవచ్చనని ఎస్పీ భరోసా కల్పించారు. విధులు నిర్వర్తిస్తూ మరణించిన లేదా రిటైర్మెంట్ పొందిన హెూంగార్డుల కుటుంబ సభ్యులకు జిల్లాలో పనిచేస్తున్న తోటి హెూంగార్డులు అందరు కలిసి ఇటువంటి సమయంలో ఆర్థిక చేయుతగా అండగా ఉండటం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో డిఎస్పీ వివేకానంద్,ఏ.ఓ. సి.హెచ్. గోపినాథ్,రిజర్వ్ సబ్ ఇన్స్పెక్టర్ వెంకట రమణ, హెూంగార్డు కుటుంబ సభ్యులు, కార్యాలయ సిబ్బంది ఉన్నారు.

## శ్రీకాకుళం, టెక్కలి ఆర్డీఓలు బాధ్యతల స్వీకరణ



విశాఖపట్నం జిల్లా **(నేటి శుభోదయ):** శ్రీకాకుళం, టెక్కలి ఆర్డీవోలుగా నియమితులైన కే సాయి ప్రత్యూష, ఎం కృష్ణమూర్తిలు శనివారం బాధ్యతలు స్వీకరించారు. అంతకు మునుపు వారిరువురు జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ ను క్యాంపు కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి, పుష్ప గుచ్చాలను అందజేశారు. 2023 గ్రూప్-1 బ్యాచ్ కు చెందిన ఈ ఇద్దరు అధికారులు ఇటీవలే శిక్షణ పూర్తి చేసుకుని తొలిసారి ఆర్డీవోలుగా నియమితులు అయ్యారు. టెక్కలి ఆర్డిఓ కృష్ణమూర్తి ఎంటెక్ పట్టభద్రులు.ఆయన గతంలో పోలీసు శాఖలో ఎస్సైగా పదేళ్లపాటు పనిచేశారు. శ్రీకాకుళం ఆర్డీవో ప్రత్యూష ఢిల్లీ యూనివర్సిటీలో బిఏ (హానర్స్) చదివారు. చిత్తూరు జిల్లాలో పంచాయతీ సెక్రటరీగా పనిచేశారు. అనంతరం గ్రూప్-1 లో ఆర్డీవో కేడర్లో ఎంపికై శిక్షణ పొందారు. టెక్కలి, శ్రీకాకుళం ఆర్డీవోలను జిల్లా కలెక్టర్ అభినందిస్తూ, వారి రెవెన్యూ డివిజనల్ పరిధిలో ఎలాంటి సమస్యలు లేకుండా చూడాలని, ప్రజలకు రెవిన్యూ సేవలను విస్తృతం చేయాలని ఆదేశించారు.

## ఎమ్మెల్యే ఎంజీ ఆర్ ని మర్యాద పూర్వకంగా కలిసిన

### పాతపట్నం నూతన సీఐ వానపల్లి రామారావు



విశాఖపట్నం జిల్లా **(నేటి శుభోదయ):** పాతపట్నం శాసనసభ్యులు మామిడి గోవిందరావుని పాతపట్నం నూతన సిఐ వానపల్లి రామారావు మర్యాద పూర్వకంగా కలిశారు.గతంలో ఇక్కడ పని చేసిన సిఐ నల్లి సాయి బదిలీపై వెళ్లడంతో ఆయన స్థానంలోకి వానపల్లి రామారావు బాధ్యతలు చేపట్టిన తర్వాత ఇవాళ ఎమ్మెల్యే మామిడి గోవిందరావుని కలిశారు. పాతపట్నం పరిధిలోని పలు అంశాల గురించి ఎమ్మెల్యే చర్చించారు. శాంతి భద్రతల విషయంలో రాజీ పడద్దని ఇందులో పార్టీలు ఎక్కడాచూడాల్సిన పని లేదన్నారు. ఎవరైనా పార్టీ పేరు కాని, నా పేరు చెప్పి చట్ట వ్యతిరేక చర్యలకు పాల్పడితే ఉపేక్షించవద్దన్నారు. సామాన్య ప్రజలకు న్యాయం జరగడమే తనకు ముఖ్యమని ఎమ్మెల్యే మామిడి గోవిందరావు స్పష్టం చేశారు.

## ఏపీ హెూంశాఖ కీలక నిర్ణయం కీలక నిర్ణయం



విశాఖపట్నం జిల్లా(**నేటి శుభోదయ):** ఏపీ రాష్ట్ర హెూంశాఖ కీలకమైన నిర్ణయం తీసుకుంది. జైలులో శిక్ష అనుభవిస్తున్న సమయంలో ఎవరైనా మరణిస్తే వారి కోసం, వారి యొక్క కుటుంబానికి ఆర్థికంగా భరోసా కల్పించాలని నిర్ణయించింది. జైలులో తోటి ఖైదీలతో ఘర్షణ సిబ్బంది వేధింపులతో ఎవరైనా ఖైదీ మరణిస్తే వారి యొక్క కుటుంబానికి రూ.5 లక్షల పరిహారం అందించనున్నారు. జైలు అధికారులు,వైద్యుల నిర్లక్ష్యం తో ఖైదీ చనిపోయినా, ఆత్మహత్య చేసుకున్నా రూ.3.5లక్షలు చెల్లిస్తారు.


## ర్ బీఐ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్గా అవిరల్ జైన్




విశాఖపట్నం జిల్లా **(నేటి శుభోదయ):** భారతీయ రిజర్వ్ బ్యాంక్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ గా అవిరల్ జైన్ నియమితులయ్యారు. పదోన్నతి పొందక ముందు, జైన్ మహారాష్ట్రకు ప్రాంతీయ డైరెక్టర్ గా పనిచేశారు. అవిరల్ జైన్ కు కరెన్సీ నిర్వహణ, విదేశీ మారక ద్రవ్య నియంత్రణ, పర్యవేక్షణ, మానవ వనరుల నిర్వహణ విభాగాల్లో మూడు దశాబ్దాలకు పైగా అనుభవం ఉంది.

## విమర్శల వార్తలు రాసే జర్నలిస్టులపై క్రిమినల్ కేసులు సరికాదు

### ఆర్టికల్ 19 (1) (ఏ) ప్రకారం జర్నలిస్టుల హక్కులు రక్షించబడతాయి - సుప్రీం కోర్ట్



విశాఖపట్నం జిల్లా **(నేటి శుభోదయ):** ప్రభుత్వంపై విమర్శలు చేస్తూ వార్తలు రాసిన జర్నలిస్టులపై క్రిమినల్ కేసులు పెట్టటం ఎంత మాత్రమూ సరికాదని సుప్రీంకోర్టు వ్యాఖ్యానించింది. విమర్శనాత్మక వార్తలు రాసిన సదరు జర్నలిస్టును అరెస్టు చేయకుండా మధ్యంతర రక్షణను దేశ అత్యున్నత న్యాయస్థానం మంజూరు చేసింది. తనపై ప్రభుత్వం నమోదు చేసిన కేసును కొట్టివేయాలని కోరుతూ ఉత్తరప్రదేశ్‌కు చెందిన జర్నలిస్ట్ అభిషేక్ ఉపాధ్యాయ్ సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌పై సుప్రీంకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ హృషికేష్ రాయ్, జస్టిస్ ఎస్‌వీఎన్ భట్టితో కూడిన ధర్మాసనం విచారించి.. 'ప్రజాస్వామ్య దేశాల్లో అభిప్రాయాలు వ్యక్తపరిచే స్వేచ్ఛను గౌరవిస్తారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 19 (1) (ఏ) ప్రకారం జర్నలిస్టుల హక్కులు రక్షించబడతాయి' అని సుప్రీంకోర్టు పేర్కొన్నది. జర్నలిస్టులు రాసిన కథనాలను ప్రభుత్వంపై విమర్శలుగా భావించి ఆయా జర్నలిస్టులపై క్రిమినల్ కేసులు పెట్టకూడదని సూచించింది. అలా చేస్తే అది భావప్రకటన స్వేచ్ఛకు విఘాతం కలిగించినట్లే అవుతుందని పేర్కొన్నది. అదేవిధంగా జర్నలిస్ట్ అభిషేక్ ఉపాధ్యాయ్‌ను అరెస్టు చేయకుండా సుప్రీంకోర్టు మధ్యంతర రక్షణ మంజూరు చేసింది.

## ప్రజా సంక్షేమమే ధ్యేయం : ఎమ్మెల్యే



పాలూరి వి.ఎ.వరప్రసాద్ **(నేటి శుభోదయ):** నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యంగా, ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పని చేస్తున్నానని కుత్బుల్లాపూర్ ఎంఎల్ఏ కెపి వివేకానంద అన్నారు. పేట్ బషీరాబాద్లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గానికి చెందిన పలువురు ప్రజాప్రతినిధులు, ప్రజలు, నాయకులు, కార్యకర్తలు, సంక్షేమ సంఘాల సభ్యులు ఎమ్మెల్యేని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పలు వినతులు, ఆహ్వాన పత్రికలు అందజేశారు.

## యూనియన్ బ్యాంకు కస్టమర్లకు జాగ్రత్త




విశాఖపట్నం జిల్లా **(నేటి శుభోదయ):** ఆధార్ కార్డు అప్డేట్ చేయాలంటూ యూనియన్ బ్యాంక్ పేరుతో సర్క్యులేట్ అవుతున్న మెసేజ్లపై బ్యాంకు అధికారులు స్పందించారు. ఇలాంటి మెసేజ్లు ఎవరూ నమ్మొద్దని సూచించారు. 'ఆధార్ అప్డేట్ చేసుకోండి.. లేదంటే మీ అకౌంట్ బ్లాక్ అవుతుంది' అంటూ చాలా మందికి వాట్సాప్లో మెసేజ్లు వస్తున్నాయన్నారు. ఆ మెసేజ్లోని లింకులు ఓపెన్ చేస్తే ఫోన్ హ్యాకర్ల చేతికి వెళ్లి అకౌంట్లో డబ్బులు మాయ మవుతాయని హెచ్చరించారు.

## కొత్తమ్మ తల్లి జాతర ఆదాయం రూ.18,21,517





విశాఖపట్నం జిల్లా **(నేటి శుభోదయ):** కోటబొమ్మాళి మండలం కొత్తమ్మ తల్లి జాతర ఆదాయాన్ని శుక్రవారం దేవదాయ శాఖ డిప్యూటీ కమిషనర్ వై.భద్రాద్రి, అసిస్టెంట్ కమిషనర్ ప్రసాద్ పట్నాయక్ పర్యవేక్షణలో లెక్కించారు. హుండీలు, ప్రత్యేక దర్శనం టికెట్లు, మొక్కుబడి టికెట్ల ద్వారా మొత్తం రూ.18,21,517 ఆదాయం వచ్చినట్లు ఈఓ వి.రాధాకృష్ణ తెలిపారు. గత ఏడాది రూ.20,12,242 ఆదాయం వచ్చిందని, గత ఏడాది కంటే ఈ ఏడాది రూ.1,90,725 తక్కువ ఆదాయం సమకూరిందని తెలిపారు.

## ఏపీలో ఈ నెల 14 నుంచి 'పల్లె పండుగ'



విశాఖపట్నం జిల్లా **(నేటి శుభోదయ):** ఏపీ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని గ్రామ పంచాయతీల్లో అభివృద్ధి పనులకు శంకు స్థాపనలు చేయడానికి ప్రభుత్వం సిద్ధమైంది. 'పల్లె పండుగ' పేరుతో ఈనెల 14 నుంచి 21 వరకు ఈ కార్యక్రమాలు నిర్వహించనుంది. ఇటీవల జరిగిన గ్రామసభల్లో ఆమోదం తీసుకున్న 19,500 రకాల పనులను దశలవారీగా పూర్తి చేయనుంది.

## ఏపీలో టీచర్ ఎమ్మెల్సీ పీడీఎఫ్ అభ్యర్థిగా బొర్రా గోపిమూర్తి



విశాఖపట్నం జిల్లా **(నేటి శుభోదయ):** ఏపీలో తూర్పు గోదావరి - పశ్చిమగోదావరి జిల్లాల ఉపాధ్యాయ ఎమ్మెల్సీ నియోజకవర్గ పిడిఎఫ్ అభ్యర్థిగా బొర్రా గోపిమూర్తిని ప్రకటించారు. ఈ మేరకు ఏకగ్రీవంగా ఎంపిక చేసినట్లు పిడిఎఫ్ ఎమ్మెల్సీలు లక్ష్మణరావు,వెంకటేశ్వరరావు తెలిపారు. పశ్చిమగోదావరి జిల్లాకు చెందిన గోపిమూర్తి ప్రస్తుతం యూటీఎఫ్ కోశాధికారిగా పని చేస్తున్నారు.

## ముంబై మెట్రోలో ప్రయాణించిన మోదీ




పాలూరి వి.ఎ.వరప్రసాద్ **(నేటి శుభోదయ):** అక్టోబర్ 05, 2024 ప్రధాని నరేంద్ర మోదీ ముంబైలోని మెట్రో రైలులో ప్రయాణించారు. విద్యార్థులు, కార్మికులు, మహిళా ప్రయాణికులతో ఆయన సరదాగా మాట్లాడుతూ కనిపించారు. బీకేసీ నుంచి ఆరే జేవీఎల్ఆర్ సెక్షన్ వరకు ఆయన ప్రయాణించారు. ఇందుకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్గా మారింది. కాగా పీఎం కిసాన్ నిధులు విడుదల చేసేందుకు మోదీ మహారాష్ట్ర పర్యటనకు వచ్చిన సంగతి తెలిసిందే.

## విజయవాడ తూర్పు బైపాస్ కు గ్రీన్ సిగ్నల్





విశాఖపట్నం జిల్లా **(నేటి శుభోదయ):** ఏపీలో విజయవాడ తూర్పు బైపాస్, విజయవాడలో 7కి.మీ.మేర సూపర్ స్ట్రక్చర్ వంతెన నిర్మాణం వంటి ప్రాజెక్టులను జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ 2024-25 %వార్షిక ప్రణాళికలో చేర్చింది.వీటితో పాటు రాష్ట్రంలో 9 ప్రాజెక్టులను వార్షిక ప్రణాళికలో చేర్చి, వాటికి రూ.12,029 కోట్లను కేంద్రం మంజూరుచేసింది. ఈ ప్రాజెక్టులకు త్వరగా డీపీఆర్ రూపొందించి, భూసేకరణ పూర్తిచేస్తే వెంటనే టెండర్లు పిలిచి, పనులు అప్పగించేందుకు వీలుంటుంది.

## సోషల్ మీడియాలో దుష్ప్రచారం.. సిబిఎన్ ఆగ్రహం




పాలూరి వి.ఎ.వరప్రసాద్ **(నేటి శుభోదయ):** ఉచిత ఇసుకపై సోషల్ మీడియాలో ఉద్దేశపూర్వకంగానే దుష్ప్రచారం చేస్తున్నారని సీఎం చంద్రబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. బాధ్యులు ఎంతటివారైనా ఉపేక్షించవద్దని, కఠిన చర్యలు తీసుకోవాలంటూ గనులశాఖ ముఖ్య కార్యదర్శిని ఆదేశించారు. ప్రజలను తప్పుదారి పట్టించే దుష్ప్రచారానికి అడ్డుకట్ట వేయాలని సూచించారు. ప్రభుత్వ ప్రతిష్ఠను దెబ్బతీసేలా కావాలనే కొందరు ఇలాంటి పనులు చేస్తున్నారని సీఎం దుయ్యబట్టారు.

## మన్యం జిల్లాలో ఏనుగుల హల్చల్



విశాఖపట్నం జిల్లా **(నేటి శుభోదయ):** ఏపీలోని మన్యం జిల్లాలో అర్ధరాత్రి ఏనుగులు హల్చల్ సృష్టించాయి. పార్వతీపురం మండలం కవిటిభద్రలో అర్ధరాత్రి సమయంలో ఏనుగులు సంచరించడంతో స్థానికులు భయభ్రాంతులకు గురయ్యారు. అక్కడి పంటపొలాలపై పడి ధ్వంసం చేశాయి. దీంతో సమీప గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అటవీశాఖ అధికారులు హెచ్చరించారు. ప్రస్తుతం ఏనుగులు సూదిగం గ్రామం వైపు వెళ్లినట్లు సమాచారం.

## ఏపీలో కేజీబీవీల్లో 729 పోస్టుల భర్తీకి దరఖాస్తుల స్వీకరణ

### ఈ నెల 7వ తేదీ నుంచి 15వ తేదీ లోపు దరఖాస్తుల స్వీకరణ



విశాఖపట్నం జిల్లా **(నేటి శుభోదయ):** ఏపీలో సమగ్ర శిక్షా సొసైటీ ఆధ్వర్యంలోని కస్తూర్బాగాంధీ బాలిక విద్యాలయాల్లో ఖాళీగా ఉన్న 729 బోధనేతర పోస్టులను పొరుగుసేవల ద్వారా భర్తీ చేసేందుకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఎస్పీడీ శ్రీనివాసరావు తెలిపారు. అర్హులైనవారు ఈనెల 7 నుంచి 15లోపు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఆసక్తిగల అభ్యర్థులు దరఖాస్తులను మండల విద్యాశాఖ అధికారి కార్యాలయంలో అందజేయాలని పేర్కొన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా టైప్-3 కేజీబీవీల్లో 547, టైప్-4లో 182పోస్టులను భర్తీ చేయనున్నారు.

## అంబేద్కర్ యూనివర్సిటీ అనుబంధ కాలేజీలకు
# రేపటి నుంచి దసరా సెలవులు



విశాఖపట్నం జిల్లా(**నేటి శుభోదయ**): శ్రీకాకుళం జిల్లా డా. బీఆర్ అంబేద్కర్ యూనివర్సిటీ, అనుబంధ కాలేజీలకు ఈనెల 7 వ తేదీ నుంచి 12 వ తేదీ వరకూ దసరా సెలవులు (6వ తేదీ ఆదివారం సెలవు) ప్రకటిస్తూ రిజిస్ట్రార్ పీలా సుజాత శుక్రవారం ఓ ప్రకటన విడుదల చేశారు. యూనివర్సిటీ విద్యార్థులు,అధ్యాపకులకు ఈ సెలవులు వర్తిస్తాయని ఆ ప్రకటనలో పేర్కొన్నారు. కాగా, 13వ తేదీ ఆదివారం సెలవు కావడంతో 14 నుంచి తరగతులు పునఃప్రారంభం కానున్నట్లు పీలా సుజాత తెలిపారు.

## ఏపీలో రైతులకు చంద్రబాబు గుడ్ న్యూస్

### ఏపీలో ధాన్యం సేకరణపై సీఎం కీలక నిర్ణయం



విశాఖపట్నం జిల్లా (**నేటి శుభోదయ**): ఏపీలో ధాన్యం సేకరణ ప్రక్రియలో రైస్ మిల్లుల ర్యాండమైజేషన్ విధానాన్ని ప్రభుత్వం రద్దు చేసింది. రైతులు తమకు ఇష్టమైన మిల్లులకు ధాన్యాన్ని రవాణా చేసుకునే వెసులుబాటు కల్పించాలని అధికారులను సీఎం చంద్రబాబు ఆదేశించారు. ఇందుకోసం రవాణా వాహనాలు, గోనె సంచులు సమకూర్చాలని, లేబర్ ఛార్జీలను చెల్లించాలని అధికారులకు సూచించారు. బయోమెట్రిక్ ఆధారంగా ధాన్యాన్ని సేకరించాలని, రవాణా వాహనాలను జీపీఎస్ ద్వారా ట్రాక్ చేయాలన్నారు.

## ఏపీలో దసరాకు గుడ్ న్యూస్ చెప్పబోతున్న చంద్రబాబు?



విశాఖపట్నం జిల్లా(**నేటి శుభోదయ**): టీడీపీ కూటమి ప్రభుత్వం ఏపీ ప్రజలకు దసరా కానుకను ఇవ్వనున్నట్లు జోరుగా ప్రచారం సాగుతోంది. ఈ నెల 10న సీఎం చంద్రబాబు అధ్యక్షతన సమావేశంలో కీలక నిర్ణయాలు తీసుకోనున్నట్లు సమాచారం. మహిళలకు దసరా కానుకగా ఉచితంగా ఆర్టీసీ బస్సులలో ప్రయాణించే వరాన్ని బాబు ఇవ్వబోతున్నారని తెలుస్తోంది. అలాగే రైతులకు ఏడాదికి రూ.20వేలు ఇచ్చే పథకంపై కూడా నిర్ణయం వెలువడే అవకాశం ఉందని సమాచారం.

## భవన నిర్మాణ కార్మికులకు ఈ.ఎస్.ఐ. హాస్పిటల్ సౌకర్యం కల్పించాలి



పెద్దపల్లి జిల్లా ప్రతినిధి(**నేటి శుభోదయ**): భవన నిర్మాణ రంగంలో పనిచేస్తున్న కార్మికులకు ఈఎస్ఐ హాస్పిటల్స్ సౌకర్యం కల్పించాలని భవన నిర్మాణ కార్మిక సమైక్య సంఘం( బి.ఎన్.కే.ఎస్.ఎస్ ) అధ్యక్షుడు చిలువేరు స్వామి అన్నారు. ఈ సందర్భంగా స్వామి మాట్లాడుతూ భవన నిర్మాణ రంగంలో పనిచేస్తూ లేబర్ కార్డు ఉన్న కార్మికునికి ఈఎస్ఐ హాస్పిటల్ సౌకర్యం రాష్ట్ర ప్రభుత్వం కల్పించాలని అన్నారు. ఈఎస్ఐ హాస్పిటల్స్ సౌకర్యం కల్పిస్తే కార్మికులకు ఎంతో మేలు జరుగుతుందన్నారు. చాలీచాలని కూలీ డబ్బులతో ఇల్లు గడవడానికి కష్టంగా ఉండే కార్మికులకు వారి కుటుంబంలో ఎవరికైనా ఆరోగ్య సమస్యలు వస్తే ప్రైవేట్ హాస్పిటల్ లో ట్రీట్మెంట్ చేయించుకోలేని పరిస్థితి అన్నారు. హాస్పిటల్ లో ట్రీట్మెంట్ చేయించుకోవడానికి డబ్బులు లేక మనోవేదనకు గురై ఎంతోమంది కార్మికులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారు అన్నారు. లేబర్ కార్డు పైన ఉన్న కార్మికునికి వారి కుటుంబ సభ్యులందరికీ ఈఎస్ఐ హాస్పిటల్ సౌకర్యం కల్పించేలా ప్రభుత్వం కృషి చేయాలన్నారు.

## నటుడు రాజేంద్రప్రసాద్ ఇంట్లో విషాదం

### రాజేంద్ర ప్రసాద్ కూతురు గాయత్రి గుండెపోటుతో మృతి



విశాఖపట్నం జిల్లా (**నేటి శుభోదయ**): హైదరాబాద్లో ప్రముఖ హాస్య నటుడు రాజేంద్రప్రసాద్ కూతురు గాయత్రి (38) గుండెపోటుతోకన్నుమూశారు. నిన్న కార్డియాక్ అరెస్ట్ కావడంతో హైదరాబాద్లోని ఏఐజీ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచారు.రాజేంద్రప్రసాద్కు ఒక కూతురు, కొడుకు ఉన్నారు. నిన్న గుండెపోటు రావడంతో గాయత్రిని ఆసుపత్రికి తరలించారు.

## నేడు రైతుల ఖాతాల్లోకి డబ్బులు..!



విశాఖపట్నం జిల్లా (**నేటి శుభోదయ**): దేశంలోని కోట్లాది మంది రైతుల ఖాతాల్లోకి డబ్బులు జమ చేసేందుకు కేంద్ర ప్రభుత్వం సిద్ధమైంది. పీఎం కిసాన్ సమ్మాన్ కింద 18వ విడత నిధులను రైతులకు ఖాతాల్లోకి అక్టోబర్ 5వ తేదీన అంటే ఈరోజు జమ చేయనున్నారు ప్రధాని మోదీ. 2019లో ఈ పథకాన్ని ప్రారంభించిన కేంద్ర సర్కార్. రైతులకు ప్రతియేటా రూ.6 వేల చొప్పున నగదు సాయం అందిస్తోంది.

## పెళ్లి సందడి.. ఈ సీజన్లో 48 లక్షల పెళ్లిళ్లు!



విశాఖపట్నం జిల్లా(**నేటి శుభోదయ**): రెండు నెలల విరామం తర్వాత నవంబర్ 12 నుంచి పెళ్లిళ్ల సీజన్ మొదలవనుంది. 45రోజుల పాటు సాగే ఈ సీజన్లో దేశవ్యాప్తంగా 48 లక్షల పెళ్లిళ్లు జరుగుతాయని అంచనా. వీటికోసం రూ.6 లక్షల కోట్లు ఖర్చు చేసేందుకు భారతీయులు సిద్ధం అవుతున్నారని కాన్ఫెడరేషన్ ఆఫ్ ఆల్ ఇండియా ట్రేడర్స్ (కాయిట్ ) సర్వే పేర్కొంది. ఒక్క ఢిల్లీలోనే 4.5 లక్షల పెళ్లిళ్ల ద్వారా రూ.1.5 లక్షల కోట్ల వ్యాపారం జరగనుందని తెలిపింది.

## మదనపల్లెలో రూ.80 దాటిన కిలో టమాటా



విశాఖపట్నం జిల్లా (**నేటి శుభోదయ**): ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో టమాటా ధరలు క్రమంగా పెరుగుతున్నాయి. బయటి రాష్ట్రాల్లో పంట దిగుబడి తగ్గడంతో మదనపల్లె మార్కెట్లో టమాటా ధరలు పెరిగాయి. ఇవాళ ఉదయం ఒకటో రకం టమాటా 10 కిలోల కనిష్ఠ ధర రూ.820, గరిష్ఠ ధర రూ. 880, మోడల్ కాయల ధర రూ.860 పలికింది. ఇక్కడ నిన్న కిలో ధర గరిష్ఠంగా రూ.90 పలికింది. ఇటు బహిరంగ మార్కెట్లో ఏ గ్రేడ్ టమాటా రూ. 90-100, కాస్త తక్కువ రకం రూ.60-70 వరకు పలుకుతోంది.

## జర్నలిస్టులపై అనుచిత వ్యాఖ్యలు చేసిన, దాడులకు పాల్పడిన పార్టీ నుంచి బహిష్కరిస్తాం



విశాఖపట్నం జిల్లా (**నేటి శుభోదయ**): జర్నలిస్టులను ఎవరైనా ఇబ్బంది పెట్టాలని చూస్తే కఠిన చర్యలు తీసుకుంటామని అది ఏ పార్టీకి చెందిన వారైనా సరేనని తీవ్రంగా హెచ్చరించిన సీఎం చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్ ఇటీవల జర్నలిస్టులపై కొన్ని సంఘటనలు జరిగిన నేపథ్యాన్ని దృష్టిలో ఉంచుకొని ముఖ్యమంత్రి చంద్రబాబు, పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకెళ్లిన జర్నలిస్టుల సంఘాల నేతలు సానుకూలంగా స్పందించడం తో హర్షం వ్యక్తం చేసిన జర్నలిస్టులు

# ఆదాయ సృష్టి పై ప్రత్యేక దృష్టి సారించాలి

### మహిళా సంఘాలు తమ రుణాలను సకాలంలో చెల్లించాలి
### మహిళా సమాఖ్య కార్యాలయం అవసరమైన మౌలిక వసతుల ప్రతిపాదనలు సమర్పించాలి
### జిల్లా మహిళా సమాఖ్య సమావేశంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్






పెద్దపల్లి: ముత్తారం(**నేటి శుభోదయ**): జిల్లాలోని మహిళా సంఘాలు ఆదాయం సృష్టించే కార్యక్రమాల పై ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.శనివారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పెద్దపెల్లి ఎంపీడీవో ప్రాంగణంలోనీ జిల్లా మహిళా సమాఖ్య నిర్వహించిన సమావేశం లో పాల్గోన్నారు .మహిళా సంఘాలకు అందిస్తున్న స్వశక్తి రుణాలు, రుణాల రికవరీ, ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం అమలు, మహిళా సంఘాలకు ఉన్న సమస్యలు మొదలగు అంశాలను కలెక్టర్ ఆరా తీశారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, జిల్లాలోని మహిళా సంఘాలు వారికి అందించిన స్వశక్తి బ్యాంకు లింకేజీ రుణాలు, స్త్రీ నిధి రుణాలు సకాలంలో చెల్లింపులు చేయాలని, ఎన్.పి.ఏ తగ్గించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు.మహిళా సంఘాలు తమకు అందుతున్న బ్యాంకు లింకేజీ రుణాలను వినియోగించుకుంటూ ఆదాయం సృష్టించే కార్యక్రమాలు అమలు పై శ్రద్ధ వహించాలని కలెక్టర్ తెలిపారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటు, పెట్రోల్ బంక్, కళ్యాణ మండపం నిర్వహణ మొదలగు వివిధ ఆదాయం సృష్టించే కార్యక్రమాలను మహిళా సంఘాలు చేపట్టడం పై కలెక్టర్ చర్చించి పలు సూచనలు జారీ చేశారు.ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం క్రింద మహిళా సంఘాలకు అందించే బ్యాంకు రుణాలను వినియోగించుకుంటూ వాణిజ్య వ్యాపార రంగాల్లో మహిళలు వృద్ధి సాధించాలని ప్రభుత్వం సంకల్పించి ఆ దిశగా చర్యలు తీసుకుంటుందని, ప్రభుత్వం అందించే అవకాశాలను వినియోగించుకుంటూ మహిళలు ఆర్థికంగా స్థిరపడాలని కలెక్టర్ కోరారు.జిల్లా మహిళా సమాఖ్య సంఘానికి ఉన్న సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు. మహిళా సమాఖ్య కార్యాలయానికి అవసరమైన ఫర్నిచర్ ,టాయిలెట్స్ మరమ్మత్తులు ,నూతన టాయిలెట్ నిర్మాణం మొదలగు ప్రతిపాదనలు అందించాలని వాటిని వెంటనే మంజూరు చేస్తామని కలెక్టర్ పేర్కొన్నారు.ఈ సమావేశంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి రవీందర్ రాథోడ్, జిల్లా మహిళా సమాఖ్య అధ్యక్షురాలు సరస్వతి, కార్యదర్శి కోమల, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## భారత్లో మరో నాలుగు యాపిల్ రిటైల్ స్టోర్లు



విశాఖపట్నం జిల్లా (**నేటి శుభోదయ**): భారత్లో మరో నాలుగు రిటైల్ స్టోర్లను ప్రారంభించాలని యాపిల్ కంపెనీ యోచిస్తోంది. ముంబై, ఢిల్లీలో స్టోర్లు సక్సెస్ కావడంతో విస్తరణ దిశగా ఆలోచన చేస్తోంది. బెంగళూరు, పుణె, ఢిల్లీ-ఎన్సీఆర్, ముంబైలో కొత్త స్టోర్లు ప్రారంభించాలని యాపిల్ కంపెనీ అనుకుంటోంది. ఐఫోన్ 16ప్రో, ప్రో మ్యాక్స్ మోడళ్లను భారత్లోనే ఉత్పత్తి చేసేలా ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. మరి కొన్ని సంవత్సరాల్లో 25% ఫోన్ల ఉత్పత్తి భారత్లోనే ఉండేలా చూస్తోంది.

## అక్రమంగా తరలిపోతున్న గోవులు -ఎస్ రాయవరం




విశాఖపట్నం జిల్లా (**నేటి శుభోదయ**): ఎస్ రాయవరం మండలం ఎస్సై విభూషణ్ రావు ఇచ్చిన సమాచారం మేరకు పశు అక్రమ రవాణా చేస్తున్నారని వారికి వచ్చిన సమాచారం మేరకు వారి పోలీస్ సిబ్బంది తో రోజు సాయంత్రం కంచిలి నుండి హనుమాన్ జంక్షన్ సంత కు తరలిస్తున్న వాహనం గోవులతో కూడుకున్న ఐచర్ టీ స్ 11యూ డి 5600 గల వ్యాను (వాహనం)ను పట్టుకొని అదుపులో తీసుకొని తనిఖీ చేయగా 55 గోవులు కనిపించాయి వెంటనే అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేయడం జరిగింది అని తెలిపారు.

## ఆయా రాష్ట్రాల సీఎంలతో కేంద్ర హోమ్ మినిస్టర్ అమిత్ షా సమీక్ష



విశాఖపట్నం జిల్లా (**నేటి శుభోదయ**): మావోయిస్టు ప్రభావితరాష్ట్రాల సీఎంలతో కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా ఈ నెల 7వ తేదీన సమీక్ష సమావేశం నిర్వహించనున్నారు. తెలంగాణ,ఆంధ్రప్రదేశ్, బీహార్, ఛత్తీస్ ఘడ్ , జార?ండ్, ఒడిశా, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్ ముఖ్య మంత్రులు,ఇతర ఉన్నతాధికారులతో అమిత్ షా భేటీ కానున్నారు. 2026 మార్చి నాటికి వామపక్ష తీవ్రవాదాన్ని తుదముట్టించే దిశగా కేంద్రం కార్యాచరణను రూపొందిస్తోంది.

## ఫొటో గ్యాలరీ.. హంసవాహనంపై తిరుమలేశుడు



నేటి శుభోదయ పాలూరి వి.ఎ.వరప్రసాద్ (**నేటి శుభోదయ**): అక్టోబర్ 05, 2024 తిరుమల శ్రీవారి బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. రెండో రోజైన ఇవాళ వేంకటేశ్వరుడు హంసవాహనంపై తిరుమల మాడ వీధుల్లో విహరించారు. సరస్వతీమూర్తి అవతారంలో భక్తులకు దర్శనం ఇచ్చారు. కనులపండువగా సాగిన మహోత్సవ ఫొటోలను పైన గ్యాలరీలో చూడొచ్చు.

## ఉత్తమ్ ని పరామర్శించిన భట్టి



నేటి శుభోదయ పాలూరి వి.ఎ.వరప్రసాద్ (**నేటి శుభోదయ**): ఇటీవల పితృవియోగం పొందిన మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పరామర్శించారు. ఉత్తమ్ కుమార్ తండ్రి పురుషోత్తం రెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను ఓదార్చారు. భట్టి విదేశాలకు వెళ్లి నిన్ననే వచ్చిన విషయం తెలిసిందే.

## గొప్ప ప్రారంభమైన ,జివి మాల్ ....

### పెరెన్నికగన్న వస్త్ర ప్రపంచం







ఖమ్మం(**నేటి శుభోదయ**): ఖమ్మం నగరంలో నూతనంగా నిర్మించిన జీవిమాల్ ను మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ప్రముఖ సినీ నటి కీర్తిసురేష ప్రారంభించారు. జివి మాల్ అధినేత గుర్రం ఉమామహేశ్వరరావు ఖమ్మం నగరంలో అన్ని సౌకర్యాలతో పాటు ధరలు అందుబాటులో ఉండే విధంగా జీవిమాల్ ను ప్రారంభించడం ఎంతో సంతోషంగా ఉందని కీర్తి సురేష్ పేర్కొన్నారు.

## ఘనంగా జెడ్పీలో నానే బియ్యం బతుకమ్మ వేడుకలు.....






ఖమ్మం (**నేటి శుభోదయ**): జెడ్పిలో నానే బియ్యం బతుకమ్మ వేడుకలను తెలంగాణ సంస్కృతీ, సంప్రదాయాలకు ప్రతీకగా ఘనంగా నిర్వహించారు. నాల్గవ రోజు శనివారం సాయంత్రం పూల పండుగ బతుకమ్మ వేడుకలలో భాగంగా జెడ్పీలో పూలతో పేర్చిన బతుకమ్మలతో జెడ్పీ సిఈఓ దీక్ష రైనా, డిప్యూటీ జెడ్పి సిఇఓ నాగలక్ష్మి, పెద్ద ఎత్తున మహిళలు, వివిధ శాఖలలోని మహిళా అధికారులు, సిబ్బంది పాల్గొని గౌరమ్మ తల్లిని పూజించి, బతుకమ్మలను పేర్చి ఆట, పాటలతో సందడి చేస్తూ బతుకమ్మ సంబరాలు ఘనంగా జరుపుకున్నారు.

# ఎస్.ఎన్.పాల్ కు కేటాయించిన భూమిని వెనక్కి తీసుకోవాలి

### ఆ భూమిని విశాఖలోని పాత్రికేయులకు కేటాయించాలి
### కూటమి ప్రభుత్వానికి తెలుగు శక్తి అధ్యక్షుడు బి.వి.రామ్ విజ్ఞప్తి
### భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావుకు వినతి పత్రం అందజేత
### పులివెందుల ఎమ్మెల్యే వై.ఎస్.జగన్ మానవతా వాది కాదని బి.వి.రామ్ విమర్శ



విశాఖపట్నం జిల్లా (**నేటి శుభోదయ**): విశాఖపట్నం: హిందూ వాదినని శారదా పీఠాధిపతిని అంటూ మోసం చేస్తున్న స్వరూపానందేంద్ర సరస్వతి కు గత ప్రభుత్వం కేటాయించిన భూమిని.. కూటమి ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలని తెలుగు శక్తి అధ్యక్షుడు బి.వి.రామ్ విజ్ఞప్తి చేస్తున్నారు. స్వాధీనం చేసుకున్న భూమి ని విశాఖలోని పాత్రికేయులకు కేటాయించాలని కోరారు. గత ప్రభుత్వంలో ఆన్లైన్ ద్వారా కూడా అప్లై చేసుకున్నారు. ఇదే అంశమై శనివారం.. భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావుకు బి.వి.రామ్ వినతి పత్రం అందజేశారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. హిందూ మతం పేరుతో ప్రజల్ని నమ్మించి మోసం చేస్తున్న నయవంచకుడు ఎస్.ఎన్.పాల్ (స్వరూపానందేంద్ర సరస్వతి) అని రామ్ ఆరోపించారు. అతను గత వైసీపీ ప్రభుత్వానికి తొత్తులా వ్యవహరించారని అన్నారు. అందుకే రామతీర్థంలో శ్రీరామ విగ్రహానికి శిరచ్ఛేదం జరిగినా కనీసం స్పందించలేదని ప్రస్తావించారు. ఈ క్రమంలోనే వైయస్ జగన్ సర్కారు ఎస్.ఎన్.పాల్ కు భీమిలిలో 15 ఎకరాల భూమిని ధార దత్తం చేసిందని పేర్కొన్నారు.తాజాగా తిరుపతిలో లడ్డు అపవిత్రమైందని వార్తలు వినవస్తున్న నేపథ్యంలోకూడా కనీసం ఆయన స్పందించ లేకపోయారన్నారు. అందుకే ఈ విషయంలో స్పందించాలని, అసలు హిందువో కాదో స్పష్టం చేయాలని తాను 48 గంటల గడువు ఇచ్చినా హిందుత్వాన్ని నిరూపించ లేకపోయారన్నారు. ఈ క్రమంలోనే స్వరూపానందేంద్ర సరస్వతి హిందువు కాదని భావిస్తూ అతని పేరును ఎస్.ఎన్.పాల్ గా మార్చివేశానని పేర్కొన్నారు. ఏది ఏమైనా అతనికి భీమిలి లో కేటాయించిన 15 ఎకరాల భూమిని కూటమి ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాల్సి ఉందన్నారు.

### జగన్ మానవతా వాది కాదు

పులివెందుల ఎమ్మెల్యే వైయస్ జగన్మోహన్ రెడ్డి తను మానవతా వాదినని చెపుతుండడాన్ని బీవీ రామ్ తప్పు పట్టారు. జగన్ నిజంగా మానవతా వాది అయితే..మణిపూర్ మారణ హోమంలో పెద్ద సంఖ్యలో క్రిస్టియన్స్ బాధితులుగా మారినప్పుడు జగన్ మానవత్వం ఏమైందని ప్రశ్నించారు. వైయస్ జగన్ సోదరి షర్మిల చెబుతున్న విధంగా ఆయన క్రిస్టియన్ అయినప్పటికీ మణిపూర్ అంశంలో స్పందించకపోవడం దారుణమని విమర్శించారు. మరో వైపు చెల్లెలు సునీతను ఎందుకు క్షోభ పెడుతున్నారని, సొంత బాబాయ్ వివేకానంద హత్య కేసు లో దోషులను.. ఐదేళ్లపాటు అధికారంలో ఉండి కూడా ఎందుకు గుర్తించ లేకపోయారని ప్రశ్నించారు. ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు కలిసిన వారులో టిడిపి 8 వ వార్డ్ అధ్యక్షుడు సిహెచ్.గోపి తదితరులు పాల్గొన్నారు.

# 4 సిక్సులు.. 2 ఫోర్లు.. 222 స్ట్రైక్‌రేట్‌తో
# రషీద్ ఖాన్ జిగిరి దోస్త్ బీభత్సం..



ఆఫ్ఘనిస్థాన్ వెటరన్ స్పిన్నర్, టీ20 కెప్టెన్ రషీద్ ఖాన్ పెళ్లి చేసుకున్నాడు. అతని వివాహం అక్టోబరు 3న కాబూల్‌లో జరిగింది. ఈ వేడుకలో ఆఫ్ఘన్ క్రికెట్ టీం సహచరులు చాలా మంది హాజరయ్యారు. అయితే వేల కిలోమీటర్ల దూరంలో ఉన్న కరీబియన్ ప్రీమియర్ లీగ్‌లో ఒక ఆటగాడు మాత్రం విధ్వంసం సృష్టించిన ఆఫ్ఘన్ ఆటగాడు పెళ్లిలో కనిపించలేదు. ఆఫ్ఘన్ జట్టు ఓపెనర్ రహ్మనుల్లా గుర్బాజ్ నాకౌట్ మ్యాచ్‌లో భారీ విధ్వంసం సృష్టించాడు. అక్కడ అతని 18 బంతుల ఇన్నింగ్స్ జట్టు గెలవడంలో ముఖ్యమైన పాత్ర పోషించింది. అతని ఇన్నింగ్స్‌తో పాటు, మొయిన్ అలీ ఆల్ రౌండ్ ప్రదర్శన ఆధారంగా, గయానా అమెజాన్ వారియర్స్ వరుసగా రెండవ సారి{ూా% ఫైనల్స్‌కు చేరుకుంది.

మెరిసిన మొయిన్..

ప్రావిడెన్స్‌లో జరిగిన క్వాలిఫయర్-2 మ్యాచ్‌లో బార్బడోస్ రాయల్స్‌తో గయానా తలపడుతోంది. వెస్టిండీస్ టీ20 కెప్టెన్ రోవ్‌మన్ పావెల్ సారథ్యంలోని బార్బడోస్ జట్టు ఈ మ్యాచ్‌లో బ్యాట్‌తో ప్రత్యేకంగా ఏం చేయలేకపోయింది. మొదట బ్యాటింగ్ చేసిన జట్టు 20 ఓవర్లలో 148 పరుగులు మాత్రమే చేయగలిగింది. నాకౌట్ మ్యాచ్‌ను పరిగణనలోకి తీసుకుంటే ఇది భారీ స్కోరు కాదు. దీనికి కారణం గయానా స్పిన్నర్లు. ఆర్థికంగా బౌలింగ్‌తో పాటు వికెట్లు కూడా తీశారు. ఇందులో ఇంగ్లాండ్ మాజీ ఆల్ రౌండర్ మొయిన్ అలీ ముందంజలో ఉన్నాడు. ఇటీవలే అంతర్జాతీయ క్రికెట్‌కు రిటైర్మెంట్ ప్రకటించిన మొయిన్‌కు %జూూ% సీజన్ మంచిదని నిరూపితమైంది. అతని ఆఫ్-బ్రేక్ బౌలింగ్‌కు సమాధానం లేని ఈ మ్యాచ్‌లో చెలరేగిపోయాడు. మొయిన్ కెప్టెన్ పావెల్ సహా 2 టాప్ ఆర్డర్ వికెట్లు పడగొట్టాడు. కేవలం 24 పరుగులే ఇచ్చాడు. రాయల్స్ జట్టు 148 పరుగులకు చేరుకోగలిగితే దానికి కారణం డేవిడ్ మిల్లర్. గత మ్యాచ్‌లో విధ్వంసకర హాఫ్ సెంచరీ సాధించిన మిల్లర్ ఈసారి కూడా మంచి ఇన్నింగ్స్ ఆడి 26 బంతుల్లో 36 పరుగులు చేశాడు. 19వ ఓవర్‌లో అతను అవుటైన వెంటనే, మిగిలిన బ్యాట్స్‌మెన్స్ మరో 9 పరుగులు మాత్రమే జోడించగలిగారు.

గుర్బాజ్ బీభత్సం..

ఆ తర్వాత, గయానా వంతు వచ్చింది. గుర్బాజ్ వచ్చిన వెంటనే బౌండరీలతో విరుచుకపడ్డాడు. పవర్‌ప్లేలో 5వ ఓవర్ చివరి బంతికి గుర్బాజ్ ఔటయ్యాడు. గుర్బాజ్ కేవలం 18 బంతుల్లో 4 అద్భుతమైన సిక్సర్లతో పాటు 2 ఫోర్లు కూడా కొట్టాడు. విశేషమేమిటంటే, అతను ఔటైనప్పుడు జట్టు వద్ద 54 పరుగులు మాత్రమే ఉన్నాయి. అందులో 40 గుర్బాజ్ నుంచి వచ్చాయి. గుర్బాజ్ వేగవంతమైన ప్రారంభాన్ని అందించాడు. దానిని మోయిన్, షే హోప్ ముందుకు తీసుకెళ్లారు. మొయిన్ జాగ్రత్తగా ఆడాడు. కానీ, హోప్ గుర్బాజ్ లాగా ఆవేశంగా బ్యాటింగ్ చేశాడు. విజయానికి ముందు హోప్ కేవలం 2 పరుగులకే అవుటయ్యాడు. అతను 33 బంతుల్లో 6 ఫోర్లు, 2 సిక్సర్ల సాయంతో 56 పరుగులు చేయగా, మొయిన్ 44 పరుగులు చేసి జట్టును ఫైనల్‌కు తీసుకెళ్లి అజేయంగా నిలిచాడు.

## 128 ఫోర్లు, 73 సిక్సర్లు..
## గ్వాలియర్‌లో గర్జించనున్న టీ20 సునామీ..
## బరిలోకి దిగితే, బరాబర్ దంచుడే



: గ్వాలియర్‌లో బంగ్లాదేశ్‌తో జరగనున్న తొలి టీ20 ఇంటర్నేషనల్ మ్యాచ్‌లో యశస్వి జైస్వాల్ కంటే ప్రమాదకరమైన బ్యాట్స్‌మెన్ ఓపెనర్‌గా బరిలోకి దిగనున్నాడు. భారత్‌కు చెందిన ఈ ప్రమాదకరమైన బ్యాట్స్‌మెన్ తన బ్యాట్‌తో ప్రత్యర్థి జట్టు బౌలర్లపై బీభత్సం చేస్తుంటాడు. భారత్ వర్సెస్ బంగ్లాదేశ్ మధ్య 3-మ్యాచ్‌ల టీ20 సిరీస్‌లో మొదటి మ్యాచ్ రేపు అంటే అక్టోబర్ 6 న గ్వాలియర్‌లో రాత్రి 7:00 గంటలకు జరగనుంది. బంగ్లాదేశ్‌తో జరిగే మూడు మ్యాచ్‌ల టీ20 సిరీస్‌కు ఎందరో గొప్ప ఆటగాళ్లకు అవకాశం లభించింది. ఇటువంటి పరిస్థితిలో, ప్రాబబుల్ ప్లేయింగ్ 11ను ఎంపిక చేయడం అంత సులభం కాదు.

ఓపెనర్‌గా యశస్వి జైస్వాల్ కంటే ప్రమాదకరమైన బ్యాట్స్‌మెన్..

బంగ్లాదేశ్‌తో జరుగుతున్న తొలి టీ20 ఇంటర్నేషనల్ మ్యాచ్‌లో విధ్వంసం సృష్టించాలని తుఫాన్ బ్యాట్స్‌మెన్ అభిషేక్ శర్మ తహతహలాడుతున్నాడు. బంగ్లాదేశ్‌తో జరుగుతున్న తొలి టీ20 ఇంటర్నేషనల్ మ్యాచ్‌లో వికెట్ కీపర్ బ్యాట్స్‌మెన్ సంజూ శాంసన్‌తో కలిసి అభిషేక్ శర్మ ఓపెనింగ్ చేయగలడు. క్షణాల్లో మ్యాచ్‌ని మార్చడంలో అభిషేక్ శర్మ నిపుణుడు. అభిషేక్ శర్మ కూడా ఎంత ప్రమాదకరమైన బ్యాట్స్‌మెన్ అని నిరూపించాడు. అభిషేక్ శర్మకు చాలా వేగంగా పరుగులు చేయగల సత్తా ఉంది. అభిషేక్ శర్మ బ్యాట్‌తో భారీ సిక్సర్లు చాలా ఈజీగా బాదేస్తుంటాడు. అభిషేక్ శర్మ క్రీజులోకి రాగానే పెద్దపెద్ద బౌలర్లను కూడా నాశనం చేయడం మొదలుపెట్టాడు. అభిషేక్ శర్మ ఎడమచేతి వాటం బ్యాట్స్‌మెన్ కాగా, సంజు శాంసన్ కుడిచేతి వాటం బ్యాటింగ్ చేస్తున్నాడు. టీమిండియా ఈ లెఫ్ట్ హ్యాండ్ అండ్ రైట్ హ్యాండ్ కాంబినేషన్ ఓపెనింగ్‌లో సూపర్‌హిట్ అవుతుంది. అభిషేక్ శర్మ భారత్ తరపున ఇప్పటి వరకు 5 టీ20 ఇంటర్నేషనల్ మ్యాచ్‌లు ఆడాడు.

బౌలర్లపై దయ చూపని అభిషేక్..

పవర్ ప్లేలో అభిషేక్ శర్మకు బౌలింగ్ చేయాలని ప్రపంచంలోని ఏ బౌలర్ కూడా ఇష్టపడడు. అభిషేక్ శర్మ కిల్లర్ బ్యాటింగ్ ముందు బౌలర్లు అసహాయంగా కనిపిస్తుంటారు. అభిషేక్ శర్మ ప్రత్యర్థి జట్టు బౌలర్లపై ప్రతాపం చూపిస్తుంటాడు. క్రీజులోకి వచ్చిన అభిషేక్ శర్మ తన తుఫాన్ బ్యాటింగ్‌తో ప్రత్యర్థి జట్టు బౌలింగ్‌ను ధ్వంసం చేశాడు. బంగ్లాదేశ్‌తో జరిగే టీ20 సిరీస్‌లో అభిషేక్ శర్మ సెంచరీ సాధించగలడు. వేగంగా పరుగులు సాధించడంతోపాటు ఫోర్లు, సిక్సర్ల మోత మోగించే అద్భుత సామర్థ్యం అభిషేక్ శర్మకు ఉంది.

టీ20 క్రికెట్‌లో అత్యంత ప్రమాదకరమైన బ్యాట్స్‌మెన్..

అభిషేక్ శర్మ 5 టీ20 ఇంటర్నేషనల్ మ్యాచ్‌లలో 31.0 సగటు, 174.65 స్ట్రైక్ రేట్‌తో 9 ఫోర్లు, 9 సిక్స్‌లతో సహా 124 పరుగులు చేశాడు. అంతర్జాతీయ టీ20లో అభిషేక్ శర్మ 1 సెంచరీ సాధించాడు. ఇది కాకుండా, అభిషేక్ శర్మ 63 ఐపిఎల్ మ్యాచ్‌లలో 155.13 స్ట్రైక్ రేట్‌తో 1376 పరుగులు చేశాడు. ఇందులో 128 ఫోర్లు, 73 సిక్సర్లు ఉన్నాయి. ఐపీఎల్‌లో అభిషేక్ శర్మ 7 హాఫ్ సెంచరీలు సాధించాడు. ఐపీఎల్‌లో అభిషేక్ శర్మ అత్యుత్తమ స్కోరు 75 పరుగులుగా నిలిచింది.

# భారత్‌కు భంగపాటు..
# న్యూజిలాండ్ చేతిలో ఘోర పరాభవం

### తొలి మ్యాచ్‌లో భారత్ ఘోర ఓటమి
### కివీస్ సునాయస విజయం
### బ్యాటింగ్ వైఫల్యంతో టీమ్‌ఇండియా కుదేలు
### మహిళల టీ20 ప్రపంచకప్
### మహిళల టీ20 ప్రపంచకప్ వేటను భారత్ ఓటమితో ప్రారంభించింది.

దుబాయ్: భారీ ఆశలతో మహిళల టీ20 ప్రపంచకప్ టోర్నీకి వెళ్లిన భారత క్రికెట్ జట్టుకు తొలి మ్యాచ్‌లోనే ఘోర పరాభవం ఎదురైంది. మొదటి మ్యాచ్‌లో హర్మన్‌ప్రీత్ కౌర్ సేనకు న్యూజిలాండ్ షాకిచ్చింది. దుబాయ్ లోని ఇంటర్నేషనల్ క్రికెట్ స్టేడియం వేదికగా జరిగిన మ్యాచ్‌లో కివీస్ అమ్మాయిలు.. భారత్‌ను 58 పరుగుల తేడాతో ఓడించి టోర్నీలో ఘనంగా బోణీ కొట్టారు. టాస్ గెలిచి మొదట బ్యాటింగ్ చేసిన న్యూజిలాండ్.. నిర్ణీత 20 ఓవర్లలో 4 వికెట్లు కోల్పోయి 160 పరుగులు చేసింది. కెప్టెన్ సోఫీ డివైన్ (36 బంతుల్లో 57 నాటౌట్, 7 ఫోర్లు) ధనాధన్ ఆటతో విరుచుకుపడగా ఓపెనర్ ప్లిమ్మర్ (23 బంతుల్లో 34, 3 ఫోర్లు, 1 సిక్స్) వేగంగా ఆడింది. భారత బౌలర్లలో రేణుకా సింగ్ (2/27) రాణించింది. లక్ష్య ఛేదనలో భారత్ 19 ఓవర్లలో 102 పరుగులకే కుప్పకూలింది. భారత్ తరఫున ఒక్క బ్యాటర్ కూడా 20 పరుగుల మార్కును అందుకోలేకపోయారు. హర్మన్‌ప్రీత్ కౌర్ (15) టాప్ స్కోరర్. కివీస్ పేసర్ రోస్‌మెరీ మెయిర్ (4/19), లీ తహుహు (3/15), ఈడెన్ కార్సన్ (2/34) ఆ జట్టు విజయంలో కీలకపాత్ర పోషించారు. డివైన్‌కే 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్' అవార్డు లభించింది.

**టైటిల్ ఫేవరెట్లలో ఒకటిగా బరిలోకి దిగిన టీమ్‌ఇండియాకు బ్యాటింగ్ వైఫల్యంతో న్యూజిలాండ్ చేతిలో పరాభవం తప్పలేదు. కివీస్ నిర్దేశించిన 161 పరుగుల మోస్తరు లక్ష్య ఛేదనలో భారత టాపార్డర్ దారుణంగా విఫలమవడంతో ఓటమి అనివార్యమైంది. స్మృతి మంధాన, షఫాలీ వర్మ, హర్మన్‌ప్రీత్ కౌర్, జెమీమా రోడ్రిగ్స్, రిచా ఘోష్ తీవ్రంగా నిరాశపరిచారు. ఆల్‌రౌండ్ ప్రదర్శనతో ఆకట్టుకున్న కివీస్.. టోర్నీని ఘనంగా మొదలుపెట్టింది.**

రాణించిన డివైన్, ప్లిమ్మర్..

మొదట బ్యాటింగ్ చేసిన కివీస్ ఆది నుంచే దూకుడుగా ఆడింది. ఓపెనర్లు సూజి బేట్స్ (27), ప్లిమ్మర్ తొలి వికెట్‌కు 7.4 ఓవర్లలోనే 67 పరుగులు జతచేశారు. వీరి దూకుడుతో 6.4 ఓవర్లలోనే ఆ జట్టు అర్ధ సెంచరీ భాగస్వామ్యాన్ని పూర్తిచేసింది. తెలుగమ్మాయి అరుంధతి రెడ్డి ఇన్నింగ్స్ 8వ ఓవర్‌లో నాలుగో బంతికి బేట్స్‌ను ఔట్ చేసి ఈ జోడీని విడదీసింది. మరుసటి ఓవర్లోనే ప్లిమ్మర్.. ఆశా శోభన బౌలింగ్‌లో స్మృతి మంధానకు క్యాచ్ ఇచ్చి వెనుదిరిగింది. ఆ తర్వాత కివీస్ ఇన్నింగ్స్ కాస్త నెమ్మదించింది. డివైన్ సింగిల్స్‌కే పరిమితమైంది. అమెలియా కెర్ (13)ను రేణుకా వెనక్కి పంపింది. కానీ దీప్తి శర్మ 18వ ఓవర్లో బ్రూక్ హాలిడే (16) రెండు ఫోర్లు కొట్టగా డివైన్ కూడా ఓ బౌండరీ బాది స్కోరు వేగాన్ని పెంచింది. ఆఖరి ఓవర్లో మూడో బంతిని బౌండరీకి తరలించిన డివైన్.. హాఫ్ సెంచరీని పూర్తిచేసుకుంది.



భారత్ టపటప..

మోస్తరు లక్ష్య ఛేదనలో భారత్ రెండో ఓవర్ నుంచే క్రమం తప్పకుండా వికెట్లు కోల్పోయింది. స్టార్ బ్యాటర్ షఫాలీ వర్మ (2) రెండో ఓవర్ తొలి బంతికే ఈడెన్ కార్సన్‌కు రిటర్న్ క్యాచ్ ఇవ్వడంతో భారత వికెట్ల పతనం మొదలైంది. ఇన్నింగ్స్ తొలి బంతినే బౌండరీకి తరలించిన స్మృతి మంధాన (12) కూడా కార్సన్ 5వ ఓవర్లో గ్రీన్‌కు క్యాచ్ ఇచ్చి పెవిలియన్ చేరింది. మెయిర్ 6వ ఓవర్లో హర్మన్‌ప్రీత్ వికెట్ల ముందు దొరికిపోయింది. టీమ్‌ఇండియా అభిమానులు భారీ ఆశలు పెట్టుకున్న జెమీమా రోడ్రిగ్స్ (13), రిచా ఘోష్ (12) తీవ్రంగా నిరాశపరిచారు. సీనియర్ ఆల్‌రౌండర్ దీప్తి శర్మ (13), బౌలింగ్ ఆల్‌రౌండర్ పూజా వస్త్రకార్ (8) సైతం విఫలమయ్యారు. ఈ టోర్నీలో భారత్.. ఆదివారం దాయాది పాకిస్థాన్‌తో ఆడాల్సి ఉంది.

సంక్షిప్త స్కోర్లు

న్యూజిలాండ్: 20 ఓవర్లలో 160/4 (డివైన్ 57 నాటౌట్, ప్లిమ్మర్ 34, రేణుకా 2/27, ఆశా 1/22)

భారత్ : 19 ఓవర్లలో 102 ఆలౌట్ (హర్మన్‌ప్రీత్ 15, జెమీమా 13, మెయిర్ 4/19, తహుహు 3/15)








# చరిత్ర సృష్టించిన హర్మన్‌ప్రీత్ కౌర్..
# సంచలన రికార్డ్స్ బ్రేక్!

: 2024 ఉమెన్స్ టీ20 వరల్డ్ కప్ ఉత్కంఠగా సాగుతోంది. దుబాయ్ ఇంటర్నేషనల్ క్రికెట్ స్టేడియంలో అక్టోబర్ 4న శుక్రవారం న్యూజిలాండ్‌తో జరిగిన తొలి మ్యాచ్‌లో భారత్ అనూహ్యంగా ఓడిపోయింది. మొట్టమొదటి సీనియర్ ఉమెన్స్ ఐసీసీ టైటిల్ గెలవాలనే కసితో ఉన్న కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్(34)కి ఊహించిన ఫలితం దక్కలేదు. అయితే ఈ మ్యాచ్‌లో భారత కెప్టెన్ కొన్ని అరుదైన రికార్డులు సొంతం చేసుకుంది. ఆమె ఖాతాలో చేరిన రికార్డులు ఏంటో ఇప్పుడు తెలుసుకుందాం. న్యూజిలాండ్ కెప్టెన్ సోఫీ డివైన్ టాస్ గెలవడంతో ముందుగా బ్యాటింగ్ చేయాలని నిర్ణయించుకుంది. దూకుడుగా ఆడి న్యూజిలాండ్ భారీ స్కోరు చేసింది. అనంతరం భారత్ టార్గెట్‌ని అందు కోలేకపోయింది. 58 పరుగుల తేడాతో ఓడిపోయింది. టోర్నీలో గ్రూప్ ఏలో ఉన్న భారత్ రానున్న మ్యాచుల్లో పాకిస్థాన్ (అక్టోబర్ 6), శ్రీలంక (అక్టోబర్ 9), ఆస్ట్రేలియా (అక్టోబర్ 13)తో తలపడనుంది.




చరిత్ర సృష్టించిన హర్మన్‌ప్రీత్ కౌర్

%మహిళల టీ20 ప్రపంచకప్‌లో నాలుగు ఎడిషన్లలో భారత్‌కి నాయకత్వం వహించిన తొలి భారత కెప్టెన్‌గా హర్మన్‌ప్రీత్ కౌర్ నిలిచింది. గతంలో మిథాలీ రాజ్ మూడు టోర్నమెంట్లలో భారత్‌కు కెప్టెన్‌గా ఉంది. మొదటి రెండు ఎడిషన్‌లలో ఝులన్ గోస్వామి జట్టును నడిపించింది.

మహిళల టీ20 ప్రపంచకప్‌లో భారత్‌కు నాయకత్వం వహించిన కెప్టెన్లు

హర్మన్‌ప్రీత్ కౌర్: 4 ప్రపంచ కప్‌లు (2018, 2020, 2023, 2024)

మిథాలీ రాజ్: 3 ప్రపంచ కప్‌లు (2012, 2014, 2016)

ఝులన్ గోస్వామి: 2 ప్రపంచ కప్‌లు (2009, 2010)

టీ20 వరల్డ్ కప్‌లో భారత్ ప్రయాణం

2012, 2014, 2016లో గ్రూప్ దశలోనే భారత జట్టు వెనుదిరిగింది. అయితే 2009, 2010 ప్రపంచకప్‌లో ఝులన్ కెప్టెన్సీలో భారత్ సెమీ-ఫైనల్ వరకు చేరింది. అనంతరం హర్మన్‌ప్రీత్ టీ20 ఫార్మాట్ కెప్టెన్‌గా బాధ్యతలు అందుకుంది. ఆమె కెప్టెన్సీలో భారతదేశం 2018, 2023లో సెమీ-ఫైనల్‌కు చేరుకుంది. అయితే వరుసగా ఇంగ్లాండ్, ఆస్ట్రేలియా చేతిలో ఓడిపోయింది.


టైటిల్‌కి ఒక్క అడుగు దూరంలో హర్మన్‌ప్రీత్ సారథ్యంలో భారత్ మొట్టమొదటిసారి 2020 టీ20 ఉమెన్స్ వరల్డ్ కప్‌లో ఫైనల్ చేరింది. %వీజ+%లో జరిగిన టైటిల్ పోరులో ఆస్ట్రేలియా చేతిలో ఓడిపోయింది.

తొమ్మిది టీ20 వరల్డ్‌కప్‌లు ఆడిన హర్మన్‌ప్రీత్

హర్మన్‌ప్రీత్ చాలా కాలంగా టీ20 క్రికెట్‌లో రాణిస్తోంది. తొమ్మిది టీ20 ఎడిషన్‌లలో ఆడిన మొట్టమొదటి భారత ప్లేయర్‌గా రికార్డు అందుకుంది. 2009 నుంచి తొమ్మిది టీ20 ప్రపంచ కప్‌లు ఆడిన ప్లేయర్లు ప్రపంచంలో ఆరుగురు మాత్రమే ఉన్నారు. వీరిలో సోఫీ డివైన్, సుజీ బేట్స్, ఎల్లీస్ పెర్రీ, స్టాఫైన్ టేలర్, చమరి ఆటపట్టు సరసన హర్మన్‌ప్రీత్ కూడా ఉంది. హర్మన్‌ప్రీత్ అత్యధిక ఉమెన్స్ టీ20 అంతర్జాతీయ మ్యాచ్‌లు ఆడిన(174), కెప్టెన్సీ చేసిన(119) రికార్డును కూడా సొంతం చేసుకుంది.


# బ్లాక్ అవుట్ ఫిట్‌లో సంయుక్త : గ్లామర్, గ్రేస్‌కి న్యూ డెఫినిషన్!





సౌత్ ఇండస్ట్రీలో తన ప్రత్యేకతను చాటుకుంటూ వరుస విజయాలతో దూసుకెళ్తున్న నటి సంయుక్త మీనన్, ఇటీవల సోషల్ మీడియాలో షేర్ చేసిన ఫోటోలు మరోసారి చర్చనీయాంశంగా మారాయి. బ్లాక్ స్టైలిష్ అవుట్‌ఫిట్‌లో, స్టన్నింగ్ లుక్‌తో ఆమె ఇచ్చిన ఫోజులు అభిమానుల మనసును దోచుకుంటున్నాయి. సమకాలీన ఫ్యాషన్‌కి సరికొత్త నిర్వచనం ఇస్తూ సంయుక్త ఈ సారి కూడా తన ప్రత్యేకతను మరోసారి నిరూపించింది. ఆమె ధరించిన బ్లాక్ టాప్, స్కర్ట్ లుక్ హుందాగా, క్లాసీగా కనిపిస్తుంది. ఈ ఫోటో షూట్‌లో ఫ్యాషన్ స్టైలిస్ట్ శ్రుతి మంజరి ఆధ్వర్యంలో ఈ లుక్ డిజైన్ చేయబడింది. ఆమె వేసిన డిజైనర్ అవుట్‌ఫిట్‌లో సంయుక్త మోడ్రన్ ఫ్యాషన్ ట్రెండ్‌ను ప్రతిబింబిస్తుంది. అంతేకాకుండా, ఫోటోగ్రాఫర్ ఇషాన్ నిఖిల్ గిరి ఈ ఫోటోలను తన ప్రత్యేకమైన టెక్నిక్‌తో అందంగా క్యాప్చర్ చేశారు. ఫోటోలో బ్లాక్ కలర్ మోడ్రన్ టాప్, స్టైలిష్ స్కర్ట్‌తో పాటు మెరిసే బ్రేస్లెట్, సింపుల్ బ్లాక్ బ్లేజర్‌తో సెన్సేషన్ క్రియేట్ చేస్తూ కనిపిస్తుంది సంయుక్త. ఈ ఫోటోలు పోస్ట్ చేసిన వెంటనే నెటిజన్లు, అభిమానులు సంయుక్తకు ప్రశంసల వర్షం కురిపిస్తున్నారు. సాంప్రదాయ లుక్‌లో మాత్రమే కాకుండా, మోడ్రన్ స్టైల్స్‌లో కూడా సంయుక్త చాలా స్టన్నింగ్‌గా కనిపిస్తుందని నెటిజన్లు కామెంట్ చేస్తున్నారు. ఇక కెరీర్ పరంగా చూసుకుంటే, సంయుక్త ప్రస్తుతంపెద్ద సినిమాలతో బిజీగా ఉంది. నిఖిల్ సరసన 'స్వయంభూ' చి పలు త్రంలో నటిస్తుండగా, మలయాళంలో మోహన్‌లాల్ సరసన 'రామ్' సినిమాలో కీలక పాత్ర పోషిస్తోంది. అలాగే, బాలీవుడ్‌లో 'మహారాగ్ని' సినిమాతో కూడా సంయుక్త ఎంట్రీ ఇవ్వబోతుండటం విశేషం.

# ఒక్క క్షణం మతి పోగొట్టిన నటవారసురాలు





సారా అలీఖాన్ - అందం.. ప్రతిభ.. అణకువ.. ఇలా ఏ కోణంలో చూసినా ది బెస్ట్ ఇన్ బాలీవుడ్. మామ్ అమృతను పోలి ఉండే సారా, పాపా సైఫ్ సలహాతో చిత్రసీమలో ఒక్కో మెట్టు ఎక్కుతూ స్టార్ డమ్ అందుకునే దిశగా సాగుతోంది. ఇప్పటికే తాను నటించిన సినిమాలతో నటిగా పేరు తెచ్చుకుంది. మరోవైపు ఫ్యాషన్ అండ్ ట్రెండ్స్ లోను ట్రెండ్ సెట్టర్ గా మారుతోంది. నిరంతరం సామాజిక మాధ్యమాల్లో సారా అలీఖాన్ ఫోటోషూట్లు వైరల్ అవుతూనే ఉన్నాయి. తాజాగా అద్భుతమైన అబుజానీ సందీప్ కోస్లా డిజైనర్ గౌనులో సారా కనిపించింది. గోల్డెన్ గౌను కాంబినేషన్ యాక్సెసరీస్‌లో రెట్రో గ్లామర్‌ను వెదజల్లుతూ కనిపించింది సారా. వెండి ఒత్తులతో మిరుమిట్లు గొలిపేలా అందంగా అలంకరించిన ఆకర్షణీయమైన గోల్డెన్ గౌనులో అద్భుతమైన రూపంతో సారా అభిమానులను థ్రిల్ చేసింది. సారా ధగధగా మెరిసే వెండి డిజైన్లతో అలంకరించిన స్లీవ్‌లెస్ గోల్డెన్ గౌనులో ఓపెన్ హిప్ ..థై స్లిట్ లుక్ తో గుబులు రేపింది. బాహ్య అంతరిక్షంలో నాట్ అవుట్ ఆఫ్ ప్లేస్ అని దీనికి క్యాప్షన్ ఇచ్చింది. సారా ఈ కొత్త లుక్ లో హెడ్ టర్నర్ గా నిలిచింది. ఇన్‌స్టాగ్రామ్‌లో 45.8 మిలియన్ల మంది అనుచరులకు ఇది స్పెషల్ ట్రీట్ గా మారింది. సైఫ్ అలీ ఖాన్ - అమృతా సింగ్ ల కుమార్తె సారా అలీఖాన్. కానీ ఆమె తల్లిదండ్రులు 2004లో విడిపోయారు. తనకు ఇబ్రహీం అనే తమ్ముడు ఉన్నాడు. సారా 2018లో దివంగత నటుడు సుశాంత్ సింగ్ రాజ్‌పుత్‌తో కలిసి అభిషేక్ కపూర్ రొమాంటిక్ ఇంటర్-ఫెయిత్ లవ్ స్టోరీ %-%కేదార్‌నాథ్%-%లో నటించింది. ఆ తర్వాత రోహిత్ శెట్టి దర్శకత్వం వహించిన యాక్షన్ చిత్రం %-%సింబా%-%లో నటించింది. రోహిత్ శెట్టి పిక్చర్స్, రిలయన్స్ ఎంటర్‌టైన్‌మెంట్, ధర్మ ప్రొడక్షన్స్ ఈ సినిమాని నిర్మించాయి. ఈ చిత్రంలో రణ్‌వీర్ సింగ్, సోనూ సూద్ కీలక పాత్రలు పోషించగా, అజయ్ దేవగణ్ తన %-%సింగం%-% పాత్రతో అతిథిగా కనిపిస్తాడు. లవ్ ఆజ్ కల్, కూలీ నంబర్ 1, అత్రంగి రే, గ్యాస్‌లైట్, జరా హాట్కే జరా బచ్కే, మర్డర్ ముబారక్ వంటి సినిమాల్లో కూడా భాగమైంది. 1942లో భారతదేశ స్వాతంత్ర్య పోరాటం చుట్టూ తిరిగే చారిత్రాత్మక జీవితచరిత్ర చిత్రం %-%ఏ వతన్ మేరే వతన్%-%లో సారా చివరిసారిగా ఉషా మెహతాగా కనిపించింది. దీనిని కన్నన్ అయ్యర్ రచించి దర్శకత్వం వహించారు. కరణ్ జోహార్ నిర్మించారు, ఇందులో ఇమ్రాన్ హష్మి, అలెక్స్ ఓ నెల్ కూడా నటించారు. ఈ చిత్రం అమెజాన్ ప్రైమ్ వీడియోలో ప్రసారం అవుతోంది. సారా నటించిన %-%మెట్రో... ఇన్ డినో%-, -%స్కై ఫోర్స్%-, -%ఈగిల్%-% విడుదలకు రావాల్సి ఉంది.

# మృణాల్ అల్ట్రా గ్లామర్.. ఆ డ్రెస్సుకే అందం వచ్చింది







సీతారామం మూవీతో టాలీవుడ్‌లోకి అడుగుపెట్టిన అందాల భామ మృణాల్ ఠాకూర్, ఈ బ్యూటీ మొదటి చిత్రంతోనే తన అందం, అభినయంతో ఆడియన్స్‌ని ఆకట్టుకుంది. తెలుగు ప్రేక్షకులు ఈ సినిమా తర్వాత మృణాల్ ఠాకూర్‌కు అభిమానులుగా మారారు. ఇటీవల, హాయ్ నాన్న సినిమాతో మరోసారి అద్భుతమైన పెర్ఫార్మెన్స్ చూపించి, రెండో బ్లాక్‌బస్టర్ హిట్‌ను తన ఖాతాలో వేసుకుంది. అయితే ఆ తరువాత వచ్చిన ఫ్యామిలీ స్టార్ మాత్రం డిజాస్టర్ అయ్యింది. ఇక టాలీవుడ్‌లో ఎక్కువగా మృణాల్‌ని పెర్ఫార్మెన్స్ పరంగా ట్రెడిషన్ అమ్మాయిలా బేస్ట్ క్యారెక్టర్స్‌లో చూస్తున్నాం. కానీ, రియల్ లైఫ్‌లో ఆమె పూర్తి భిన్నంగా ఉంటుంది. మృణాల్ ఠాకూర్‌ను ఇన్‌స్టాగ్రామ్‌లో ఫాలో అయ్యేవారికి ఆమె అల్ట్రా మోడ్రన్ లుక్‌తో కనిపిస్తుందనే విషయం తెలిసిందే. బాలీవుడ్‌లో కూడా ఆమె ఎక్కువగా బోల్డ్ పాత్రల్లో కనిపిస్తుంది. అలాగే కంటెంట్ బేస్డ్ కథలు బాలీవుడ్‌లో మృణాల్‌కి మంచి గుర్తింపును తీసుకొచ్చాయి. ప్రస్తుతం ఆమె చేతిలో పూజా మేరీ జాన్ అనే సినిమా ఉంది. దీనితో పాటు, తెలుగులో కూడా కొన్ని ప్రాజెక్ట్స్ చర్చల దశలో ఉన్నాయని సమాచారం. కోలీవుడ్ ఎంట్రీ కూడా దాదాపు ఖాయమని వినిపిస్తోంది. మృణాల్‌ఠాకూర్ సోషల్ మీడియాలో చాలా యాక్టివ్‌గా ఉంటుంది. రెగ్యులర్‌గా గ్లామర్ ఫోటోషూట్స్‌ని ఇన్‌స్టాగ్రామ్‌లో షేర్ చేస్తూ ఉంటుంది. ఫ్యాషన్ ఈవెంట్స్‌లో మోడ్రన్ అవుట్‌ఫిట్‌లతో మృణాల్ సందడి చేస్తోంది. ఈ ఫోటోలు నిత్యం సోషల్ మీడియాలో వైరల్ అవుతుంటాయి. ట్రెడిషనల్, క్యాజువల్ అవుట్‌ఫిట్స్ మృణాల్ ఠాకూర్ అందానికి పర్ఫెక్ట్‌గా సూట్ అవుతాయనే కామెంట్స్ వస్తున్నాయి. తాజాగా, మృణాల్ ఠాకూర్ ఐఫా ఈవెంట్ లో ఎల్లో కలర్ డ్రెస్ లో కనిపించింది. ఆమె షేర్ చేసిన ఫోటోలు ఇన్‌స్టాగ్రామ్‌లో వైరల్ అయ్యాయి. ఈ అవుట్‌ఫిట్‌లో ఆమె నవ్వుతో అందంగా కనిపిస్తోంది. చెవులకు మ్యాచింగ్ బుట్టలు ధరించి, గ్లామర్ కు నిలువెత్తు రూపంలా మృణాల్ ఠాకూర్ చూపరులను ఆకట్టుకుంటోంది.

# అందాల రాక్షసి బికినీ షో



నార్త్ లో బుల్లి తెర ప్రేక్షకులను మెప్పించిన ముద్దుగుమ్మ మౌని రాయ్. సుదీర్ఘ కాలం పాటు టీవీ సిరీస్ లు, షో లు చేయడం ద్వారా హీరోయిన్ రేంజ్ గుర్తింపును సొంతం చేసుకున్న మౌనీ రాయ్ ఈ మధ్య కాలంలో చాలా తక్కువ సమయంలోనే బాలీవుడ్ లో మోస్ట్ పాపులారిటీని సొంతం చేసుకుంది. హీరోయిన్ గానే కాకుండా కీలక పాత్రల్లో నటిస్తూ, విలన్ వేషాలు వేస్తూ కన్నులు విందు చేస్తుంది. ఆ మధ్య బ్రహ్మోత్సవం సినిమాలో రాక్షసి పాత్రలో నటించి విలనిజంతో మెప్పించి అందాల రాక్షసి అంటూ పేరు దక్కించుకున్న మౌని రాయ్ సోషల్ మీడియాలో రెగ్యులర్ గా అందాల ఆరబోత ఫోటోలు షేర్ చేస్తూ ఉంటుంది. తాజాగా సముద్ర అందాలను చూపిస్తూ, బికినీలో తన అందాన్ని చూపించడం ద్వారా వైరల్ అయింది. ఈమె వీడియో షేర్ చేయడం తో పాటు, అందులో బికినీతో ఫోటోలకు ఫోజ్ ఇవ్వడం వల్ల అందరి దృష్టిని ఆకర్షించింది. ఈ స్థాయిలో అందాల ఆరబోత చేసిన ఈ అమ్మడికి అంతా కూడా ఫిదా అవుతున్నారు. ఈ స్థాయి అందంగా ఉన్న మౌనీ రాయ్ ని ఇన్నాళ్లు బాలీవుడ్ మిస్ అయిందని నెటిజన్స్ కామెంట్స్ చేస్తూ ఉంటే, ఇప్పటికి అయినా వరుసగా సినిమా ఆఫర్లు వస్తే బాగుంటుంది అనే అభిప్రాయంను చాలా మంది వ్యక్తం చేస్తున్నారు. నెట్టింట అందుకు సంబంధించిన స్టిల్స్ వైరల్ అవుతున్నాయి. మౌనిరాయ్ ఈమధ్య కాలంలో వరుసగా మూడు సినిమాలతో ప్రేక్షకుల ముందుకు వచ్చింది. ఆ మూడు సినిమాలతోనూ మెప్పించింది. వచ్చే ఏడాదిలోనూ ఈమె నటిస్తున్న రెండు మూడు సినిమాలు ప్రేక్షకుల ముందుకు వచ్చే అవకాశాలు ఉన్నాయి. ఇదే సమయంలో మరికొన్ని సినిమాలకు సైతం మౌని రాయ్ సైన్ చేసిందని తెలుస్తోంది. ఈ స్థాయిలో వరుసగా సినిమాలు చేస్తున్న మౌని రాయ్ తాజాగా బికినీ అందాలతో మతి పోగొట్టింది. ఇంతటి అందం కేవలం మౌని రాయ్ కే సాధ్యం అన్నట్లుగా ఆమె ఫ్యాన్స్ తెగ కామెంట్స్ చేస్తున్నారు. మౌని రాయ్ నాలుగు పదుల వయసుకు చేరువ అయినా పాతికేళ్ల పడుచు అమ్మాయి అన్నట్లుగానే అందంగా ఉందంటూ నెటిజన్స్ కామెంట్స్ చేస్తున్నారు. సోషల్ మీడియాలో రెగ్యుతాజాగా మరోసారి పాతికేళ్ల పడుచు అమ్మాయిలను లర్ గా ఈమె అందాల ఆరబోత ఫోటోలు వైరల్ అవుతూనే ఉయిల..ను లర్ గా ఈమె అందాల ఆరబోత ఫోటోలు వైరల్ అవుతూనే న్నాయి. సైతం పక్కకు నెట్టే విధంగా చాలా అందంగా బికినీ లో ఫోజ్ ఇచ్చింది. పదేళ్లుగా ఇండస్ట్రీలో ఈమెకు సరైన ఆఫర్లు రాక పోవడం విడ్డూరంగా ఉందని కొందరు కామెంట్స్ చేస్తే మరికొందరు మాత్రం ఇకపై అయినా ఈమెకు మంచి ఆఫర్లు వస్తాయేమో చూడాలని ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు.

Printed Published and owned by Gongura Srinivas Rao, Printed at M R Publications, # 6-3-1880, Vanasthalipuram, Ranga Reddy (Dist), Telangana 500070. at H.No 8-7-12/671, Sai Colony, Madhuban Colony, Rajendranagar, Ranga Reddy District, Telangana-500077, Editor: Gongura Srinivas Rao RNI Title Code :- TELTEL12296